
ప్రకటనల కోసం
సంప్రదించండి
9848328698

తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
Estd : 2002
# జనంసాక్షి
www.janamsakshi.org
సోమవారం 29.01.2024 | సంపుటి : 10 సంచిక : 199 | పేజీలు : 12 వెల: రూ. 4/-
Follow :
RNI NO.APTEL / 2013 /50370
హైదరాబాద్ Simultaneously Published from Hyderabad & Karimnagar ఎడిటర్ : ఎం.ఎం. రహమాన్

సామాన్యుని స్వరం
జనం గోసల గొంతుక జనంసాక్షి ఇది ప్రజల ఛానల్
JANAMSAKSHI TV

# బీహార్‌లో నాటకీయ పరిణామాలు

## భాజపా మద్దతుతో కొత్తసర్కారు



## తొమ్మిదోసారి ముఖ్యమంత్రిగా నితీశ్ ప్రమాణం
## మరో ఆరుగురు మంత్రులు కూడా..

- ప్రమాణస్వీకారం చేయించిన బీహార్ గవర్నర్ రాజేంద్ర
- మహాఘట్‌బంధన్‌తో తెగిపోయిన బంధం
- నూతన సీఎం నీతీశ్‌కు ప్రధాని మోదీ అభినందనలు

**పట్నా(జనంసాక్షి):** బిహార్‌లో కొద్దిరోజులుగా కొనసాగుతున్న హైడ్రామాకు తెరపడింది. ఉత్కంఠల నడుమ జేడీయూ అధినేత నితీశ్‌కుమార్ తొమ్మిదోసారి ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం చేశారు. లాలూ ప్రసాద్ యాదవ్‌కు చెందిన ఆర్జేడీ, కాంగ్రెస్‌తో కలిసి ఏర్పాటు చేసిన మహాఘట్ బంధన్ కు గుడ్‌బై చెప్పిన నితీశ్‌కుమార్.. మళ్లీ బీజేపీతో కలిసి కొత్త ప్రభుత్వాన్ని ఏర్పాటు చేశారు. పట్నాలోని రాజ్‌భవన్‌లో గవర్నర్ రాజేంద్ర ఆయనతో ప్రమాణస్వీకారం చేయించారు. నితీశ్‌తో పాటు మరో ఎనిమిది మంది మంత్రులుగా ప్రమాణస్వీకరం చేశారు.జేడీయూ నుంచి ముగ్గురు, బీజేపీ నుంచి ఇద్దరు, హిందూస్థాన్ ఆవామ్ మోర్చా నుంచి ఇద్దరు, ఒక ఇండిపెండెంట్ ఎమ్మెల్యేలు మంత్రులుగా ప్రమాణస్వీకారం చేశారు. జేడీయూ నుంచి విజయ్ కుమార్ చౌదరి, విజయేంద్ర ప్రసాద్ యాదవ్, శ్రవణ్ కుమార్ మంత్రులుగా ప్రమాణ



స్వీకరం చేశారు. డిప్యూటీ సీఎంలుగా బీజేపీకి చెందిన సామ్రాట్ చౌదరి, విజయ్‌కుమార్ సిన్హా, హిందూస్థాన్ ఆవామ్ మోర్చా నుంచి సంతోశ్‌కుమార్, సుమన్ మంత్రులుగా ప్రమాణం చేశారు. స్వతంత్ర ఎమ్మెల్యే డాక్టర్ ప్రేమ్‌కుమార్ కూడా ప్రమాణం చేశారు. ఈ కార్యక్రమానికి బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా హాజరయ్యారు. 243 అసెంబ్లీ స్థానాలున్న బీహార్‌లో లాలూ ప్రసాద్ యాదవ్ నేతృత్వంలోని ఆర్జేడీ అతిపెద్ద పార్టీగా మారింది. ఆర్జేడీ నుంచి 79 మంది ఎమ్మెల్యేలు అసెంబ్లీకి ప్రాతినిధ్యం వహిస్తున్నారు. మరో వైపు 78 మంది ఎమ్మెల్యేలతో బీజేపీ రెండో అతిపెద్ద పార్టీగా ఉంది. జేడీయూకు కేవలం 45 మంది సభ్యులు మాత్రమే ఉన్నారు. ప్రభుత్వ ఏర్పాటుకు 122 సీట్లు కావాలి. ఈ లెక్కన ఆర్జేడీకి ఇంకా 43 మంది సభ్యులు అవసరం. జేడీయూ–బీజేపీ కలిస్తే వారి కూటమికి 123 మంది ఎమ్మెల్యేల బలం

మిగతా 2లో..

# నితీశ్ ఓ ఊసరవెల్లి

- మోదీ ఆడిస్తున్న నాటకమిది • కాంగ్రెస్ విమర్శలు
- 2024లో జేడీయూ కథ ముగిసినట్లే.. రాసిస్తా :తేజస్వీ యాదవ్
- బీజేపీ నుంచీ నితీశ్‌కు తప్పని విమర్శలు
- నీతీశ్‌ది రాజకీయ అవకాశవాదం: భాజపా నేత దిలీప్ ఘోష్

**పట్నా(జనంసాక్షి):** తరచూ రాజకీయ భాగస్వాములను మార్చే జేడీయూ అధినేత నీతీశ్ కుమార్ రంగులు మార్చడంలో ఊసరవెల్లికి గట్టి పోటీ ఇస్తున్నారని కాంగ్రెస్ ఎద్దేవా చేసింది.బిహార్ ప్రజల అభీష్టాన్ని ఆయన విస్మరిస్తున్నారని.. దీన్ని వారు ఎట్టిపరిస్థితుల్లో క్షమించబోరని పార్టీ ప్రధాన కార్యదర్శి జైరాం రమేశ్ అన్నారు. రాహుల్ గాంధీ చేపట్టిన 'భారత్ జోడో న్యాయ్ యాత్ర'ను చూసి ప్రధానమంత్రి మోదీతో పాటు ఆయన పార్టీ భాజపా భయపడుతోందన్నారు. దాని నుంచి ప్రజల దృష్టి మరల్చేందుకే ఈ నాటకీయ పరిణామాలకు తెరతీశారని వ్యాఖ్యానించారు. ఆర్జేడీ నేతృత్వంలోని మహాకూటమికి గుడ్‌బై చెప్పిన నీతీశ్ సీఎంగా రాజీనామా చేసిన విషయం తెలిసిందే. భాజపాతో కలిసి కొత్త ప్రభుత్వం ఏర్పాటు చేయనున్న నేపథ్యంలో కాంగ్రెస్ మండిపడింది. నీతీశ్ రాజీనామా చేయనున్నట్లు త



మకు ముందే తెలుసని కాంగ్రెస్ జాతీయాధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే అన్నారు. ఈ విషయాన్ని తమకు ఆర్జేడీ అధినేత లాలూ ప్రసాద్ యాదవ్, డిప్యూటీ సీఎం తేజస్వీ యాదవ్ ముందే చెప్పారన్నారు.

మిగతా 2లో..

## జేడీయూ - బీజేపీ జోడీ నిలవదు

### ఏడాదిలోపే ప్రభుత్వం కూలుతుంది
### ఎన్నికల వ్యూహకర్త ప్రశాంత్ కిశోర్

**పట్నా(జనంసాక్షి):** బిహార్‌లో మహాకూటమికి వీడ్కోలు పలికిన నీతీశ్ కుమార్ భాజపాతో కలిసి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేశారు. ఈ పరిణామాలపై ఎన్నికల వ్యూహకర్త ప్రశాంత్ కిశోర్ స్పందించారు. విలేకరులతో మాట్లాడుతూ జేడీయూ– భాజపా కూటమి ఎక్కువ కాలం కొనసాగదంటూ

మిగతా 2లో..

## ఓటమి భయంతోనే 'ఇండియా'పై మోదీ కుట్రలు

### సీపీఐ జాతీయ కార్యదర్శి నారాయణ

**హైదరాబాద్(జనంసాక్షి):** ఓటమి భయంతోనే ఇండియా కూటమిని బలహీనపరిచేందుకు బీజేపీ ప్రయత్నిస్తోందని సీపీఐ జాతీయ కార్యదర్శి నారాయణ విమర్శించారు. ఇండియా కూటమిలో ఇన్నాళ్లు కీలక పాత్ర పోషించిన బిహార్ సీఎం నితీశ్ కుమార్ కక్కిన కూడు తినేందుకే

మిగతా 2లో..

# ఆరు గ్యారెంటీలు అమలు చేయాల్సిందే



- అధికారం మాత్రమే పోయింది.. పోరాట పటిమ పోలేదు
- బీజేపీ అడ్డుకునే శక్తి బీఆర్ఎస్‌కు మాత్రమే ఉంది
- భాజపాను వ్యతిరేకించే వామపక్షవాదులు కలిసిరావాలి
- పార్టీని క్షేత్రస్థాయిలో బలంగా నిర్మించుకుందాం:కేటీఆర్

**రాజన్న సిరిసిల్ల బ్యూరో (జనంసాక్షి):** అధికారం మాత్రమే పోయిందని పోరాట పటిమ అలాగే ఉందని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ సిరిసిల్ల శాసనసభ్యులు కల్వకుంట్ల తారక రామారావు అన్నారు. ఆదివారం సిరిసిల్ల నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ సర్వసభ్య సమావేశం తెలంగాణ భవన్ లో జరిగింది. కార్యక్రమానికి హాజరైన బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ సిరిసిల్ల శాసనసభ్యులు కల్వకుంట్ల తారక రామారావు కార్యకర్తలను నాయకులను ఉద్దేశించి మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా దాటవేస్తే చూస్తూ ఊరుకోబోమని అన్నారు. రైతులు పడుతున్న ఇబ్బందుల తక్షణమే ప్రభుత్వం స్పందించాలని అన్నారు. హామీల అమలు కోసం వంద రోజులు గడువు కోరిన కాంగ్రెస్ పార్టీ హామీలను అమలు చేయని పక్షంలో ఎక్కడికక్కడ నిలదీస్తామని అన్నారు. రూలింగ్ లో ఉన్నప్పటి కంటే ప్రతిపక్షంలోనే కెసిఆర్ డేంజర్ అని ప్రజల పక్షణ గొంతు వినిపిస్తామని అన్నారు. నియోజకవర్గంలో కొంతమంది నాయకులు పార్టీని విడిపోతే నష్టమేమీ లేదని ఒకరు పోతే పదిమందిని తయారు చేస్తామని కార్యకర్తలు అధైర్య పడోద్దని అన్నారు. ప్రజలను నిందించవద్దని ప్రజలు ఇచ్చిన ప్రతిపక్ష

మిగతా 2లో..

# సంపద సృష్టించే వారిని ఇబ్బందిపెట్టం

### వారికి అన్ని సహాయసహకారాలు అందిస్తాం:డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క



**హైదరాబాద్(జనంసాక్షి):** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం బిల్డర్లను కాంట్రాక్టర్లుగా కాకుండా.. సంపద సృష్టికర్తలుగా చూస్తోందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క వ్యాఖ్యానించారు. హైటెక్స్‌లో జరుగుతున్న బిల్డర్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా 31వ కన్వెన్షన్ కార్యక్రమం రెండో రోజు ముఖ్య అతిథిగా ఆయన హాజరయ్యారు. దేశ నిర్మాణ రంగంలో తెలుగు రాష్ట్రాల కాంట్రాక్టర్లు కీలక పాత్ర పోషిస్తున్నారని చెప్పారు. "సంక్షేమం అమలు చేయాలంటే సంపద కావాలి. సంపద సృష్టించే సంస్థలు వచ్చినప్పుడే..ప్రజల అవసరాలను ప్రభుత్వాలు తీర్చగలవు. సంపద సృష్టించే వారి మనసులను గాయపరిచే ఆలోచన ఇందిరమ్మ రాజ్యంలో ఉండదు. చాలా నిర్మాణ రంగ సంస్థలు బ్యాంకు గ్యారంటీ రుణాలు తెచ్చుకొని పెట్టుబడి పెట్టిన తర్వాత సకాలంలో బిల్లులు రాకపోవడం వల్ల ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొంటున్నాయి. ఈ సమస్యను సాధ్యమైనంత వరకు కాంగ్రెస్ ప్రభుత్వం పరిష్కరిస్తుంది. దేశంలో వివిధ ప్రాంతాల నుంచి ఎంతో మంది తెలంగాణకు వచ్చి ఇక్కడ స్థిరపడి వ్యాపారాలు చేసుకుంటున్నారు. రాష్ట్రానికి వచ్చి సంపద సృష్టించే వారికి అవసరమైన సహాయ సహకారాలు అందిస్తాం" డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క తెలిపారు.



## రేషన్ కార్డుల ఈ-కేవైసీ గడువు పొడిగింపు

### ఫిబ్రవరి నెలాఖరు వరకు కొనసాగింపు
### కేంద్ర ప్రభుత్వం నిర్ణయం

**న్యూఢిల్లీ(జనంసాక్షి):** ఫిబ్రవరి నెలాఖరు వరకు రేషన్ కార్డుల ఈ-కేవైసీ గడువు పొడిగింపు రేషన్ కార్డుల ఈ–కేవైసీ గడువును కేంద్ర ప్రభుత్వం పొడిగించింది. మరో మూడు రోజుల్లో ప్రస్తుత గడువు ముగియనుంది. అయితే తెలంగాణ సహా చాలా రాష్ట్రాల్లో ఈ ప్రక్రియ మొత్తం పూర్తికాలేదు. దీంతో రేషన్ కార్డులను ఆధార్ సంఖ్యతో అను సంధానించే గడువును ఫిబ్రవరి నెలాఖరు వరకు కేంద్ర ప్రభుత్వం పెంచింది. రాష్ట్రంలో ఈ ప్రక్రియ 75.76 శాతం పూర్తయింది. ఫిబ్రవరి నెలాఖరుకల్లా 100 శాతం పూర్తి చేయాలని పౌర సరఫరాలశాఖ

మిగతా 10లో..

# ఐరాస సిబ్బంది ఉగ్రకార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు

### ఐరాస సెక్రటరీ జనరల్ ఆంటోనియో గుటెరస్


**న్యూయార్క్(జనంసాక్షి):** అక్టోబరు 7నాటి హమాస్ దాడుల్లో ఐరాస ఏజెన్సీ 'యూఎన్ఆర్‌డబ్ల్యూఏ ఉద్యోగుల పాత్ర ఉందని ఇజ్రాయెల్ ఆరోపణలు చేసిన విషయం తెలిసిందే.ఈ వ్యవహారంపై ఐరాస సెక్రటరీ జనరల్ ఆంటోనియో గుటెరస్ కీలక ప్రకటన చేశారు. "ఈ ఆరోపణలతో ఆందోళనకు గురయ్యాను. ఐరాస సిబ్బంది ఉగ్ర కార్యకలాపాలకు పాల్పడితే.. వారిని జవాబుదారీ చేస్తాం. క్రిమినల్ ప్రాసిక్యూషన్ ఎదుర్కోవాల్సి ఉంటుంది" అని హెచ్చరించారు. ఇటువంటి కేసుల్లో విచారణకు సంస్థ తరఫున పూర్తి సహకారం ఉంటుందన్నారు.ఇజ్రాయెల్ ఆరోపణల నేపథ్యంలో.. అమెరికా, ఆస్ట్రేలియా, కెనడా, బ్రిటన్, జర్మనీ, ఇటలీ తదితర దేశాలు 'యూఎన్ఆర్‌డబ్ల్యూఏ'కు నిధులను నిలిపివేసిన విషయం తెలిసిందే. అయితే.. ఈ వ్యవహారంలో మొత్తం సిబ్బందిని శిక్షించడం

మిగతా 2లో..



# సీఎం రేవంత్‌ను కలిసిన భారాస ఎమ్మెల్యే

### ఎలాంటి రాజకీయ ఉద్దేశం లేదు: ప్రకాశ్‌గౌడ్



**హైదరాబాద్(జనంసాక్షి):** రాజేంద్రనగర్ భారాస ఎమ్మెల్యే ప్రకాశ్ గౌడ్ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని కలిశారు. ఆదివారం సాయంత్రం ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్‌రెడ్డితో కలిసి జూబ్లీహిల్స్‌లోని సీఎం నివాసానికి వచ్చిన ఆయన రేవంత్‌రెడ్డికి శాలువా కప్పి శుభాకాంక్షలు తెలిపారు.ప్రకాశ్‌గౌడ్ మీడియాతో మాట్లాడుతూ... సీఎంను కలవడంలో ఎలాంటి రాజకీయ ఉద్దేశం లేదన్నారు. కాంగ్రెస్‌లో చేరినట్టు వస్తున్న వార్తల్లో వాస్తవం లేదని తెలిపారు. రాజేంద్రనగర్ నియోజకవర్గంలో భూసమస్యలు పరిష్కరించాలని, నిధులు మంజూరు చేయాలని సీఎం కోరినట్టు చెప్పారు. తన విజ్ఞప్తిపై సీఎం సానుకూలంగా స్పందించారని తెలిపారు.కాగా తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని టాలీవుడ్ ప్రముఖ నిర్మాతలు మర్యాద పూర్వకంగా కలిశారు. సీఎం నివాసంలో

మిగతా 2లో..

# కేసీఆర్ వల్లే రేవంత్‌కు సీఎం పదవి

### మేం తలచుకుంటే సగం మంది కాంగ్రెసోళ్లు జైల్లో ఉండేవారు:హరీశ్‌రావు

**మెదక్(జనంసాక్షి):** రేవంత్ రెడ్డికి సీఎం పదవి కేసీఆర్ పెట్టిన భిక్ష అని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు అన్నారు. పదవి వస్తే బాధ్యత పెరగాలి.. కానీ ఆ పదవిని రేవంత్ కించపరిచేలా వ్యవహరిస్తున్నారని హరీశ్‌రావు మండిపడ్డారు. మెదక్ అసెంబ్లీ నియోజకవర్గ బీఆర్ఎస్ కార్యకర్తల సమావేశంలో హరీశ్‌రావు పాల్గొని ప్రసంగించారు.జ్వరం వచ్చినా మెదక్ మీటింగ్ కదా అని ఓపిక చేసుకుని వచ్చానని ఆయన పేర్కొన్నారు. మెదక్ పార్లమెంట్ పరిధిలోని 7 అసెంబ్లీ స్థానాల్లో 6 చోట్ల మనమే గెలిచాం. స్వల్పఓట్ల తేడాతోనే పద్మమ్మ ఓడిపోయిందని తెలిపారు. ఏది జరిగినా మన మంచికే. ఏవి పాలో, ఏవి నీళ్లో ప్రజలకు అర్థమైంది. బడ్జెట్ లేదని తెలిసినా కాంగ్రెస్ ప్రజలను ఆశపెట్టి మోసం చేసింది. కర్నాటకలో 5 గ్యారంటీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ 8 నెలలు దాటినా ఆ హామీలను అమలు చేయలేదు. పార్లమెంట్ ఎన్నికల్లో ఆ పార్టీ గెలిచే సరిస్థితి లేదని అక్కడి ప్రజలు చెప్పారని హరీశ్‌రావు గుర్తు చేశారు.ఆరు

మిగతా 10లో..



## ఆరుగురి ప్రాణాలను చిదిమేసిన నిద్రమత్తు

### అతివేగంతో లారీని ఢీకొన్న కారు
### తమిళనాడులో ఘోర రోడ్డు ప్రమాదం

**చెన్నై(జనంసాక్షి):** తమిళనాడులో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. నిద్రమత్తులో ఉన్న కారు డ్రైవర్ అతివేగంతో లారీని ఢీ కొట్టాడు. ఆదివారం తెల్లవారుజామున జరిగిన ఈ ప్రమాదంలో ఆరుగురు మృతి చెందారు.వివరాల్లోకి వెళ్తే.. ఆరుగురు వ్యక్తులు విహారయాత్ర నుంచి తిరిగి వస్తున్న సమయంలో తమిళనాడులోని సింగిలిపట్టు ప్రాంతంలో తెల్లవారుజామున ఈ ప్రమాదం చోటు చేసుకుంది. నిద్ర మత్తులో ఉన్న డ్రైవర్ ప్రమాదవశాత్తు సిమెంట్ లారీని ఢీకొట్టాడు. ఈ ప్రమాదంలో ఆరుగురు అక్కడికక్కడే మరణించారు. విషయం తెలుసుకున్న పోలీసులు, అగ్నిమాపక సిబ్బంది ఘటనా స్థలానికి

మిగతా 2లో..



## కిచెన్ గార్డెన్ ద్వారా విద్యార్థులకు పౌష్టికాహారం అందించాలి

**రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు**

**పెద్దపల్లి,జనవరి 28(జనంసాక్షి):** జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలల ఆవరణలో కిచెన్ గార్డెన్ ఏర్పాటు చేసి విద్యార్థులకు పౌష్టికాహారం అందించే దిశగా చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు అన్నారు.ఆదివారం రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు ఎలిగేడు మండలంలో పర్యటించి సుల్తాన్ పూర్ గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేసిన కిచెన్ గార్డెన్ ను పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు, ఎమ్మెల్సీ టి. భాను ప్రసాద్ రావు లతో కలిసి పరిశీలించారు.రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబులి ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు అందిస్తున్న సేవలు, అక్కడ అందుబాటులో ఉన్న వసతులు, మధ్యాహ్నం భోజనం, కిచెన్ గార్డెన్ నిర్వహణపై వివరాలు అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబులి మాట్లాడుతూ, ప్రభుత్వ పాఠశాలలో అందుబాటులో ఉన్న 8 గుంటల స్థలంలో కిచెన్ గార్డెన్ ఏర్పాటు చేసి కూరగాయల మొక్కలు, ఆకు కూరలు పెంచుతూ వాటిని పిల్లలకు పౌష్టికాహారం క్రింద మధ్యాహ్నం భోజనంలో అందించడం మంచి ఆలోచన అని, కార్యక్రమాన్ని రూపొందించిన జిల్లా కలెక్టర్ ను, కట్టుదిట్టంగా నిర్వహిస్తున్న సంబంధిత అధికారులనులి అభినందిస్తున్న ట్లు తెలిపారు. జిల్లాలోని ఇతర ప్రభుత్వ పాఠశాలలు సైతం సుల్తాన్పూర్ జడ్పీహెచ్ఎస్ ను ఆదర్శంగా తీసుకొని అందుబాటులో ఉన్న స్థలంలో కిచెన్ గార్డెన్ ఏర్పాటు చేసుకునేందుకు చర్యలు తీసుకోవాలని మంత్రి సూచించారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ అర్షనపల్లి వెంకటేశ్వర్ రావు, ఉప సర్పంచ్ ఆకుల హరీష్ గౌడ్, ఇతర ప్రజా ప్రతినిధులు, జడ్పీహెచ్ఎస్ ప్రధానోపాధ్యాయులు ఏ. నరేంద్ర చారి, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఏ సంతోష్ రెడ్డి, సంభందిత అధికారులు,పాల్గొన్నారు.

## ఎన్టీపీసీ రిజర్వాయర్ సందర్శించిన ఫిషరీస్ సొసైటీ బృందం



**గోదావరిఖని, జనవరి 28, (జనంసాక్షి) :** తెలంగాణ రాష్ట్రంలోని జలాశయాలలో తేలియాడే సౌర విద్యుత్ ఉత్పత్తి కేంద్రాలను నెలకొల్పాలని ప్రభుత్వం ఇటీవల ప్రతిపాదించిన నేపథ్యంలో రామగుండంలోని ఎన్టీపీసీ జలాశయంలో ఇప్పటికే నెలకొల్పిన ఫ్లోటింగ్ సోలార్ యూనిట్లను పరిశీలించేందుకు తెలంగాణ ఫిషరీస్ సొసైటీ ప్రతినిధుల బృందం ఆదివారం ఎన్టిపిసి రిజర్వాయర్‌ను సందర్శించారు. తెలంగాణ రాష్ట్ర ఫిషరీస్ ఫెడరేషన్ మాజీ చైర్మన్, తెలంగాణ ఫిషరీస్ సొసైటీ వ్యవస్థాపక అధ్యక్షులు పిట్టల రవీందర్ నాయకత్వంలోని ఈ ప్రతినిధి బృందం ఎన్టిపిసి జలాశయంలో ఏర్పాటు చేసిన సౌర విద్యుత్ ఉత్పత్తి కేంద్రం ఏర్పాటు వల్ల మత్స్యకారులపై చూపుతున్న ప్రభావాన్ని స్వయంగా పరిశీలించారు.సుమారు 900 ఎకరాల విస్తీర్ణంలో నెలకొల్పిన ఎన్టిపిసి రిజర్వాయర్లో ఏర్పాటు చేసిన 100 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి సామర్థ్యం కలిగిన తేలియాడే సౌర విద్యుత్ ఉత్పత్తి కేంద్రం దాదాపు సగానికి పైగా జలాశయం విస్తీర్ణాన్ని ఆక్రమించినట్లు ఎన్టిపిసి అధికారులు ఈ ప్రతినిధి బృందానికి వివరించారు.గతంలో ఈ జల ఆశయంలో చేపల వేటను కొనసాగించిన మత్స్యకారలను సోలార్ విద్యుత్ ఉత్పత్తి కేంద్రాల ఏర్పాటు తర్వాత చేపలు పట్టుకోవడానికి అనుమతించడం లేదని అధికారులు వివరించారు.ఎన్టిపిసి జలాశయంలో ఫ్లోటింగ్ సోలార్ విద్యుత్ కేంద్రాన్ని ఏర్పాటు చేయడం వల్ల తమ ఉపాధిని కోల్పోయినట్టు సమీప గ్రామాలకు చెందిన మత్స్యకారులు ఫిషరీస్ సొసైటీ ప్రతినిధులను కలిసి మొరపెట్టుకున్నారు.ఫ్లూటింగ్ విద్యుత్ ఉత్పత్తి కేంద్రాల కోసం సౌర పలకలను ఏర్పాటు చేయగా మిగిలిన విస్తీర్ణంలో తమకు చేపలు పట్టుకునే అవకాశాలు అధికారికంగా కల్పించేందుకు చర్యలు తీసుకోవాలని వారు ఈ సందర్భంగా తెలంగాణ ఫిషరీస్ సొసైటీ వ్యవస్థాపక అధ్యక్షులు పిట్టల రవీందరను కోరారు. 'తెలంగాణ ఫిషరీస్ సొసైటీ' వ్యవస్థాపక అధ్యక్షులు పిట్టల రవీందర్‌తో పాటు కరీంనగర్ జిల్లా అధ్యక్షులు మాల కనకయ్యముదిరాజ్, పెద్దపెల్లి జిల్లా అధ్యక్షులు పిల్లి చంద్రశేఖర్‌ముదిరాజ్, జిల్లా మహిళా విభాగం కన్వీనర్ వేల్పుల సరోజన, మల్లన్నసాగర్ రిజర్వాయర్ ప్రతినిధులు దుద్దెడ గణేష్ ముదిరాజ్, మేడమైన కనకయ్యముదిరాజ్, లోయర్ మానేరు డ్యాం రిజర్వాయర్ ప్రతినిధి అట్ల అనిల్‌ముదిరాజ్, ఎల్లంపల్లి రిజర్వాయర్ ప్రతినిధి తోకల రాజేందర్ గంగపుత్ర, తదితరులున్నారు.

## మైనింగ్ సర్దార్ సమ్మిరెడ్డి మృతికి సింగరేణి యాజమాన్యమే పూర్తి బాధ్యత వహించాలి..

- గని మేనేజర్ పైన హత్య కేసు నమోదు చేయాలి..
- జీ ఎల్ బీ కే ఎస్ - ఐఎఫ్ టీ యూ డిమాండ్..

**గోదావరిఖని, జనవరి 28, (జనం సాక్షి):**

ఈనెల 22వ తేదీన జీడీకే .2ఏ గనిలో పనిచేసే మైనింగ్ సర్దార్ సమ్మిరెడ్డి యశోద హాస్పిటల్ లో చికిత్స పొందుతూ మరణించడం బాధాకరమని జీ ఎల్ బీ కే ఎస్ - ఐ ఎఫ్ టీ యూ రాష్ట్ర ఉపాధ్యక్షులు కే.విశ్వనాథ అన్నారు. కార్మికుని మరణానికి సింగరేణి యాజమాన్యమే పూర్తి బాధ్యత వహించాలన్నారు. గోదావరిలోయ బొగ్గు గని కార్మిక సంఘం ఐ ఎఫ్ టీ యూ డిమాండ్ చేస్తున్నదన్నారు. తక్షణమే గని మేనేజర్ పై హత్య కేసు నమోదు చేసి అతని కుటుంబానికి యాజమాన్యం భరోసా కల్పించాలని డిమాండ్ చేస్తున్నాం. సింగరేణి యాజమాన్యం కార్మికులచే సంబంధం లేని పనులను చేయిస్తూ కేవలం ఉత్పత్తి లక్ష్యంగా అవార్డులు పొందడం కోసం కార్మికులతో వెట్టి చాకిరి పనులు చేయిస్తూ ప్రమాదాలకు కారణమవుతున్నది. సమ్మిరెడ్డి మరణానికి నూటికి నూరు శాతం సింగరేణి యాజమాన్యం తప్పిదం మూలంగానే ప్రమాదం జరిగింది. ఈ విషయమై నూతన చైర్మన్ బలరాం జోక్యం చేసుకోవాలని వెంటనే కోటి రూపాయల ఇన్సూరెన్స్ ఒప్పందాన్ని సైతం వర్తింపజేయాలని, అదనంగా సింగరేణి యాజమాన్యం కోటి రూపాయల ఎక్స్గ్రేషియా చెల్లించాలని డిమాండ్ చేస్తున్నామన్నారు.

## సీఎం రేవంత్‌రెడ్డిని కలిసిన భారాస ఎమ్మెల్యే

సమావేశమై కాసేపు ముచ్చటించారు. ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన సందర్భంగా ఆయనకు పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు. సీఎంను కలిసిన వారిలో తెలుగు ఫిల్మ్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షుడు దిల్ రాజు, తెలుగు ఫిల్మ్ ప్రొడ్యూసర్స్ కౌన్సిల్ అధ్యక్షుడు కె. ఎల్. దామోదర ప్రసాద్, కౌన్సిల్ సెక్రటరీ వైవీఎస్ చౌదరి, తెలంగాణ స్టేట్ ఫిల్మ్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షుడు సునీల్ నారంగ్, ప్రొడ్యూసర్స్ గిల్డ్ ప్రెసిడెంట్ పీవీ రవి కిశోర్, ట్రెజరర్ బాపినీడు, సుప్రియ తదితరులు ఉన్నారు. ప్రముఖ హీరో వెంకటేశ్ ఆయన సోదరుడు, ప్రముఖ నిర్మాత సురేశ్ బాబు సీఎంను శనివారం కలిశారు.సంబంధిత ఫొటోలు నెట్టింట అందరి దృష్టిని ఆకర్షించాయి.

# బీహార్‌లో నాటకీయ పరిణామాలు

లభిస్తుంది. ప్రభుత్వ ఏర్పాటుకు కావాల్సిన మేజిక్ ఫిగర్ సరిపోతోంది. దీంతో బీజేపీ ఎమ్మెల్యేలు జేడీయూకు మద్దతు తెలపడంతో నితీశ్ కుమార్ నేతృత్వంలో జేడీయూ-బీజేపీ ప్రభుత్వం కొలువుదీరింది.అంతక ముందు బిహార్‌లో ఎన్‌డీఏ ప్రభుత్వ ఏర్పాటుకు అనుమతించాలని జేడీయూ అధినేత నీతీశ్ కుమార్ రాష్ట్ర గవర్నర్ రాజేంద్రను కోరారు.ఈ మేరకు ఎమ్మెల్యేల మద్దతు లేఖను ఆయనకు అందజేశారు. దీంతో గవర్నర్ కొత్త ప్రభుత్వ ఏర్పాటుకు వారిని ఆహ్వానించారు.నీతీశ్ వెంట భాజపా శాసనసభా పక్ష నేత సామ్రాట్ చౌధరీ, ఇతర నేతలు ఉన్నారు. మరోవైపు కాంగ్రెస్ తీరును జేడీయూ నేతలు తీవ్రంగా తప్పుపడుతున్నారు. ఆ పార్టీ నేత కేసీ త్యాగి మాట్లాడుతూ " డిసెంబర్ 19న అశోకా హోటల్‌లో జరిగిన సమావేశంలో కొందరు కాంగ్రెస్ నాయకులు ఇండియా కూటమిని హైజాక్ చేయడానికి ప్రయత్నించారు. దీనిలో భాగంగానే నాయకత్వ బాధ్యతలను ఖర్గేకు కట్టబెట్టారు. వాస్తవానికి అంతకు ముందు ముంబయిలో జరిగిన సమావేశంలో కూటమి నాయకత్వం ఎవరికీ ఇవ్వకుండానే సమష్టిగా పనిచేయాలని నిర్ణయించారు. కానీ, అశోకా హోటల్‌లో టీఎంసీ నేత మమతా బెనర్జీతో కలిసి ఖర్గే పేరును తెరపైకి తెచ్చారు. ప్రాంతీయ పార్టీలను అంతం చేయాలని ప్రయత్నించారు" అని ఆరోపించారు. ఇక నీతీశ్ రాజీనామాపై లాలూ కుమార్తె రోహిణి ఆచార్య స్పందించారు. చెత్త తిరిగి చెత్తకుండీలోకి చేరిందని విమర్శిస్తూ ఎక్స్‌లో పోస్టు చేశారు.

**నీతీశ్ రాజకీయ ప్రస్థానమిదీ..**

పట్నా సమీపంలోని ఓ భక్తియార్‌పుర్‌లో 1951లో నీతీశ్ కుమార్ జన్మించారు. ఆయన తండ్రి స్వాతంత్ర్య సమరయోధుడు, ఆయుర్వేద వైద్యుడు. బిహార్ ఇంజినీరింగ్ కాలేజ్ (ప్రస్తుతం పట్నా ఎన్‌ఐటీ)లో ఎలక్ట్రికల్ ఇంజినీరింగ్ పూర్తిచేసిన నీతీశ్.. విద్యార్థి దశ నుంచే రాజకీయాల్లో చురుగ్గా వ్యవహరించేవారు. జయప్రకాశ్ నారాయణ్ చేపట్టిన ఉద్యమంలో పాల్గొన్నారు. ఆ సమయంలోనే లాలూ ప్రసాద్, సుశీల్ కుమార్ మోదీ వంటి నేతలతో పరిచయం ఏర్పడింది. 1985 బిహార్ అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ భారీ విజయం సాధించినప్పటికీ.. నీతీశ్ లోక్‌దళ్ పార్టీ తరఫున హర్నౌత్ నుంచి గెలుపొంది తొలిసారి అసెంబ్లీలో అడుగుపెట్టారు. ఐదేళ్ల తర్వాత ఎంపీగా ఎన్నికయ్యారు. బిహార్‌లో రిజర్వేషన్ల ఉద్యమం కొనసాగుతోన్న తరుణంలో జార్జ్ ఫెర్నాండెజ్‌తో కలిసి 1994లో సమతా పార్టీని ఏర్పాటు చేశారు. తొలిసారి ముఖ్యమంత్రి బాధ్యతలు చేపట్టిన ఆయన కేవలం వారం రోజులే (2000 మార్చి 3- 10) కొనసాగారు. అనంతరం జనతాదళ్ (యునైటెడ్)ను ఏర్పాటు చేసి.. రాష్ట్రంలో మిత్రపక్షాలతో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తున్నారు.2005లో బిహార్ ముఖ్యమంత్రిగా మరోసారి బాధ్యతలు చేపట్టిన నీతీశ్ కుమార్.. మొదటి ఐదేళ్లలో దూకుడుగా వ్యవహరించారు. ప్రత్యర్థులపై దాడులు, డబ్బుల కోసం కిడ్నాప్‌లతో రాష్ట్రం అట్టుడికిపోతున్న తరుణంలో శాంతిభద్రతలను గాడిన పెట్టి విమర్శకుల మన్ననలు పొందారు. భాజపాతో మిత్రపక్షంగా కొనసాగుతూనే ముస్లిం (పస్మందా) వర్గానికి చేరువయ్యే ప్రయత్నం చేశారు. 2014 మే వరకు అధికారంలో కొనసాగారు.2013లో భాజపాకు బ్రేకప్ చెప్పిన నీతీశ్ కుమార్.. కాంగ్రెస్, సీపీఐ సాయంతో ప్రభుత్వాన్ని కొనసాగించారు. తదుపరి ఏడాది లోక్‌సభ ఎన్నికల్లో జేడీయూ ఓటమికి నైతిక బాధ్యత వహిస్తూ అధికారం నుంచి వైదొలిగారు. ఆ సమయంలో తొమ్మిది నెలలపాటు జితన్‌రామ్ మాంఝీ సీఎంగా కొనసాగారు. 2015లో జేడీయూ, కాంగ్రెస్, ఆర్జేడీ కలిపి మహా కూటమిగా ఏర్పడి ప్రభుత్వం ఏర్పాటు చేశాయి. అది రెండేళ్లపాటే కొనసాగింది. ఉపముఖ్యమంత్రిగా ఉన్న తేజస్వీ యాదవ్‌పై అవినీతి ఆరోపణలు రావడంతో నిర్ణయాన్ని మార్చుకున్న నీతీశ్.. 2017లో తిరిగి ఎన్‌డీఏ గూటికి చేరారు. 2020 అసెంబ్లీ ఎన్నికల్లో జేడీయూ పరాజయానికి కారణం భాజపానే అని భావించిన నీతీశ్ కుమార్.. 2022లో మళ్లీ ఎన్‌డీఏను వీడారు. తిరిగి మహాకూటమికి చేరువైన ఆయన.. సీఎంగా బాధ్యతలు చేపట్టి 18నెలలు గడవక ముందే మళ్లీ కాషాయ పార్టీతో దోస్తీకి సై అన్నారు.మిత్రపక్షాలను మార్చడం ద్వారా బిహార్‌లో సుదీర్ఘ కాలంగా అధికారంలో కొనసాగుతున్న నీతీశ్ కుమార్.. భాజపాకు వ్యతిరేకంగా జాతీయ స్థాయిలో 'ఇండియా' కూటమి ఏర్పాటులో కీలకంగా వ్యవహరించారు. పట్నా వేదికగా విపక్షాలను ఏకతాటిపైకి తీసుకురావడంలో ప్రధాన పాత్ర పోషించారు. అయితే, 'ఇండియా' కూటమి కన్వీనర్‌గా కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే ఎన్నికైనప్పటి నుంచి నీతీశ్ అసంతృప్తితో ఉన్నట్లు వార్తలు వినిపిస్తున్నాయి. ఈ క్రమంలోనే 'ఇండియా' కూటమిని వీడి తిరిగి ఎన్డీయే గూటికి చేరి తొమ్మిదోసారి ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం చేశారు.

### జేడీయూ - బీజేపీ జోడీ నిలవదు

జోస్యం చెప్పారు.బిహార్‌లో జేడీయూ- భాజపాతో ఏర్పడిన ఈ కూటమి ఎక్కువ కాలం నిలిచే అవకాశం లేదని ప్రశాంత్ కిశోర్ సంచలన వ్యాఖ్యలు చేశారు. ఈ ప్రభుత్వం జీవితకాలం కొన్ని నెలలు మాత్రమేనని అన్నారు. వచ్చే ఏడాది రాష్ట్రంలో జరగనున్న అసెంబ్లీ ఎన్నికల వరకూ నిలబడే అవకాశం తక్కువేనంటూ వ్యాఖ్యానించారు. సార్వత్రిక ఎన్నికలు జరిగిన ఆరు నెలల్లో ఈ మార్పు కనిపిస్తుందని.. ఈ విషయాన్ని లిఖితపూర్వంగా నిరూపిస్తానని అన్నారు.2022లో ఎన్డీయే కూటమి నుంచి వైదొలిగిన నీతీశ్ కుమార్.. ఆర్జేడీతో కలిసి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేశారు. ఇలాగే కొనసాగితే లోక్‌సభ ఎన్నికల్లో కేవలం 5 సీట్లు కూడా గెలవడం కష్టమని గతంలో చెప్పిన విషయాన్ని ప్రశాంత్ కిశోర్ గుర్తుచేశారు. వచ్చే లోక్‌సభ ఎన్నికల్లో నీతీశ్ ఏ పార్టీతో కలిసి పోటీ చేసినా.. 20 సీట్ల కంటే ఎక్కువ గెలుచుకోరని అన్నారు. ఒక వేళ అంతకంటే ఎక్కువ సీట్లు గెలిస్తే తాను రాజకీయాల నుంచి వైదొలుగుతానని చెప్పడం గమనార్హం.ఇదిలా ఉండగా.. జేడీయూ-భాజపా నేతృత్వంలో ఆదివారం సాయంత్రం 5 గంటకు ప్రభుత్వం కొలువుదీరింది. ముఖ్యమంత్రిగా నీతీశ్‌తో పాటు ఆరుగురు మంత్రులుగా ప్రమాణ స్వీకారం చేశారు. వీరిలో భాజపా నుంచి ముగ్గురు కాగా.. మిగిలిన వారు జేడీయూకు చెందిన వారు.

### ఓటమి భయంతోనే 'ఇండియా'పై మోదీ కుట్రలు

తిరిగి ఎన్డీయే కూటమిలోకి వెళ్లారని దుయ్యబట్టారు. హైదరాబాద్‌లోని ముఖ్దూం భవన్‌లో ఆదివారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో నారాయణ మాట్లాడారు. ఫిబ్రవరి 2, 3, 4వ తేదీల్లో సీపీఐ జాతీయ సమితి సమావేశాలను హైదరాబాద్‌లో నిర్వహించనున్నట్లు తెలిపారు.పదేండ్లు అధికారంలో ఉండి ప్రధాని మోదీ దేశానికి చేసింది ఏమీ లేదని.. అందుకే శ్రీరాముడి పేరు చెప్పుకుని గెలిచేందుకు ప్రయత్నిస్తున్నారని నారాయణ విమర్శించారు. లోక్‌సభ ఎన్నికల ముందు అయోధ్య రామ మందిరాన్ని ప్రారంభించి జనాలు తమవైపు తిప్పుకోవాలని బీజేపీ ప్లాన్ చేసుకుందని.. అందుకే ఆలయ నిర్మాణం పూర్తికాకపోయినా ప్రారంభించారని అన్నారు. బీజేపీ పదేండ్ల కాలంలో కొత్తగా ఒక్క ప్రభుత్వ రంగ సంస్థను గాని, నీటి పారుదల ప్రాజెక్టులను గాని తీసుకు రాలేదని.. పైగా ఉన్న ప్రభుత్వ రంగ సంస్థలనే ప్రైవేటుపరం చేశారని విమర్శించారు. దేశాన్ని విచ్ఛిన్నం చేసేందుకు మోదీ ప్రతిజ్ఞ చేసినట్టుగా కనిపిస్తుందని ఆరోపించారు. ఇక రాష్ట్రంలో అదానీ పెట్టుబడులపైనా నారాయణ స్పందించారు. తెలంగాణ రాష్ట్రానికి ఉపయోగపడేలా, అభివృద్ధి చేసే క్రమంలో వ్యాపారం చేస్తే తమకు అభ్యంతరం లేదని.. రాష్ట్రాన్ని అమ్మే పద్ధతి పట్లనే తమకు అభ్యంతరమని స్పష్టం చేశారు.

# ఆరు గ్యారెంటీలు అమలు చేయాల్సిందే

పాత్రలో సమస్యలపై పని చేయాల్సి ఉందని అన్నారు. రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో కరీంనగర్ నుంచి వినోద్ కుమార్ గెలుపు కోసం కష్టపడాలని అన్నారు. తర్వాత వచ్చే ఎన్నికల్లో మీకోసం మీకంటే ఎక్కువగా నేను కష్టపడతానని తెలిపారు.సిరిసిల్ల నేతన్నలు అధైర్య పడవలసిన పనిలేదని కాంగ్రెస్ పార్టీ బెదిరింపులకు భయపడొద్దని 39 మంది శాసనసభ్యులు బిఆర్ఎస్ పార్టీ పక్షాన అండగా ఉంటామని ప్రభుత్వాన్ని సమస్యల విషయంలో నిలదీసి ప్రశ్నిస్తామని తెలిపారు. నియోజకవర్గంలో బిజెపిని వ్యతిరేకించే శక్తులు,వామపక్షాలు బిఆర్ఎస్ తో కలిసి రావాలని కోరారు.కరీంనగర్ ఎంపీగా ఉన్న బండి సంజయ్ సిరిసిల్ల నియోజకవర్గానికి ఒక్క బడి ,గుడి తీసుకొచ్చిన పరిస్థితి లేదని విమర్శించారు. జాతీయస్థాయిలోను కాంగ్రెస్ పార్టీ నేతృత్వంలోని ఇండియా కూటమిని వదిలి పార్టీలు వెళ్లిపోతున్నాయని తెలిపారు. భారత రాష్ట్ర సమితిని క్షేత్రస్థాయి నుంచి బలోపేతం చేస్తామని పనిచేసే వారికి ప్రాధాన్యత ఉంటుందని అన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర ప్రణాళికా సంఘం మాజీ ఉపాధ్యక్షులు బోయినపల్లి వినోద్ కుమార్, బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు తోట ఆగయ్య, పట్టణ అధ్యక్షులు జిందం చక్రపాణి, జడ్పీ చైర్ పర్సన్ న్యాలకొండ అరుణ, పలువురు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు. గతంలో చాలామంది భారాస అధ్యక్షుడు కేసీఆర్, భారాసను తొక్కేస్తామని విమర్శించి ఎన్నికల పోటీలోనే లేకుండా పోయారని ఎమ్మెల్యే కేటీఆర్ అన్నారు.సిరిసిల్లలో భారాస కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని ఆయన డిమాండ్ చేశారు. మహిళలకు ఉచిత ప్రయాణ పథకంలో బస్సుల సంఖ్య పెంచాలని కోరారు. దీని వల్ల నష్టపోతున్న ఆటో సోదరులను ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు. శాసనసభ సమావేశాల ప్రారంభం సందర్భంగా గవర్నర్ ప్రసంగాన్ని ఆయన తప్పుబట్టారు. ప్రజల పక్షాన ప్రశ్నించడంలో కేసీఆర్ కంటే బలమైన గొంతు దేశంలోనే లేదన్నారు. భాజపా, కాంగ్రెస్ కలిసి భారాసను తొక్కేస్తామని ప్రగల్భాలు పలుకుతున్నాయని, అది ఎప్పటికీ సాధ్యం కాదని అన్నారు.





## శ్రీధర్ బాబుకు ఘన స్వాగతం పలికిన ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్..

**గోదావరిఖని, జనవరి 28, (జనం సాక్షి):,**

మంథని శాసనసభ్యులు ఎమ్మెల్యేగా ఐదవసారి గెలిచి రాష్ట్ర ఐటి, పరిశ్రమల, శాసనసభ వ్యవహారాల మంత్రిగా బాధ్యతలు చేపట్టిన దుదిల్ల శ్రీధర్ బాబు మన ప్రాంతానికి వస్తున్న సందర్భంలో ఘన స్వాగతం పలికిన రామగుండం నియోజకవర్గ ఎమ్మెల్యే మక్కాన్సింగ్ రాజ్ ఠాకూర్ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ కార్పొరేటర్లు, వివిధ విభాగాల అధ్యక్షులు, కార్యకర్తలు, అభిమానులు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఆరుగురి ప్రాణాలను చిదిమేసిన నిద్రమత్తు

చేరుకున్నారు. తీవ్రంగా గాయపడిన వ్యక్తిని ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గం మధ్యలో మృతిచెందాడు. మృతులను కార్తీక్, వేల్ మనోజ్, సుబ్రమణి, మనోహరన్, పోతిరాజులుగా గుర్తించారు. ఈ ఘటనపై కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

## ఐరాస సిబ్బంది ఉగ్రకార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు

తగదని గుటెరస్ అన్నారు. సంస్థ కార్యకలాపాల కొనసాగింపునకు హామీ ఇవ్వాలని సంబంధిత దేశాలకు విజ్ఞప్తి చేశారు. "ఏజెన్సీ కోసం పనిచేసే వేలమంది సిబ్బంది మానవతా కార్యకలాపాల్లో నిమగ్నమై ఉన్నారు. కొందరు అత్యంత ప్రమాదకర పరిస్థితుల్లో విధులు నిర్వహిస్తున్నారు. బాధితులకు వారి సేవలు తప్పనిసరి" అని పేర్కొన్నారు.ఆరోపణలు ఎదుర్కొంటున్న 12 మంది సిబ్బందిలో.. తొమ్మిది మందిని తొలగించినట్లు గుటెరస్ తెలిపారు. ఒకరు చనిపోయినట్లు గుర్తించామన్నారు. మిగతా ఇద్దరి వివరాలపై స్పష్టత రావాల్సి ఉందని చెప్పారు. కొంత మందిపై ఆరోపణల కారణంగా.. మొత్తం ఏజెన్సీపై ఆంక్షలు విధించడం బాధ్యతారాహిత్యమని యూఎన్ఆర్‌డబ్ల్యూఏ కమిషనర్ జనరల్ ఫిలిప్ లజారిని వ్యాఖ్యానించారు. నిధుల నిలిపివేతను పునఃపరిశీలించాలని ఒక ప్రకటనలో కోరారు. గాజా పౌరుల జీవితాలు, ప్రాంతీయ స్థిరత్వం ఈ సాయంపైనే ఆధారపడి ఉంటాయని తెలిపారు. పాలస్తీనా యుద్ధ బాధితుల అభివృద్ధి, సహాయం కోసం ఈ సంస్థ పనిచేస్తుంది.



# నితీశ్ ఓ ఊసరవెల్లి


ఇండియా కూటమి సమైక్యతను దృష్టిలో ఉంచుకొని తాము ఇప్పటి వరకు ఎలాంటి వ్యాఖ్యలు చేయలేదన్నారు. నీతీశ్ లాంటి 'ఆయా రామ్.. గయా రామ్' మనుషులు దేశంలో చాలా మంది ఉంటారని ఎద్దేవా చేశారు.ఆర్జేడీ, కాంగ్రెస్‌తో కలిసి ఏర్పాటు చేసిన మహాకూటమి నుంచి జేడీయూ అధినేత నీతీశ్ కుమార్ వైదొలిగారు. భాజపా మద్దతుతో కొత్త ప్రభుత్వం ఏర్పాటు చేయనున్నారు. ఇప్పటికే భాజపా ఎమ్మెల్యేలు నీతీశ్‌కు తమ మద్దతును తెలియజేస్తూ లేఖలిచ్చారు. బిహార్‌లో ఎన్‌డీయే సర్కార్ ఏర్పాటు చేయాలని నిర్ణయించినట్లు భాజపా శాసనసభాపక్షం ప్రకటించింది. 2024లో జేడీయూ కథ ముగిసినట్లే.. రాసిస్తా.. :తేజస్వీ యాదవ్ బిహార్‌లో మహాకూటమి నుంచి జేడీయూ అధినేత నీతీశ్ కుమార్ వైదొలగడంతో 'మహాకూటమి' ప్రభుత్వం పతనమైన తర్వాత ఆర్జేడీ నేత, మాజీ డిప్యూటీ సీఎం తేజస్వీ యాదవ్ తొలిసారి స్పందించారు.2024తో జేడీయూ అంతం కాబోతుందని వ్యాఖ్యానించారు. నీతీశ్‌కు దార్శనికతలేదని.. ఆయన అలసిపోయిన సీఎం అన్నారు. ఆయనకోసం తామెంతో చేశామన్నారు. రాష్ట్రంలో యువతకు ఉద్యోగాల కల్పన అసాధ్యమని నీతీశ్ చెప్పినప్పటికీ అది సాధ్యమేనని చెప్పింది తమ పార్టీయేనన్నారు. "పర్యాటకం, ఐటీ, క్రీడా రంగాల్లో కొత్త విధానాలు తీసుకొచ్చాం. భాజపా-జేడీయూ పాలనలో 17 ఏళ్లలో చేయలేని పనిని మేం కేవలం 17 నెలల్లో చేశాం. దేశంలో మరెక్కడా లేని విధంగా కేవలం 17 మాసాల్లోనే చరిత్రలో నిలిచిపోయేలా పనిచేశాం" అన్నారు.తాజా పరిణామాలతో తనలో కోపం గానీ, పగ గానీ లేవన్నారు. 'మహాకూటమి'ని ఆర్జేడీ అనుసరిస్తుందని స్పష్టంచేశారు. 'ఇప్పుడే ఆట మొదలైంది.. జరగాల్సింది ఇంకా చాలా ఉంది. నేను ఏం చెబుతానో.. అదే చేస్తా. జేడీయూ పార్టీ 2024తో అంతం కాబోతుందని నేను రాసి ఇవ్వగలను. ప్రజలు మా వైపే ఉన్నారు.. మేం వాళ్లతో ఉంటాం. జేడీయూని తీసుకెళ్లినందుకు భాజపాకు కృతజ్ఞతలు చెప్పాలనుకొం టున్నా.." అని వ్యాఖ్యానించారు. 2022లో నీతీశ్ కుమార్ ఎన్డీయేను వీడి ఆర్జేడీ-కాం గ్రెస్ పార్టీలతో జతకట్టి మహాకూటమి పేరిట ప్రభుత్వం ఏర్పాటు చేసిన విషయం తెలిసిందే. తాజాగా ఆయన తిరిగి ఎన్డీయే కూటమిలో చేరి బిహార్ లో మరోసారి ప్రభుత్వ పతనానికి కారణమయ్యారు. ముఖ్యమంత్రిగా రాజీనామా చేసిన నీతీశ్.. భాజపాతో కలిసి బిహార్‌లో కొత్త ప్రభుత్వాన్ని ఏర్పాటు చేశారు.

**నీతీశ్‌ది రాజకీయ అవకాశవాదం: భాజపా నేత దిలీప్ ఘోష్ సెటైర్లు**

జేడీయూ అధినేత నీతీశ్ కుమార్ ఆర్జేడీ-కాంగ్రెస్ కూటమిని వీడి తిరిగి ఎన్డీయేలో చేరిన తీరుపై అటు కాంగ్రెస్ నుంచే కాకుండా భాజపా శిబిరం నుంచి కూడా విమర్శలు ఎదురవుతున్నాయి.నీతీశ్ కుమార్‌ది రాజకీయ అవకాశవాదమని.. ఇలాంటి వాటికి ముగింపు పలకాలని పశ్చిమ బెంగాల్ భాజపా మాజీ అధ్యక్షుడు దిలీప్ ఘోష్ వ్యాఖ్యానించారు. నీతీశ్ కుమార్ వ్యవహార శైలిపై దిలీప్ ఘోష్ కోల్‌కతాలో విలేకర్లతో మాట్లాడారు. ఒక రాజకీయ నాయకుడు మామూలుగా ఐదేళ్లకు ఒకసారి ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం చేస్తారన్నారు. కానీ, నీతీశ్ కుమార్ లాంటి వాళ్లైతే వేర్వేరు శిబిరాలకు మారడం ద్వారా ఐదేళ్లలో కనీసం రెండు మూడు సార్లు ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం చేస్తారంటూ ఎద్దేవా చేశారు. దీన్ని రాజకీయ అవకాశవాదంగా తాను భావిస్తున్నానని.. ఇలాంటి వాటిని అడ్డుకోవాల్సిన తరుణం ఆసన్నమైందన్నారు.మరోవైపు, నీతీశ్ కుమార్ తీరు పట్ల దిలీప్ ఘోష్ చేసిన వ్యాఖ్యలపై స్పందించేందుకు బెంగాల్ రాష్ట్ర భాజపా అధికార ప్రతినిధి సమిక్ భట్టాచార్య నిరాకరించారు. నిజానికి ప్రేమలేని పెళ్లి శాశ్వతంగా కొనసాగదని.. జేడీయూ- ఆర్జేడీ మధ్య బంధం కూడా అలాంటిందేనన్నారు. నీతీశ్ కుమార్ తిరిగి ఎన్డీయేలోకి రావడం ద్వారా గతంలో భాజపాను వీడి ప్రజాతీర్పును విస్మరించడం ద్వారా చేసిన తన రాజకీయ పాపాలను ప్రాయశ్చిత్తం చేసుకున్నారంటూ వ్యాఖ్యానించారు.2022లో ఎన్డీయేకు గుడ్‌బై చెప్పి ఆర్జేడీ, కాంగ్రెస్‌తో కలిసి నీతీశ్ కుమార్ ప్రభుత్వం ఏర్పాటు చేసిన విషయం తెలిసిందే. మహాకూటమి ప్రభుత్వంతో 18 నెలల బంధానికి గుడ్‌బై చెబుతూ తిరిగి ఎన్డీయేతో కలిసేందుకు సిద్ధమైన నీతీశ్ తీరు పట్ల కాంగ్రెస్ కూడా తీవ్రస్థాయిలో మండిపడింది. రంగులు మార్చడంలో నీతీశ్ ఊసరవెల్లితో పోటీ పడుతున్నారని కాంగ్రెస్ సీనియర్ నేత జైరాం రమేశ్ ఎద్దేవా చేశారు

## కేరళలో సీఆర్‌పీఎఫ్ పాలన కొనసాగుతోందా?


### గవర్నర్ నిరసనపై తీవ్రంగా స్పందించిన కేరళ సీఎం



**తిరువనంతపురం(జనంసాక్షి):** కేరళ గవర్నర్ ఆరిఫ్ మహ్మద్ ఖాన్ కు రాష్ట్ర ప్రభుత్వానికి మధ్య విభేదాలు మరింత ముదిరాయి. తనకు వ్యతిరేకంగా నిరసనలు చేపట్టిన ఎస్ఎఫ్ఐ కార్యకర్తలను అరెస్టు చేయాలని ఆరిఫ్ పోలీసులను డిమాండ్ చేసిన విషయం తెలిసిందే.దీంతో గవర్నర్ ప్రవర్తనపై రాష్ట్ర ముఖ్యమంత్రి పినరయి విజయన్ మండిపడ్డారు."ప్రస్తుతం కేరళలో సీఆర్‌పీఎఫ్ పాలన కొనసాగుతోందా?ఈ సాయుధ దళాలు కేసు నమోదు చేస్తాయా? రాష్ట్రంలో ఆ దళాలను మోహరించడం విచిత్రంగా ఉంది. పోలీసులు పద్ధతి ప్రకారం నడుచుకోవడం లేదని గవర్నర్ ఆరోపించారు. మరి ఇప్పుడు ఆయన కోరుకున్న విధంగా సీఆర్‌పీఎఫ్ వ్యవహరిస్తుందా?" అని సీఎం ప్రశ్నించారు. చట్టానికి ఎవరూ అతీతులు కాదన్నారు.అధికారంలో ఉన్న వ్యక్తులపై ఇలాంటి నిరసనలు సహజమేనని.. అలాంటి సమయంలో ప్రతిస్పందించే ముందు తన స్థాయిని గుర్తుపెట్టుకోవాలని గవర్నర్‌కు సీఎం సూచించారు. తాను చాలా సార్లు ప్రయాణాలు చేశానని.. కానీ ఇలా ఎప్పుడు కారు నుంచి దిగిపోలేదన్నారు. ఉన్నత పదవిలో ఉన్న వ్యక్తి ఇలా ప్రవర్తించడం దేశంలో ఎన్నడూ జరగలేదన్నారు. గతంలో ఓ కార్యక్రమంలో పాల్గొన్న ఆరిఫ్.. కేరళ పోలీసులపై ప్రశంసలు కురిపించిన విషయాన్ని సీఎం గుర్తు చేశారు. ప్రస్తుతం వారు కల్పించే భద్రత ఆయనకు సరిపోదా అని విమర్శించారు. తాజా పరిణామాల నేపథ్యంలో గవర్నర్ భద్రతను కేంద్ర హోంశాఖ పెంచిన విషయం తెలిసిందే. ఆయనకు కేంద్రం జడ్ ప్లస్ కేటగిరీ భద్రత కల్పించినట్లు కేరళ రాజ్‌భవన్ వెల్లడించింది.

## సియోల్‌ను కవ్వించిన ఉత్తరకొరియా

**- తూర్పు తీరం దిశగా క్రూజ్ క్షిపణుల ప్రయోగం**



సియోల్(జనంసాక్షి): ఉభయ కొరియాల మధ్య ఉద్రిక్తతలు తీవ్రమయ్యాయి. క్షిపణి ప్రయోగాలతో ఉత్తర కొరియా కవ్వింపు చర్యలను కొనసాగిస్తోంది. ఆదివారం ఉదయం మరోసారి తూర్పు తీరం దిశగా పలు క్రూజ్ క్షిపణులు ప్రయోగించినట్లు దక్షిణ కొరియా సైన్యం తెలిపింది.ఇవి తమ దేశంలోని ప్రధాన సైనిక స్థావరం మీదుగా వెళ్లినట్లు ఒక ప్రకటనలో వెల్లడించింది. దీనిని యూఎస్ నిఘా విభాగం కూడా ధ్రువీకరించింది. నిఘా వ్యవస్థను బలోపేతం చేసేందుకు, ఉత్తర కొరియా కదలికలు గమనించేలా తమ రక్షణ విభాగం అమెరికాతో కలిసి పనిచేస్తోందని సియోల్ ఒక ప్రకటనలో తెలిపింది. అయితే ప్యాంగ్‌యాంగ్ ఎన్ని క్షిపణులను ప్రయోగించిందనే సమాచారాన్ని మాత్రం వెల్లడించలేదు.వారం రోజుల వ్యవధిలో ఇది రెండో కవ్వింపు చర్య. గతవారం కిమ్ జోంగ్ ఉన్ ప్రభుత్వం 'పుల్వాసల్-3-31' అనే వ్యూహాత్మక క్రూజ్ క్షిపణిని పరీక్షించింది. దానికి అణ్వాయుధ సామర్థ్యం ఉందని ప్రకటించింది. తమ సరిహద్దుల్లో అమెరికా, దక్షిణ కొరియా గత వారం ఉమ్మడి సైనిక విన్యాసాలు నిర్వహించడాన్ని ప్యాంగాంగ్ ఖండించింది. వాటికి ప్రతి చర్యలు తీవ్రంగా ఉంటాయని హెచ్చరించినట్లు ఆదివారం ఉదయం ఆ దేశ మీడియా సంస్థ కేసీఎన్ఏ తెలిపింది. ఈ ప్రకటన వెలువడిన కొద్ది నిమిషాల్లోకే క్షిపణి ప్రయోగాలు జరిగినట్లు వెల్లడించింది.కొంత కాలంగా అమెరికా సహా దాని మిత్ర దేశాలతో ఉత్తర కొరియా ఘర్షణలకు దిగుతోంది. భవిష్యత్తులో ప్యాంగ్‌యాంగ్ మరిన్ని కవ్వింపు చర్యలకు పాల్పడే అవకాశం ఉందని నిపుణులు అభిప్రాయపడుతున్నారు. మరోవైపు పొరుగు దేశాలతో కిమ్ యుద్ధానికి సిద్ధమవుతున్నట్లు ఎలాంటి సంకేతాలు లేవని అమెరికా, దక్షిణ కొరియా చెబుతున్నాయి.

# కాంగ్రెస్ చేతికి ఖమ్మం డీసీసీబీ

- ఎలగొండకు ఛాన్స్.. నెగ్గిన అవిశ్వాసం
- కోర్టు ఆదేశాలతో రిజల్ట్ పెండింగ్



**ఖమ్మం ప్రతినిధి, జనవరి 28 (జనంసాక్షి):** అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ గులాబీ పార్టీ వాసన లేకుండా చేయాలని భావిస్తోంది. ఇప్పటికే అన్ని వైపుల నుంచి చుట్టు ముట్టిన కాంగ్రెస్ పార్టీ స్థానిక పదవులపై కన్నేసింది. కొందరు డైరెక్టర్లు గులాబీ పార్టీలో ఉన్నప్పటికి కాంగ్రెస్ పార్టీకి మద్దతు తెలిపే విధంగా పథకం రచిస్తుంది..బిఆర్ఎస్ ప్రభుత్వంలో నియామకం జరిగిన ఖమ్మం డిసిసిబి చైర్మన్ పదవి నుంచి గద్దె దించాలని కాంగ్రెస్ పార్టీ భీష్మించుకొని కూర్చుంది.

ఖమ్మం జిల్లాలో గులాబీ పార్టీ ఓటమి పాలై కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత బిఆర్ఎస్ ప్రభుత్వంలో నియామితులైన వారిని గద్దె దించడం కోసం అన్ని రకాలుగా ప్రయత్నాలు చేస్తుంది. ఖమ్మంలో డిసిసిబి చైర్మన్ పదవి నుంచి బిఆర్ఎస్ పార్టీని దించాలనే ఉద్దేశ్యంతో కాంగ్రెస్ పార్టీ ముందడుగు వేస్తుంది. కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్న నేపథ్యంలో అవిశ్వాస తీర్మానం ప్రవేశ పెట్టి .. అందులో నెగ్గిగ్రౌండ్ క్లియర్ చేసుకుంది. దాంతో డిసిసిబి చైర్మన్ కూరాకుల నాగభూషయ్యకు పదవి గండం ఏర్పడింది. కేంద్ర సహకార బ్యాంకును కైవసం చేసుకునేందుకు కాంగ్రెస్ ఎత్తు వేసింది. ఈ మేరకు డీసీసీబీ చైర్మన్ కూరాకుల నాగభూషణం ప్రాతినిధ్యం వహిస్తున్న వి.వెంకటాయపాలెం సొసైటీని కూల్చేందుకు కాంగ్రెస్ పెద్దలు పావులు కదిపారు. పీఏసీఎస్‌లో మొత్తం 13 మంది సభ్యులు ఉండగా అందులో 11 మంది తిరుగుబాటు స్వరం వినిపించారు. ఈ మేరకు డీసీవోను కలిసిన 11 మంది సభ్యులు వివిపాలెం సొసైటీ చైర్మన్‌పై అవిశ్వాసం పెడుతున్నట్లు లెటర్ అందజేశారు. సాధారణంగా జిల్లా కో–ఆపరేటివ్ బ్యాంకు చైర్మన్ పై అవిశ్వాస తీర్మానం ప్రవేశ పెట్టాలంటే కేంద్ర సహకార బ్యాంకులోని ప్రధాన డైరెక్టర్లు అవిశ్వాస తీర్మానం ప్రవేశ పెట్టాల్సి ఉంటుంది.దానికి ఇంత ప్రయాస అవసరం లేదని భావించిన కాంగ్రెస్ పార్టీ నేతలు తెలివిగా చైర్మన్ ప్రాతినిధ్యం వహిస్తున్న కో–ఆపరేటివ్ సొసైటీ లో అవిశ్వాసానికి పథకం వేశారు. చైర్మన్ కూరాకుల నాగభూషయ్య ఖమ్మం జిల్లా రఘునాథపాలెం మండలంలోని వి వెంకటయపాలెం గ్రామ సొసైటీ నుంచి ఏకగ్రీవంగా ఎంపికయ్యారు.ఆ తర్వాత నాటి మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ ఆయనను జిల్లా కో–ఆపరేటివ్ బ్యాంకు చైర్మన్ గా నియమించారు. కాగా జిల్లా కో ఆపరేటివ్ బ్యాంకు పాలకవర్గం పదవీకాలం ఇంకా రెండు సంవత్సరాల పాటు ఉన్నప్పటికీ రాష్ట్రంలో అధికార మార్పిడి నేపథ్యంలో డిసిసిబి పాలకవర్గంలో అవిశ్వాసం ప్రవేశపెట్టి పాలకవర్గాన్ని రద్దు చేయించే దిశగా కాంగ్రెస్ పార్టీ పావులు కదిపింది.

అందులో భాగంగానే రఘునాథపాలెం సొసైటీ డైరెక్టర్లను 11 మందిని క్యాంపునకు తరలించారు. అవిశ్వాస తీర్మానం ఏర్పాటు చేసారు. రాష్ట్ర మంత్రివర్గంలో అత్యంత కీలక పదవులు ఖమ్మం జిల్లాకు దక్కడంతో క్యాబినెట్ లో జిల్లా మంత్రులకు అత్యంత ప్రాధాన్యత ఏర్పడింది. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కతో పాటు రెవెన్యూ, గృహనిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సైతం ఖమ్మం జిల్లాకు చెందినవారే కావడంతో నామినేటెడ్ పదవులను తమ అనుయాయులకు ఇప్పించుకునే ప్రయత్నాలు ముమ్మరంగా సాగుతున్నట్లు కనిపిస్తోంది. తాజాగా డీసీసీబీ పాలక వర్గాన్ని కైవసం చేసుకోవడం కూడా ఇందులో భాగంగానే కనిపిస్తోంది. జిల్లా కేంద్ర సహకార బ్యాంకు(డీసీసీబీ) చైర్మన్ కూరాకుల నాగభూషణం పదవి పోయింది? ఆయన చైర్మన్‌గా ఎన్నికైన రఘునాథపాలెం మండలం వీవీ పాలెం పీఏసీఎస్ డైరెక్టర్లు అవిశ్వాస తీర్మాన నోటీసు ఇచ్చిన డీసీఓకు ఇప్పటి కాంగ్రెస్ పార్టీ నెగ్గిన కాని నాగభూషణం కోర్టు మెట్లక్కడం వల్ల తీర్పును రిజర్వ్‌లో ఉంచారు. మెజార్టీ డైరెక్టర్లు అవిశ్వాసం కోరిన నేపథ్యాన నిబంధనల మేరకు అధికారులు 15 రోజుల్లోగా సమావేశం నిర్వహించాల్సి ఉంటుంది. ఆ సమావేశంలో అవిశ్వాస తీర్మానం నెగ్గడంతో కూరాకుల పీఏసీఎస్ చైర్మన్‌తోపాటు డీసీసీబీ చైర్మన్ పదవినీ కోల్పోనున్నారు. ఇటీవల అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ అధికారం కోల్పోగా కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసింది. బీఆర్ఎస్ అధికారంలో ఉన్న సమయాన 2020 ఫిబ్రవరి 15న జరిగిన సహకార సంఘం ఎన్నికల్లో వీవీ పాలెం సొసైటీ చైర్మన్‌గా నాగభూషణం ఎన్నికయ్యారు. డీసీసీబీ ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం, మహబూబాబాద్, ములుగు జిల్లాల్లో విస్తరించి ఉండగా, వంద మంది పీఏసీఎస్ చైర్మన్లు డీసీసీబీ పాలకవర్గాన్ని ఎన్నుకున్నారు. ఈ పాలకవర్గానికి మరో 13 నెలల సమయం ఉండగా.. చైర్మన్‌పై అవిశ్వాస తీర్మానానికి మార్గం సుగమం చేసారు. రఘునాథపాలెం మండలం వీవీ పాలెం సొసైటీ చైర్మన్ పదవిని నాగభూషణం కోల్పోతే డీసీసీబీ చైర్మన్ పదవి నుంచి తొలగిస్తారు. అనంతరం వైస్ చైర్మన్‌కు తాత్కాలికంగా బాధ్యతలు అప్పగించి నిర్ణీత వ్యవధిలో నూతన చైర్మన్‌ను ఎన్నుకోవాల్సి ఉంటుంది. కాగా, ప్రస్తుత వైస్ చైర్మన్ దొండపాటి వెంకటేశ్వరరావు బీఆర్ఎస్ పార్టీలోనే కొనసాగుతున్నారు. డీసీసీబీ చైర్మన్ పదవి దక్కించుకునేందుకు పలు వురు తెరచాటున యత్నాలు చేస్తున్నట్లు సమాచారం.

మారిన రాజకీయ పరిణామాల నేపథ్యాన పాలకవర్గంలో మార్పులు చోటుచేసుకునే అవకాశముంది. డీసీసీబీకి 20 మంది డైరెక్టర్లు ఉండగా వీరిలో పీఏసీఎస్‌ల చైర్మన్లు 16 మంది, వ్యవసాయేతర సంఘాలకు చెందిన నలుగురు డైరెక్టర్లుగా ఉన్నారు. అయితే ఇందులో ఒక ఎస్టీ డైరెక్టర్ పదవి ఖాళీగా ఉండగా, ఇటీవలే ముదిగొండ సొసైటీకి చెందిన డైరెక్టర్ వేముల శ్రీనివాస్ కన్నుమూశారు. దీంతో మిగిలిన డైరెక్టర్లలో ఒకరిని చైర్మన్‌గా ఎన్నుకునే అవకాశముంది. ఇందులో బీఆర్ఎస్, కాంగ్రెస్ నేతలే కాక జనసేన, సీపీఎం వారూ ఉన్నారు. ప్రస్తుతానికి బీఆర్ఎస్‌కే బలం ఉన్నా.. పరిస్థితులు కాంగ్రెస్ కు అనుకూలంగా మారే అవకాశం ఉంది. ముదిగొండ సొసైటీ చైర్మన్ యలగొండ స్వామికి పదవి దక్కే అవకాశముందనే చర్చ జరుగుతోంది. మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కు ప్రధాన అనుచరుడిగా ఉన్న యలగొండ స్వామి బిసి వర్గానికి చెందిన వ్యక్తి అవ్వడం కూడా ఒక కారణంగా తెలుస్తోంది. కూరాకుల నాగభూషణం బిసి వర్గానికి చెందిన వ్యక్తి కావడంతో అతన్ని పదవి నుంచి దించితే మళ్లీ బీసీ సామాజిక వర్గానికి వ్యక్తినే నియమించాలనే ప్రామాణికం ఉంటే యలగొండ స్వామికి పదవి దక్కే అవకాశం దాదాపుగా ఖరారైనట్లు తెలుస్తోంది. యలగొండ స్వామికి పదవి దాదాపు ఖరారైనట్లు సమాచారం.

## ప్రభుత్వ వసతి గృహాల్లో సౌకర్యాలు కల్పించాలి

- తెలంగాణ బహుజన సమైక్య రాష్ట్ర అధ్యక్షులు చంటి ముదిరాజ్



**హైదరాబాద్, జనవరి 28 (జనంసాక్షి) :** ప్రభుత్వ వసతి గృహాల్లో విద్యార్థులకు సరైన సౌకర్యాలు లేక అరకొర వసతులతోనే నెట్టుకొస్తున్నారు. సరైన సౌకర్యాలు కల్పించాలని తెలంగాణ బహుజన సమైక్య రాష్ట్ర అధ్యక్షులు చంటి ముదిరాజ్ డిమాండ్ చేశారు. ఈ మేరకు విద్యార్థుల సమస్యలపై ఆదివారం పత్రిక ప్రకటన ద్వారా తెలిపారు. పేద విద్యార్థులకు మౌలిక వసతులతోపాటు విద్యలో మెలకువలు పాటించి, ఉన్నతంగా రాణించాలనే ఉద్దేశంతో ప్రారంభించిన వసతి గృహాలు నిర్లక్ష్యానికి కేరాఫ్ అడ్రస్సులుగా మారాయన్నారు. వసతి గృహాల్లో విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందడం లేదన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మరియు మైనారిటీ విద్యార్థులు సన్నబియ్యం లేక దుప్పట్లో టైం కు అందక ఎన్నో సదుపాయాలు లేక ఇబ్బంది పడుతున్నారు. వీటి నిర్వహణపై అధికారులు పర్యవేక్షణ కొరబడిందని తెలిపారు. ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చింది కావున బీసీ,ఎస్సీ,ఎస్టీ మరియు మైనారిటీ విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని అన్నారు. తక్షణమే ప్రభుత్వ వసతి గృహాల్లో తాగునీటి సమస్య తీర్చాలని ప్రభుత్వాన్ని కోరారు.



## రాజ్యాధికారం కోసం పోరాడాలి

- బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్

**గద్వాల, జనవరి 28 (జనంసాక్షి) :** రాజ్యాధికారమే అంతిమ లక్ష్యంగా బహుజనులు రాజకీయ పోరాటానికి సిద్ధం కావాలని బహుజన్ సమాజ్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు డా.ఆర్.ఎస్.ప్రవీణ్ కుమార్ పిలుపునిచ్చారు. జోగులాంబ గద్వాల జిల్లా ఇటిక్యాల మండలం సాతర్లలో భారత రాజ్యాంగ నిర్మాత డా.బి.ఆర్.అంబేద్కర్ విగ్రహాన్ని ఆదివారం ఆవిష్కరించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో బహుజన మహనీయుల విగ్రహాలతో పాటు, బహుజనవాదం బలమైన శక్తిగా మారి,రాజకీయ ఉద్యమంగా మారితేనే బహుజనులకు రాజ్యాధికారం దక్కుతుందని అన్నారు. రాజ్యాధికారంతోనే బహుజనులు తలరాతలు మారతాయన్న ఆయన ఆ దిశగా రాజకీయంగా పోరాటాన్ని ఉధృతం చేయాలన్నారు. రాజ్యాంగంలో కుల,మతాలకు అతీతంగా డా.బి.ఆర్.అంబేద్కర్ కల్పించిన ఓటు హక్కును బీరు, బిర్యానీ,డబ్బులకు అమ్ముకోవద్దని కోరారు.బీసీ,ఎస్సీ,ఎస్టీ వర్గాల ప్రజలు రాయితీలు,సంక్షేమ పథకాలకు రాజీపడి, ఆధిపత్య పార్టీలకు ఓట్లు వేయకుండా పేద వర్గాల సంక్షేమం కోసం పోరాడుతున్న బీఎస్పీకి ఓట్లు వేయాలన్నారు. సామాజిక న్యాయమే లక్ష్యంగా బీసీ,ఎస్సీ, ఎస్టీ,మైనార్టీ, అగ్రకుల పేదల అభివృద్ధి కోసం బీఎస్పీ నిరంతరం పోరాడుతుందన్నారు.

# దామాషా ప్రకారం రిజర్వేషన్లు ఉండాలి

- కేంద్రంలో బీసీలకు ప్రత్యే మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేయాలి
- బీసీల కులగణనను వెంటనే చేపట్టాలి
- అధికారంలో ఉన్నప్పుడు ఓబీసీలకు కాంగ్రెస్ ఎందుకు న్యాయం చేయలేదు
- కేసీఆర్ ఉద్యమాలు అందరికీ స్పూర్తిదాయకం
- మధ్య ప్రదేశ్ లో పీడిత్ అధికార్ యాత్రను ప్రారంభించిన బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత
- దతియా జిల్లా కేంద్రంలో ఎమ్మెల్సీ కవితకు ఘన స్వాగతం పలికిన ఓబీసీ నేతలు, కార్యర్తలు



**దతియ (మధ్య ప్రదేశ్), జనవరి 28 (జనంసాక్షి) :** దామాషా ప్రకారం రిజర్వేషన్లు ఉండాలని ఎమ్మెల్సీ కవిత అన్నారు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం బీఆర్ఎస్ పార్టీ అధినేత కేసీఆర్ చేసిన ఉద్యమాలు అందరికీ స్పూర్తిదాయకమని, కేసీఆర్ స్పూర్తితో ఓబీసీ హక్కుల సాధన ఉద్యమం సాగాలని స్పష్టం చేశారు. కేసీఆర్ లా పట్టదలతో, కార్యదీక్షతో చేసే ప్రతి ఉద్యమం ఫలితాన్ని ఇస్తుందని తెలిపారు. కేసీఆర్ ని ఆదర్శంగా తీసుకొని ఓబీసీ హక్కుల కోసం మధ్య ప్రదేశ్ లో పోరాటాన్ని మొదలుపెట్టడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. దామాషా ప్రకారం రిజర్వేషన్లు ఉండాలని అభిప్రాయపడ్డారు. బీసీ కులగణన చేపట్టాలని, చట్టసభల్లో మహిళా రిజర్వేషన్లలో ఓబీసీ మహిళలకు కోటా కల్పించాలని డిమాండ్ చేశారు. మహిళా రిజర్వేషన్ చట్టం పోస్ట్ డేటెడ్ చెక్కు వంటిదని విమర్శించారు. కేంద్రంలో ఓబీసీల కోసం ప్రత్యేక మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. మధ్య ప్రదేశ్ లోని దతియా జిల్లా కేంద్రం నుంచి ఓబీసీ హక్కుల ఫ్రంట్ వ్యవస్థాపకుడు దామోదర్ సింగ్ యాదవ్ తలపెట్టిన "పీడిత్ అధికార్ యాత్ర" ప్రారంభోత్సవ కార్యక్రమానికి ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ముఖ్య అతిథిగా హాజరయ్యారు. దతియలో ఓబీసీ ఫ్రంట్ నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు ఎమ్మెల్సీ కవితకు ఘనస్వాగతం పలికారు. యాత్రను ప్రారంభించిన అనంతరం ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత మాట్లాడుతూ.... తెలంగాణ కోసం ఉద్యమిస్తున్న సమయంలో కేసీఆర్ ఎప్పుడూ ధైర్యం కోల్పోలేదని, ఎన్ని ఒడిదిడుకులు ఎదురైనా లక్ష్య సాధన కోసం పనిచేసి తెలంగాణ సాధించారని వివరించారు.

దేశానికి స్వతంత్రం వచ్చి 75 ఏళ్లు గడుస్తున్నా ఇంకా ఓబీసీ హక్కుల కోసం పోరాడాల్సిన పరిస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేశారు. దామాషా ప్రకారం రిజర్వేషన్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. కానీ ప్రభుత్వాలు ఆ దిశగా చర్యలు తీసుకోవడం లేదని, ఓబీసీలు ఐక్యంగా లేరని అన్నారు. ప్రభుత్వాలు ఆ డిమాండ్ ను పెడచెవిన పెడుతున్నాయని, కాబట్టి ఓబీసీలకు ఐక్యం చేయడానికి దామోదర్ యాదవ్ ముందడుగు వేయడం ప్రశంసనీయమని స్పష్టం చేశారు. ఓబీసీలకు, మహిళలకు, ఇతర అణగారిన వర్గాలకు రాజకీయ, విద్యా, ఉద్యోగ రంగాల్లో తగిన వాటా లేకపోవడం ఆందోళనకరమని అన్నారు. ఉద్యమిస్తే తప్పకుండా అధికారంలోకి వస్తారన్న విశ్వాసం ఉందని స్పష్టం చేశారు. ఇది దామోదర్ సింగ్ యాదవ్ ఉద్యమం కాదని, ఇది ప్రజల కోసం, వెనుకబడిన వర్గాల కోసం ఆయన చేస్తున్న ఉద్యమమని అన్నారు. చిన్న ఆరంభమని అనుకోవద్దని, నదులు కూడా చిన్నగా మొదలవుతాయని, కానీ అవి విశ్వరూపం చూపిస్తే ఎవరూ ఎదురు నిలబడలేరని స్పష్టం చేశారు. దామోదర్ యాదవ్ ఉద్యమం ఆరంభం మాత్రమేనని, దేశవ్యాప్తంగా అది విస్తరిస్తుందని ధీమా వ్యక్తం చేశారు. యువకులు, మహిళలకు ప్రధాన స్రవంతిలోకి వచ్చి ఉద్యమాల్లో భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు.

మధ్య ప్రదేశ్ రాష్ట్రానికి మొదటిసారి రావడం సంతోషంగా ఉందని తెలిపారు. ఆ రాష్ట్రానికి చెందిన ఝూన్సీ రాణి, అవంతిబాయి వంటి పోరాటయోధులు ప్రతి ఒక్కరికి స్పూర్తిదాయకమని అన్నారు. ఇదే రాష్ట్రానికి చెందిన ఓబీసీ మహిళా ఉమా భారతి రాష్ట్ర ముఖ్యమంత్రిగా పనిచేయడమే కాకుండా జాతీయ స్థాయిలో కీలక నాయకురాలిగా ఎదిగారని ప్రస్తావించారు.

### కేసీఆర్ స్పూర్తితో ఓబీసీ హక్కుల ఉద్యమం: దామోదర్ యాదవ్

ప్రత్యేక రాష్ట్రం కోసం ఉద్యమించి తెలంగాణను సాధించిన బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ స్పూర్తితో ఓబీసీ హక్కులు సాధించడానికి ఉద్యమాన్ని మొదలుపెట్టాలని ఓబీసీ ఫ్రంట్ వ్యవస్థాపకుడు దామోదర్ యాదవ్ తెలియజేశారు. సంకల్పంతో పనిచేస్తే ఏదైనా సాధించవచ్చునడానికి కేసీఆర్ ఉదాహరణ అని చెప్పారు. దేశంలో ప్రత్యేక రాష్ట్రాల కోసం సుదీర్ఘంగా అనేక ఉద్యమాలు జరిగినా సాధించని ఫలితాన్ని బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ స్వల్పకాలంలోనే సాధించారని అన్నారు. తెలంగాణ రాష్ట్రాన్ని సాధించడమే కాకుండా అధికారంలో ఉన్న పదేళ్ల పాటు రాష్ట్రాన్ని ప్రగతి పథంలో నడిపించారని పేర్కొన్నారు. ముఖ్యంగా దేశంలో ఎక్కడా చేపట్టనన్ని కార్యక్రమాలు రైతుల కోసం కేసీఆర్ చేపట్టారని వివరించారు. బీసీల సంక్షేమానికి ఎనలేని కృషి చేశారని వివరించారు.

# మాస్కోలో డాక్టర్ చదువు.. మాతృదేశంలో సేవ

- ఉచిత వైద్యం అందిస్తున్న డాక్టర్ సజ్జాద్ జహీర్
- 27 సంవత్సరాల క్రితం గ్రామాన్ని దత్తత తీసుకుని వైద్యసేవలు






**దేవరకొండ, జనవరి 27 (జనం సాక్షి) :** మనిషికి ఆయువు పోసేది భగవంతుడు అనేది ఒక నమ్మకం, ఆ నమ్మకానికి రూపమిచ్చిందే వైద్యుడు. అటువంటి వైద్యుడే దేవరకొండ పట్టణంలోని డాక్టర్ సజ్జాద్ జహీర్. దేవరకొండ పట్టణ మరియు పరిసర ప్రాంత ప్రజలకు డాక్టర్ సజ్జాద్ జహీర్ పరిచయం లేని పేరు అని చెప్పవచ్చు.ఎంకే మోహినుద్దీన్ జహీరన్నిసా బేగం నల్గొవ కుమారుడే ఈ డాక్టర్. 1969 లో రష్యా దేశంలోని మాస్కోలో డాక్టర్ చదువులు చదివి పట్టా పొంది మాతృదేశానికి సేవ చేయాలనే సంకల్పంతో నల్లగొండ జిల్లా దేవరకొండ పట్టణానికి వచ్చారు. 1997 వ సంవత్సరంలో ఇండియన్ మెడికల్ అసోసియేషన్ అధ్యక్షుడిగా సేవలు అందించారు.ఆ సమయంలో తెల్దావర్ పల్లి గ్రామంలో ప్రమాదవశాత్తు ఊరు ఊరంతా పెద్ద మంటలతో తగలబడిన సంఘటన అతనికి ప్రభావితం చేశాయి.ఆ సంఘటన చూసిన మరుక్షణం నుండే తెల్దావర్ పల్లి గ్రామాన్ని దత్తత తీసుకొని నేటి వరకు 27 సంవత్సరాలుగా పాత తెల్దావర్ పల్లి, కొత్త తెల్దావర్ పల్లి, మోత్యా తండా,బొల్లారం గ్రామ ప్రజలందరికీ ఎటువంటి ఫీజు లేకుండా ఉచితంగా వైద్య సేవలు అందిస్తూ వస్తున్నారు.

సామాజిక సేవ చేయాలనే తపనతో తన దగ్గర వచ్చే పేషంట్లలో వికలాంగులు, వితంతువులు, టీవీ రోగస్తుల వద్ద ఎటువంటి ఫీజు వసూలు చేయకుండా నేటివరకు ఉచిత వైద్యం అందిస్తూ వైద్య వృత్తికి ఆదర్శంగా నిలుస్తున్నారు. వెనుకబడిన దేవరకొండ గిరిజన ప్రాంత ప్రజానీకానికి తమ అమూల్యమైన సేవలు అందిస్తూ,ప్రజాభిమామే ఆస్తిగా, పవిత్రమైన వైద్య వృత్తినే దైవంగా భావించి వైద్య వృత్తికే వన్నెతెస్తున్నారు. నేటి తరణంలో ఆసుపత్రికి వెళ్తే వేలకు వేలు బిల్లులు అయ్యే ఈ రోజుల్లో కూడా ఉచిత వైద్య సేవలు అందించటం అయన గొప్పతనం అని రోగులు అంటున్నారు. వైద్యంతో పాటు జీవితానికి ఉపయోగపడే సలహాలు, సూచనలు ఇస్తూ రోగులకు ధైర్యాన్ని చెబుతూ రోగాన్ని మర్చిపోయేలా చేస్తారని అన్నారు. స్వచ్ఛంద సంస్థలు ఇటువంటి డాక్టర్లను గుర్తించి ప్రోత్సహిస్తే మరింత ఎక్కువ మందికి ఉచిత వైద్య సేవలు దక్కే అవకాశం ఉంటుందని స్థానికులు అంటున్నారు. డాక్టర్ సజ్జాద్ జహీర్ కు ఆదర్శంగా తీసుకొని మిగతా డాక్టర్లందరూ ముందుకు రావాలని ప్రజలు కోరుతున్నారు.

### వైద్య వృత్తికి న్యాయం చేయాలనే.. : డాక్టర్ సజాద్ జహీర్



ఈ సందర్భంగా డాక్టర్ సజాద్ జహీర్ మాట్లాడుతూ ఎన్నో ఆర్థిక అసమానతలు, సమాజ స్థితిగతుల మధ్య ఈ భూమి మీద ప్రతి ఒక్కరు ఏదో ఒక వృత్తిలో భాగస్వాములే.మరియు అన్ని వృత్తుల వారిలో అంతర్లీనంగా ప్రవహించే ఆరోగ్యం అనే మహాభాగ్యాన్ని అందించగల సమర్థవంతుడు వైద్యుడు అని అన్నారు. వైద్య వృత్తికి తను న్యాయం చేయాలనే దృఢ సంకల్పంతోనే సామాజిక కార్యక్రమాల్లో ముందు ఉంటానని అన్నారు.

## జలాశయాల్లో సోలార్ విద్యుదుత్పత్తి కేంద్రాల ఆలోచనను విరమించుకోవాలి

- మత్స్యకారుల భవిష్యత్తుపై మరణ శాసనమది!
- తెలంగాణ ఫిషరీస్ సొసైటీ వ్యవస్థాపక అధ్యక్షులు పిట్టల రవీందర్




**పెద్దపల్లి/గోదావరిఖని, జనవరి 28 (జనంసాక్షి) :** రాష్ట్రంలోని జలాశయాలన్నింటిలో సౌరశక్తి ఆధారంగా నీటిపై తెలియాడే సోలార్ విద్యుత్ ఉత్పత్తి కేంద్రాల ఏర్పాటు ప్రతిపాదనలను విరమించుకోవాలని తెలంగాణ ఫిషరీస్ సొసైటీ వ్యవస్థాపక అధ్యక్షులు, తెలంగాణ ఫిషరీస్ ఫెడరేషన్ మాజీ చైర్మన్ పిట్టల రవీందర్ అభ్యంతరం వ్యక్తం చేశారు. ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క ఇటీవల "పునరుత్పాదక ఇంధన అభివృద్ధి సంస్థ" (రెడ్ కో) కార్యకలాపాలపై హైదరాబాదులో నిర్వహించిన సమీక్ష సమావేశం సందర్భంగా రాష్ట్రంలోని అన్ని జలాశయాలలో నీటిపై తేలియాడే సోలార్ విద్యుత్ ఉత్పత్తి కేంద్రాల ఏర్పాటుకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించడాన్ని "తెలంగాణ ఫిషరీస్ సొసైటీ" తీవ్రంగా వ్యతిరేకిస్తున్నదని అన్నారు.తెలంగాణలోని వివిధ జలాశయాలకు చెందిన మత్స్యకార ప్రతినిధులు, తెలంగాణ ఫిషరీస్ సొసైటీ నాయకుల తో కూడిన ప్రతినిధుల బృందం ఆదివారం ఎన్టీపీసీ రిజర్వాయర్లో ఏర్పాటుచేసిన ఫ్లోటింగ్ సోలార్ విద్యుత్తు ఉత్పత్తి కేంద్రాన్ని సందర్శించిన అనంతరం పెద్దపెల్లి జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. ఈ సందర్భంగా పిట్టల రవీందర్ మాట్లాడుతూ గతంలో కూడా అప్పటి రాష్ట్ర ప్రభుత్వం కొన్ని ఎంపిక చేసిన జలాశయాలలో నీటిపై తేలియాడే సోలార్ విద్యుత్తు ఉత్పత్తి కేంద్రాలను నెలకొల్పాలని ప్రతిపాదించిందని అయితే అందువల్ల ఉత్పన్నమయ్యే సామాజిక మరియు పర్యావరణ సంబంధమైన సమస్యలపై తెలంగాణ ఫిషరీస్ సొసైటీ వ్యక్తం చేసిన అభిప్రాయాలను మన్నించిన అప్పటి రాష్ట్ర ప్రభుత్వం సదరు ప్రతిపాదనలను పక్కకు పెట్టిందని గుర్తుకు చేశారు. ప్రకృతిలో అందుబాటులో ఉన్న పునరుత్పాదక ఇంధన వనరులను మానవ సంక్షేమానికి వినియోగించుకునే విషయంలో తెలంగాణ ఫిషరీస్ సొసైటీకి ఎలాంటి అభ్యంతరాలు లేనప్పటికీ రిజర్వాయర్లలో సౌర విద్యుత్తు ఉత్పత్తి కేంద్రాలను ఏర్పాటు చేయడం వల్ల మత్స్యకారుల జీవనోపాధికి తీవ్రమైన ఆటంకాలు తలెత్తే ప్రమాదముందన్నారు. రాష్ట్రంలోని సుమారు 159 రిజర్వాయర్లలో సుమారు నాలుగు లక్షల మంది మత్స్యకారులు తమ జీవనోపాధిని పొందుతున్నారని, ఈ రిజర్వాయర్లలో ఫ్లోటింగ్ సోలార్ విద్యుత్ ఉత్పత్తి కేంద్రాలు ఏర్పాటు చేయడం వల్ల ఈ మత్స్యకారుల చేపల వేటకు తీవ్రమైన ఆటంకాలు తలెత్తుతాయని తెలిపారు. ఆయనతోపాటు కరీంనగర్ జిల్లా అధ్యక్షులు మాల కనకయ్య ముదిరాజ్, పెద్దపెల్లి జిల్లా అధ్యక్షులు పిల్లి చంద్రశేఖర్ ముదిరాజ్, జిల్లా మహిళా విభాగం కన్వీనర్ వేల్పుల సరోజన, మల్లన్న సాగర్ రిజర్వాయర్ ప్రతినిధులు తదితరులు ఉన్నారు.

జనంసాక్షి
www.janamsakshi.org
సోమవారం
29 జనవరి 2024

# తెలంగాణలో 'ఆదిలాబాద్' హాట్‌సీట్.!

*ఒకరు డాక్టరు.. ఇంకొకరు ఐఆర్ఎస్ ఆఫీసరు.. మరొకరు రియల్ ఎస్టేట్ బిజినెస్ చేసే రియల్టరు.. పలు చిత్రాల్లో కీలకపాత్ర పోషించిన నటుడు ఇంకొకరు.. వీరంతా తమతమ వృత్తులను పక్కనపెట్టి 'పొలిటికల్ ఎంట్రీ' ఇచ్చేందుకు రెడీ అవుతున్నారు. టికెట్ ఇస్తే.. ఒకరిమీద మరొకరు పోటీ చేసేందుకు 'సై' అంటున్నారు. అంతేకాకుండా ఎలాంటి రాజకీయ అనుభవం లేని 'పొలిటికల్ ఫ్రెషర్స్' తాము కూడా రేసులో ఉన్నామంటూ సంకేతాలిస్తున్నారు. వీరి హడావుడిలో సిట్టింగులు, సీనియర్లు కనిపించకుండాపోతున్నారు. దీంతో జాతీయ పార్టీలు కూడా కొత్త వారికే చాన్స్ ఇవ్వాలని భావిస్తున్నట్లు ప్రచారం జరుగుతున్నది. విజయావకాశాలపై సెగ్మెంట్లలో సర్వే నిర్వహించేందుకు సిద్ధమవుతున్నట్లు తెలుస్తున్నది. దీంతో కేంద్ర, రాష్ట్రాల ఇంటెలిజెన్స్ వర్గాలు కూడా వీరి కదలికలపై నిఘా పెట్టినట్లు సమాచారం.*





ఎస్టీ రిజర్వ్‌డ్ అయిన ఆదిలాబాద్ లోక్ సభ నియోజకవర్గం బీజేపీకి హాట్ సీట్.. అసెంబ్లీ ఎన్నికల్లో రాష్ట్ర వ్యాప్తంగా బీజేపీ ఎనిమిది స్థానాలు గెలుచుకోగా.. ఈ పార్లమెంట్ పరిధిలోనివే నాలుగు కావడం గమనార్హం. మొత్తం ఏడు స్థానాల్లో ఆదిలాబాద్, ముధోల్, నిర్మల్, సిర్పూర్ స్థానాలను బీజేపీ కైవసం చేసుకున్నది. దీంతో ఇక్కడి నుంచి బీజేపీ టికెట్ సంపాదిస్తే విన్ అవడం ఈజీ అనే ప్రచారం జరుగుతున్నది. దీంతో పొలిటికల్ ఎంట్రీ కోసం ఇదే సరైన పార్టీ అని కొత్త వారు టికెట్ కోసం ట్రై చేస్తున్నారు. ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలోని రిమ్స్ లో అసోసియేట్ ప్రొఫెసర్ గా ఉన్న గోండు సామాజిక వర్గానికి చెందిన డాక్టర్ సుమలత టికెట్ కోసం తీవ్రంగా ప్రయత్నిస్తున్నారు. కొంతకాలం క్రితం కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా ను కలిసి టికెట్ కేటాయింపుపై చర్చించినట్లు తెలిసింది. సంఘ్ పరివార్ కు ఆమె సన్నిహితురాలని పేరుంది. అంతేకాకుండా వనవాసి కల్యాణపరిషత్, ప్రజ్ఞాభారతి లాంటి సంఘాల్లోనూ పని చేసిన అనుభవమున్నది. ఆమె తాతయ్య మర్సుకోల కాశీరాం గతంలో బోథ్ ఎమ్మెల్యేగా వ్యవహరించారు. ఆయన వారసత్వాన్ని కొనసాగించేందుకు ఆదిలాబాద్ పార్లమెంట్ బరిలో నిలవాలని భావిస్తున్నారు. సినీ నటుడు అభినవ్ సర్దార్ పేరుతో ఆదిలాబాద్ పార్లమెంట్ పరిధిలోని పట్టణాల్లో ఫ్లెక్సీలు దర్శనమిస్తున్నాయి. అంతేకాకుండా నియోజకవర్గంలో జరుగుతున్న పలు బీజేపీ, సామాజిక సేవా కార్యక్రమాల్లో ఆయన పాల్గొంటున్నారు. అభినవ్ సర్దార్ ఓటీటీలో ప్రాచుర్యం పొందిన రామ్ అసుర్, ప్లాన్-బీ, మ్యాగ్నెట్, మిస్టేక్ వంటి సినిమాల్లో నటించారు. తులసి, అతిథి, మున్నా వంటి సినిమాల్లోనూ ప్రధానపాత్రలు పోషించారు. హైదరాబాద్ లో స్థిరపడ్డ ఆయన ఇటీవల కిషన్ రెడ్డి సమక్షంలో బీజేపీలో చేరారు. తనకున్న పరిచయాల ద్వారా ఆదిలాబాద్ పార్లమెంట్ టికెట్ సాధించేందుకు ప్రయత్నిస్తున్నారు. ఆదివాసీ శ్రీలేఖ పేరుతో ఆదిలాబాద్ కొత్త మహిళా నాయకురాలు తెరపైకి వచ్చారు. ఆదిలాబాద్ అసెంబ్లీ నుంచి పాయల్ శంకర్ విజయం సాధించాక పెద్ద ఎత్తున ఫ్లెక్సీలు ఏర్పాటు చేసిన ఆమె.. ఇటీవల ర్యాలీ నిర్వహించి బీజేపీలో చేరారు. ఎంపీ సోయం బాపురావుతో విభేదాల నేపథ్యంలో పాయల్ శంకరే శ్రీలేఖను తెరపైకి తీసుకొచ్చారని రాజకీయ వర్గాల్లో చర్చ జరుగుతున్నది.

### కాంగ్రెస్ లోనూ 'ఫుల్ డిమాండ్'

పార్లమెంట్ పరిధిలోని ఏడు అసెంబ్లీ సెగ్మెంట్లలో కేవలం ఒక్క ఖానాపూర్ లోనే కాంగ్రెస్ విజయంసాధించింది. అయితే ఆ పార్టీ రాష్ట్రంలో అధికారంలోకి రావడంతో 'హస్తం' టికెట్టుకూ ఫుల్ డిమాండ్ ఏర్పడింది. పార్లమెంట్ నియోజకవర్గవ్యాప్తంగా ప్రభావం చూపే ఎస్టీ నాయకులు లేకపోవడంతో పార్టీ కొత్త నాయకత్వంపై మొగ్గు చూపుతున్నది. ఇప్పటికే పార్లమెంట్ ఇన్ చార్జిగా ఉన్న మంత్రి సీతక్క ఈ విషయాన్ని స్పష్టం చేశారు. ఇండియన్ రెవెన్యూ సర్వీసెస్ ఆఫీసర్ ప్రకాశ్ రాథోడ్ కాంగ్రెస్ నుంచి పార్లమెంట్ బరిలో ఉండాలని భావిస్తున్నారు. ఇప్పటికే తన ఆసక్తిని పార్టీకి తెలియజేయగా.. నిర్మల్ లోని ఆయన నివాసానికి మంత్రి సీతక్క, కాంగ్రెస్ ఆదిలాబాద్ నియోజకవర్గ ఇన్ చార్జి కంది శ్రీనివాస్ రెడ్డి వెళ్లి చర్చలు జరిపారు. కాగా, ఆయన ఇప్పటికే వీఆర్ఎస్ కోసం అప్లయ్ చేసుకోగా, త్వరలో ఆమోదముద్ర పడనున్నట్లు తెలిసింది. సేవాలాల్ సేన రాష్ట్ర అధ్యక్షుడు, రియల్ ఎస్టేట్ వ్యాపారి సభావత్ శ్రీనివాస్ నాయక్ కాంగ్రెస్ తరపు నుంచి పోటీ చేసేందుకు ఆసక్తి కనబరుస్తున్నారు. కళాశాల స్థాయి నుంచి విద్యార్థి రాజకీయాల్లో చురుగ్గా వ్యవహరించిన ఆయన.. ఆ తర్వాత అంచెలంచెలుగా ఎదిగారు. యూత్ లో పట్టు, గిరిజన సమస్యలపై అవగాహన కలిగి ఉన్న శ్రీనివాస్ నాయక్ కు కాంగ్రెస్ అధిష్టానం పెద్దలతో మంచి సంబంధాలు ఉన్నాయి. టికెట్ ఇస్తే విజయం సాధిస్తానని ఆయన భరోసా వ్యక్తం చేస్తున్నారు.

### ఇంకా అనేక మంది ఆశావహులు..

తనకు ఈ సారి టికెట్ కేటాయించాలని భైంసా మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ జాదవ్ రాజేశ్ బాబు బీజేపీ అధిష్టానం పెద్దలను కోరినట్లు తెలిసింది. అంతేకాకుండా లోక్ సభ నియోజకవర్గ వ్యాప్తంగా పెద్దపెద్ద ఫ్లెక్సీలు ఏర్పాటు చేయడం చర్చనీయాంశంగా మారింది. సిట్టింగులకే మళ్లీ పోటీ చేసే అవకాశమిస్తామని కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా చెప్పడంతో.. తనకే టికెట్ కన్ఫామ్ అని సిట్టింగ్ ఎంపీ సోయం బాపురావు భరోసాతో ఉన్నారు. సీనియార్టీని బట్టి తమకూ అవకాశం రావచ్చని బోథ్ మాజీ ఎమ్మెల్యే రాథోడ్ బాపురావు, మాజీ ఎంపీ రాథోడ్ రమేశ్ కూడా టికెట్ ప్రయత్నాల్లో మునిగిపోయారు. కాంగ్రెస్ నుంచి ఆదిలాబాద్ పార్లమెంట్ ఇన్ చార్జి నరేశ్ జాదవ్ తో, ఖానాపూర్ మాజీ ఎమ్మెల్యే రేఖా శ్యాం నాయక్, బోథ్, ఆసిఫాబాద్ నుంచి పోటీ చేసి ఓడిపోయిన ఆడె గజేందర్, శ్యాం నాయక్ సైతం టికెట్టు కోసం తమ ప్రయత్నాలు ముమ్మరం చేశారు. 'కారు' దిగి 'హస్తం' కండువా కప్పుకునేందుకు సిద్ధమవుతున్న ఆదిలాబాద్ జడ్పీ చైర్మన్ రాథోడ్ జనార్దన్ కూడా కాంగ్రెస్ టికెట్ కోసం ట్రై చేస్తున్నారు. బీజేపీలో ఆధిపత్య పోరు వల్ల తనకు టికెట్ దక్కని పక్షం లో.. ప్రస్తుత ఎంపీ సోయం బాపురావు కూడా కాంగ్రెస్ టికెట్ పైనే ఆశలు పెంచుకున్నారు.




- ఫిరోజ్‌ఖాన్
సీనియర్ జర్నలిస్ట్
9640466464

# జ్ఞానవాపి 'పెనం' గరం!



*భారత్ లో పాలకులకు మొత్తం దేశానికీ పట్టెడు అన్నం పెడుతున్న రైతుల సమస్యలు పట్టవు!2024 లో త్వరలో జరుగనున్న పార్లమెంట్ ఎన్నికలే ముఖ్యం అయిపోయాయి. ఫస్ట్ ప్రియారిటీ ఎలక్షన్ అయిపోయింది! రైతులకు కి మద్దతు ధర వద్దు! వారి అప్పుల మాఫీ వద్దు! ఉపాధి లేక ప్రతీ రోజు 24 మంది యువకులు ఆత్మహత్య చేసుకుంటున్నారు.24 మంది రైతులు ఆత్మ హత్య కు పాల్పడుతున్నారు.ఆ విషయము పట్టదు! జై శ్రీరామ్ బియ్యం బస్తా ధర 7 వేలు అయిపోయింది.రాముడి పవిత్ర మైన పేరు పెట్టిన బియ్యం ధర ఇది!పత్తి ధర ఆరు నుంచి మూడు వేలకు పడి పోయింది. విద్య, వైద్యం అందరికి ఉచితం ఉట్టికి ఎక్కింది!అసమానతలు మబ్బును అంటుతున్న పరిస్థితి ఉన్నది. ఎల్లిగడ్డ ధర 300 కిలో పలుకుతున్నది. అదాని గోడౌన్ లలో ఇవి దాచి పెట్టి మరీ మొత్తం మార్కెట్ ను అతని చేతుల్లో పెట్టేసారు. నిత్యావసరాల ధర లు గత 50 ఏండ్లలో ఎన్నడూ లేనంతగా పెరిగి పోయాయి. సామాన్యుడు బతికే పరిస్థితి లేదు.కేంద్రం ఎన్నికల కోసం 80 కోట్ల మంది పేదలకు 5 కేజీ ల ఉచిత రేషన్ ఇచ్చి చేతులు దులుపు కుంటున్నది. దేశంలో కష్టపడి పని చేసుకుని బతికే అవకాశం లేదు. ఉపాధి హామీ కూలీలకు కూడ సక్రమంగా పనులు ఇవ్వడం లేదు. వారికి వేతనాలు కూడ సమయానికి అందడం లేదు. ఏడాదికి రెండు కోట్ల ఉద్యోగాల హామీ నెరవేర్చలేదు. కనీసం ఆ మాట, హామీని పీఎం నరేంద్ర మోడీ గుర్తు చేసుకోడానికి కూడ ఇష్టపడడం లేదు.*

సామాన్యుని రైలు ప్రయాణం కష్టాలు తీరలేదు.తెలంగాణలో కిక్కిరిసిన ప్రయాణికుల తో భాగ్యనగర్, పుష్ ఫుల్, పాసెంజర్ ట్రైన్స్ ను చూస్తూనే ఉంటాం. 72 సీట్ల డబ్బాలో 400 మంది ప్రయాణం చేసే దృశ్యాలు దేశం అంతా రైల్వే స్టేషన్స్ లో చూస్తుంటాము. వందే భారత్ ట్రైన్స్, సూపర్ ఫాస్ట్ ట్రైన్స్ అన్నీ కేవలం ఒక్క శాతం ఉన్న డబ్బుగలోళ్ళకే కదా!గత నాలుగు ఏండ్లలో ప్రతీ వారం 14 ట్రైన్స్ క్యాన్సిల్ అయిన పరిస్థితి, సామాన్యుడి ట్రైన్స్ మాయం అవుతున్నాయి. స్లీపర్స్ తగ్గిస్తున్నారు. జనరల్ బోగిలు తగ్గించి ఏసీ కోచ్ లు పెడుతున్నారు. స్టేషన్స్ లో వేల మంది ముళ్ళే, మూటలతో ట్రైన్స్ కోసం ఒకటి, రెండు రోజులు వెయిట్ చేసే పరిస్థితి ఇంకా ఎక్కడ వేసిన గొంగళి అక్కడే చందంలా ఉంది. ఇవన్నీ పీఎం మోడీజీ కి పట్టవు. వందే భారత్ ట్రైన్స్ ఎవరి కోసం? ఇక అసలు విషయానికి వద్దాం! బాబ్రీ మస్జీద్ కూల్చారు. కోర్ట్ ఆదేశం ద్వారా రామమందిర్ నిర్మాణం చేసుకున్నారు. ప్రాణ ప్రతిష్ట మందిరం ప్రారంభం కూడ అయిపోయింది.దీనిమీద అంతా రాజకీయం చేసిన వాళ్ళు, దాని రాజకీయ లబ్ది పొందిన వారు,తమ మందిర్, మస్జీద్ 'పెనం 'ను (తవ్వా) ఇంకా చల్ల బడకుండా వేడిగానే ఉంచే లక్ష్యం తో ఇప్పుడు వారణాసి లోని'జ్ఞానవాపి'మస్జీద్ స్థలాన్ని (మస్జీద్ ఉన్న చోటును)ని హిందువులకు ఇవ్వాలని చెబుతున్నారు. 'జ్ఞానవాపి' స్థలాన్ని ముస్లింలు, హిందువులకు అప్పచెప్పాలని విశ్వ హిందూ పరిషద్ డిమాండ్ చేస్తున్నది. అక్కడ కూడ మందిరం ను కూల్చి మసీదు ను నిర్మించారు అని అంటున్నారు. మసీద్ భాధ్యతల్లో ఉన్న వారు స్థలాన్ని హిందూ సొసైటీ కి అప్పచెప్పి, మసీదును వేరే చోట కట్టుకోవాలని అంటున్నారు. బీజేపీ దీనికి పూర్తి మద్దతు ఇస్తున్నది. ఏదో ఒక వివాదం, తద్వారా ఓట్లు, అధికారం ఇదే కదా లక్ష్యం ఇలాంటి విషయం, మనుషుల లో చీలికలు తీసుకుని రావడం, దానిని తమ పాలన వైఫల్యాలను మరుగున పెట్టి అందరి మనోభావాలను ప్రభావితం చేయడం, రాజకీయం గా వాడుకోవడం చూస్తున్నదే కదా!ఇలాంటి పెనం ను నిత్యం వేడిగానే ఉండేటట్టు చేస్తారు. దశబ్దాలు గా ఇదే వ్యవహారం ను దేశం చూస్తున్నది! జ్ఞానవాపి మస్జీద్ లో వజు చేసే స్థలం లో శివలింగం ఉంది, అక్కడ పూజ చేయడానికి అనుమతి ఇవ్వాలని కోరుతున్నారు.ఈ నేపథ్యంలో ఇప్పుడు మస్జీద్ ను ఎక్కడి కైనా తరలించుకుని, ఆ స్థలం మందిర నిర్మాణానికి వదిలి వేయాలని విహెచ్పీ కోరుతున్నది!ఇదీ మన దేశంలోని పరిస్థితి!ఎన్నికల్లో లబ్ది, అధికారం కోసం రాజకీయాలు చేసే వారికి ఇలాంటి అత్యంత సున్నితమైన విషయాల మీద కారం కారం చల్లే పనులు నిత్య కృత్యం అయిపోయాయి! మెజారిటీ వర్గం ప్రజల మనోభావాలతో ఆడుకోవడం అల వాటు అయిపోయింది. అందుకే బుద్దిజీవులు ఆలోచించాలి! మతోన్మాదులతో అలర్ట్ గా ఉండాలి!



ఎండి.మునీర్
సీనియర్ జర్నలిస్ట్, విశ్లేషకులు
9951865223

# మాన్యువల్ స్కావెంజర్ల హక్కుల ఉద్యమకారుడు బిందేశ్వర్ పాఠక్

కొంత మంది తమకోసం ఆలోచిస్తారు. మరి కొంత మంది ప్రజలు కోసం ఆలోచిస్తారు. ఇంకొంతమంది సామాజిక మార్పుకోసం తమ ఆలోచనలను ఆచరణలో పెడతారు. అటువంటి వారిలో బిందేశ్వర్ పాఠక్ ఒకరు. బిందేశ్వర్ పాఠక్ అంటే కొంత మందికి మాత్రమే తెలుస్తుంది. కానీ సులభ్ కాంప్లెక్స్ (ప్రజా మరుగు దొడ్లు ) పేరును చూడని వారు, వాటి గురించి వినని వారు ఉండరు అంటే అతిశయోక్తి కాదు. బస్ మరియు రైల్వే స్టేషన్లలోను, నగరాలు,పట్టణాలలో రద్దీగా ఉండే ప్రదేశాలలోనూ సులభ్ కాంప్లెక్స్లు ఉన్నాయి. ప్రజలు బహిరంగ ప్రదేశాలలో మల మూత్ర విసర్జనలు చేయకుండా ఇవి ఆపగలుతున్నాయి. నగరాలను పరిశు భ్రంగా ఉంచుతున్నాయి. భారతదేశంలో వీటిని ప్రతీ రోజూ సుమారుగా కోటి మందికి పైగా ప్రజలు వినియోగిస్తున్నారు. ఈ వ్యవస్థను నెలకొల్పిన మహానుభావుడు పాఠక్ గారు. ఈయన ఏప్రిల్ 2, 1943 న బీహార్ రాష్ట్రం లోని హాజీపూర్ లో జన్మించారు. 1964 సం.లో బెనారస్ హిందూ విశ్వవిద్యాలయం నుండి సామాజిక శాస్త్రం లో డిగ్రీని,1980 లో పోస్ట్ గ్రాడ్యుయేట్ని పొందారు. 1985 లో పాట్నా విశ్వవిద్యాలయయం నుండి పి.హెచ్.డి ని పొందారు. 1968 లో బీహార్లో గాంధీ శతాబ్ది ఉత్సవాల కమిటీలోని భాంగీ-ముక్తి (స్కావెంజర్ల విముక్తి) సెల్‌లో చేరినప్పుడు ఈయన స్కావెంజర్ల కష్టాలును మొదటి సారిగా విన్నారు. మాన్యువల్ స్కావెంజర్లు, డ్రై లెట్రిన్‌ల నుండి మానవ విసర్జనను శుభ్రపరిచే వ్యక్తుల దుస్థితిని తగ్గించడానికి నడుం బిగించారు. స్కావెంజింగ్ అనేది మానవరహిత పద్ధతి అని నమ్మి 1970 సం.లో సులభ్ ఇంటర్నేషనల్ సోషల్ సర్వీస్ ఆర్గనైజేషన్‌ను స్థాపించారు. ఎవరూ మలవిసర్జన కోసం బయటికి వెళ్లకూడదు మరియు భారతదేశంలోని ప్రతి ఇంటికి మరుగుదొడ్డి ఉండాలనేది డాక్టర్ పాఠక్ ఉద్వేగభరితమైన కోరిక. అతను సామాజిక దురాచారాన్ని అధ్యయనం చేయడమే కాకుండా తక్కువ ఖర్చుతో కూడిన టాయిలెట్-టెక్నాలజీ అందించారు. స్కావెంజర్ల సామాజిక అప్‌గ్రేడేషన్‌కు ప్రత్యామ్నాయాన్ని అందించే ప్రక్రియలో భాగంగా పాఠక్ 50,000 మంది వాలంటీర్లతో పాన్-ఇండియన్ నెట్‌వర్క్‌ను సృష్టించి సులభ్ పారిశుద్ధ్య ఉద్యమానికి నాంది పలికారు. పర్యావరణ అనుకూలమైన టు-పిట్, పోర్-ఫ్లష్ కంపోస్ట్ టాయిలెట్ టెక్నాలజీని కనిపెట్టారు. ఈ టాయిలెట్ టెక్నాలజీని ప్రపంచవ్యాప్తంగా సుమారు మూడు బిలియన్ల మందికి ఐక్యరాజ్య సమితి సంస్థలు గ్లోబల్ బెస్ట్ ప్రాక్టీస్‌గా సిఫార్సు చేశాయి. యునైటెడ్ నేషన్స్ ఆర్థిక, సామాజిక మండలి సులభ్‌కు, దాని అత్యుత్తమ సేవకు గుర్తింపుగా జనరల్ కన్సల్టేటివ్ హోదాను మంజూరు చేసింది. డ్రై లెట్రిన్‌లను శుభ్రపరిచే అమానవీయ వృత్తిలో నిమగ్నమై ఉన్న స్కావెంజర్‌లను జాతీయ జీవన స్రవంతిలో తీసుకురావడంలో అతని బహుముఖ ప్రయత్నాలు సామాజిక న్యాయం కోసం ఒక ఉద్యమంగా రూపుదిద్దుకున్నాయి. విముక్తి పొందిన స్కావెంజర్ల కోసం సమీకృత పునరావాస కార్యక్రమంలో భాగంగా వృత్తి శిక్షణా కేంద్రాలు, పాఠశాలలను స్థాపించడం ద్వారా స్కావెంజర్లను గౌరవప్రదమైన వ్యాపారాలలోకి పునరావాసం కల్పించడంలో ఆయన చేసిన కృషి అనేక తరాల పూర్వపు స్కావెంజర్ కుటుంబాలు విద్యను అందుకోవడానికి వీలు కల్పించింది. భారతదేశంలోని "ఇతర అంటరానివారు" అని పిలవబడే బృందావనం మరియు వారణాసిలోని వితంతువుల ఉద్ధరణకు కూడా కృషి చేశారు. బృందావన్ మరియు వారణాసిలోని సంక్షేమ గృహాలలోని వితంతువులకు ద్రవ్య మద్దతు, వైద్య సహాయం మరియు వృత్తి శిక్షణ ద్వారా వారి దయనీయమైన జీవితంలో గౌరవాన్ని తెచ్చారు. 2013లో ఉత్తరాఖండ్ పర్వత ప్రాంతాన్ని ప్రభావితం చేసిన విపత్తు నేపథ్యంలో డాక్టర్ పాఠక్ కూడా బాధితులకు తన సహాయాన్ని అందించాడు. వితంతువుల గ్రామం" అనే ట్యాగ్‌ను పొందిన ఒక గ్రామాన్ని దత్తత తీసుకున్నాడు. ఈ వితంతువులలో ప్రతి ఒక్కరికి ఆర్థిక, వైద్య సహాయాలు అందిస్తానని ప్రతిజ్ఞ చేశారు. అతను ఇటలీలో పర్యావరణం కోసం అంతర్జాతీయ సెయింట్ ఫ్రాన్సిస్ ప్రైజ్ పొందాడు. 2009 సంవత్సరానికి స్టాక్‌హోమ్ వాటర్ ప్రైజ్ మరియు పారిస్‌లో జరిగిన కాంగ్రెస్ వరల్డ్ గ్రీన్ గేమ్స్ స్థాపన సందర్భంగా ఫ్రెంచ్ సెనేట్ వైస్ ప్రెసిడెంట్ ద్వారా "లెజెండ్ ఆఫ్ ప్లానెట్ అవార్డ్" అందుకున్నారు. 1991లో పద్మభూషణ్, మరణానంతరం 2024లో భారతదేశ అత్యున్నత పౌర పురస్కారం పద్మవిభూషణ్ లభించింది. బిందేశ్వర్ పాఠక్ తన జీవితాన్ని మానవాళికి సేవ చేయడానికి, ప్రపంచాన్ని మంచి ప్రదేశంగా మార్చడానికి అంకితం చేసిన నిజమైన నాయకుడు. మాన్యువల్ స్కావెంజర్ల హక్కుల కోసం పోరాడిన మంచి మనసున్న మనిషి. భారతీయ రైల్వేల స్వచ్ఛ రైలు మిషన్‌కు బ్రాండ్ అంబాసిడర్‌గా సేవలందించారు. పాఠక్ గారు ఆగస్ట్ 15 , 2023 న గుండెపోటుతో కన్నుమూశారు. పారిశుద్ధ్యానికి మార్గదర్శకుడిగా, సామాజిక న్యాయం కోసం పోరాడిన వ్యక్తిగా ఆయన గుర్తుండిపోతారు.

-జనక మోహన రావు దుంగ, అధ్యాపకుడు, 8247045230

# భారతీయ సామాజిక జీవన వ్యవస్థలో వైవిధ్య భరితమైన కుటుంబ విధానం!

**ఒకప్పటి కుటుంబ వ్యవస్థను పరిశీలిస్తే భారతీయ కుటుంబ వ్యవస్థలో వచ్చిన మార్పులు వర్తమాన సమాజం మరింత ఇబ్బందులు ఎదుర్కొనే స్థితిలో ముందుకు పోతుందని పలువురు మానసిక అన్ని పనులు అంటున్న మాటలు. ఏది ఏమైనా ఒకప్పటి కుటుంబ వ్యవస్థ నేడు లేకుండా పోవడం కనీసం కుటుంబంలో విద్వేషాలు లేకుండా ఉండలేని పరిస్థితులు నేడు కనబడుతున్నాయి.**



భారతీయ సామాజిక నాగరికత జీవన వ్యవస్థలో తరతరాలుగా వస్తున్న సాంప్రదాయ కుటుంబ వ్యవస్థ, ఆచార్య వ్యవహారాలు ప్రపంచంలోని ఏ దేశంలో కనపడని విధంగా కుటుంబ వ్యవస్థ భారతదేశ సామాజిక జీవనానికి పెట్టని గోడగా నిలుస్తుంది! కుటుంబం యొక్క మూలాలు గుర్తించడం కష్టం. అయితే ఇది ఎప్పటినుంచో ఉంది. పురాతన నాగరికతలో ఒకటైన సింధులోయ నాగరికత కూడా కుటుంబ వ్యవస్థ గురించి మాట్లాడుతుంది.

**భారతీయ సమాజం జీవన విధానాలు :** భారతదేశం సాంఘిక జీవితంలోని దాదాపు ప్రతి అంశంలో అద్భుతమైన వైవిధ్యాన్ని అందిస్తుంది. జాతి, భాషా, ప్రాంతీయ, ఆర్థిక, మత, తరగతి ,కుల సమూహాల వైవిధ్యాలు భారతీయ సమాజాన్ని అద్దగించాయి, ఇది అపారమైన పట్టణ-గ్రామీణ వ్యత్యాసాలు, లింగ భేదాలతో కూడా విస్తరించింది. ఉత్తర భారతదేశం ,దక్షిణ భారతదేశం మధ్య తేడాలు ముఖ్యంగా బంధుత్వం , వివాహ వ్యవస్థలలో ముఖ్యమైనవి. భారతీయ సమాజం బహుముఖంగా ఉంది, బహుశా ప్రపంచంలోని మరే ఇతర గొప్ప నాగరికతల్లోనూ తెలియనిది-ఇది ఏ ఇతర ఒకే దేశ-రాజ్యాల కంటే ఐరోపా వలె వైవిధ్యభరితమైన ప్రాంతం వంటిది. సమకాలీన భారతీయ సంస్కృతికి మరింత వైవిధ్యాన్ని జోడించడం వల్ల వివిధ ప్రాంతాలు ,సామాజిక ఆర్థిక సమూహాలను వేర్వేరు మార్గాల్లో ప్రభావితం చేసే మార్పులు వేగంగా జరుగుతున్నాయి. అయినప్పటికీ, భారతీయ జీవితంలోని సంక్లిష్టతల మధ్య, విస్తృతంగా ఆమోదించబడిన సాంస్కృతిక ఇతివృత్తాలు సామాజిక సామరస్యాన్ని ,క్రమాన్ని మెరుగుపరుస్తాయి.భారతదేశం క్రమానుగత సమాజం. ఉత్తర భారతదేశంలో లేదా దక్షిణ భారతదేశంలో, హిందూ లేదా ముస్లిం, పట్టణ లేదా గ్రామం, వాస్తవంగా అన్ని విషయాలు, వ్యక్తులు మరియు సామాజిక సమూహాలు వివిధ ముఖ్యమైన లక్షణాల ప్రకారం ర్యాంక్ చేయబడతాయి. భారతదేశం రాజకీయ ప్రజాస్వామ్యం అయినప్పటికీ, రోజువారీ జీవితంలో పూర్తి సమానత్వం యొక్క భావనలు చాలా అరుదుగా కనిపిస్తాయి.భారతదేశంలో ఆసియా సొసైటీ ఆసియా సొసైటీ భారతదేశం ఆధునిక ఆసియాపై అనేక దృక్కోణాలను అందజేస్తుంది, ఉపన్యాసాలు, విధాన రౌండ్‌టేబుల్‌లు, సంగీత ప్రదర్శనలు చలనచిత్ర ప్రదర్శనలు వంటి విభిన్న కార్యక్రమాల ద్వారా ఆసియా-పసిఫిక్ వ్యవహారాలపై సూక్ష్మ అవగాహనలను పెంపొందించుకుంటుంది.

భారతదేశం సాంఘిక జీవితంలోని దాదాపు ప్రతి అంశంలో అద్భుతమైన వైవిధ్యాన్ని అందిస్తుంది. కుల సమూహాలలో, వ్యక్తుల మధ్య , కుటుంబం బంధుత్వ సమూహాలలో సామాజిక సోపానక్రమం స్పష్టంగా కనిపిస్తుంది. కులాలు ప్రధానంగా హిందూమతంతో ముడిపడి ఉన్నాయి, అయితే ముస్లింలు, భారతీయులు, క్రైస్తవులు , ఇతర మత వర్గాలలో కూడా కుల-వంటి సమూహాలు ఉన్నాయి. చాలా గ్రామాలు లేదా పట్టణాలలో, ప్రతి స్థానికంగా ప్రాతినిధ్యం వహించే ప్రతి కులానికి సంబంధించిన సాపేక్ష ర్యాంకింగ్‌లు అందరికీ తెలుసు , ఈ జ్ఞానం ద్వారా ప్రవర్తన నిరంతరం రూపొందించబడుతుంది. వ్యక్తులు వారి సంపద , శక్తిని బట్టి కూడా ర్యాంక్ చేయబడతారు. ఉదాహరణకు, కొంతమంది శక్తివంతమైన వ్యక్తులు లేదా "పెద్ద మనుషులు" కుర్చీలపై నమ్మకంగా కూర్చుంటారు, అయితే "చిన్న మనుషులు" అభ్యర్థనలు చేయడానికి వారి ముందుకు వస్తారు, నిలబడి లేదా కుంగుబాటుతో సమానంగా ఉన్నత హోదాలో ఉన్న వ్యక్తి పక్కన కూర్చోవాలని అనుకోరు.కుటుంబాలు , బంధుత్వ సమూహాలలో కూడా సోపానక్రమం ఒక ముఖ్యమైన పాత్ర పోషిస్తుంది, ఇక్కడ పురుషులు సారూప్య వయస్సు గల స్త్రీలను అధిగమిస్తారు , సీనియర్ బంధువులు జూనియర్ బంధువులను అధిగమిస్తారు. అధికారిక గౌరవం కుటుంబ సభ్యులకు ఇవ్వబడుతుంది-ఉదాహరణకు, ఉత్తర భారతదేశంలో, కోడలు తన భర్త పట్ల, సీనియర్ అత్తమామలందరి పట్ల , ఇంటి కుమార్తెలందరి పట్ల మర్యాద చూపుతుంది. తోబుట్టువులు కూడా వయస్సు తేడాలను గుర్తిస్తారు, చిన్న తోబుట్టువులు పాత తోబుట్టువులను పేరు ద్వారా కాకుండా గౌరవప్రదమైన పదాలతో సంబోధిస్తారు.

ప్రజలుసమూహాలలో-కుటుంబాలు, వంశాలు, ఉపకులాలు, కులాలు మరియు మతపరమైన సంఘాలలో జన్మించారు మరియు ఈ సమూహాల నుండి విడదీయరాని లోతైన భావాన్ని అనుభవిస్తారు. ప్రజలు ఇతరులతో లోతుగా నిమగ్నమై ఉంటారు, నైతిక విలువల కోసం పరిగణించ బడుతున్నారని మనందరికీ తెలుసు. వేదాలు, పురాణాలు, పవిత్ర గ్రంథాలు అన్నీ మానవుని నైతిక విలువలు లేదా నైతిక విధులను వర్ణిస్తాయి, ఇది పరిపూర్ణమైన, సంతోషకరమైన జీవితాన్ని గడపడానికి తప్పనిసరి అని భావించబడింది. ఇది పురాతన నమ్మకం మాత్రమే కాదు, నేటికీ ఔచిత్యాన్ని కలిగి ఉంది. ప్రస్తుత కాలంలో నైతికత, నైతికత కొరవడడం బాధాకరం. ఇంతకుముందు, వేదాలు లేదా పవిత్ర గ్రంథం స్త్రీలను ఏ విధంగానూ వివక్ష చూపలేదు కాబట్టి స్త్రీ పురుషులకు సమానమైన గౌరవం ఉండేది. ఇంతకు ముందు కాలం నుండి చూస్తే, సమాజంలో తమ గుర్తింపు కోసం మహిళలు చాలా పోరాడవలసి వచ్చింది.ఇప్పుడు మహిళలకు సమాన హోదా కల్పించారు కానీ కాలక్రమేణా ప్రజల్లో నైతికత, నైతికత మసకబారింది. పుణ్యం వల్ల ప్రజలకు దక్కాల్సిన నైతికత, గౌరవం పోతున్నాయి. టెక్నాలజీ మన జీవితాన్ని ఎక్కడో దానికే పరిమితం చేసిందని మనందరికీ తెలుసు. ఈ రోజుల్లో పిల్లల పెంపకంలో సాంకేతికత అత్యుత్తమ మార్గంగా మారింది. తల్లిదండ్రులు తమ పిల్లలకు ఉత్తమమైన జీవితాన్ని అందించడానికి , డబ్బు సంపాదించడానికి, వారు తమ పిల్లల కార్యకలాపాలను తనిఖీ చేయడానికి సమయం ఇవ్వలేరు, దీని కారణంగా కొన్నిసార్లు సాంకేతికత వారి పెరుగుదలను నాశనం చేస్తుంది.

కొన్నిసార్లు ఇది అత్యాచారం, యాసిడ్ దాడులు, మాదకద్రవ్యాల వ్యసనాలు వంటి క్రూరమైన నేరాలకు దారితీస్తుంది, వాస్తవానికి పిల్లలను అనైతికత వైపు నడిపిస్తుంది. అత్యాచారం అనేది మహిళలపైనే కాకుండా మగవారిపై కూడా ప్రధానమైన నేరమని మనందరికీ తెలుసు. సమాజం నుండి నైతికత ,గౌరవం ఎక్కడో అలాంటి నేరాల ద్వారా , ఎక్కడో ప్రతీకార భావన ద్వారా భర్తీ చేయబడ్డాయి. మనమందరం ఈ అనైతిక తను సమాజం నుండి అరికట్టాలను కుంటున్నాము, కానీ ఎవరూ తమకు ఎటువంటి సంఘటన జరగలేదని దృష్టిలో ఉంచుకుని అడుగు వేయాలని కోరుకోరు. ఇలాంటి నేరాల బాధితులు సాధారణంగా సమాజం బహిష్కరించినందున భయంకరమైన జీవితాన్ని గడుపుతారు.

మానవ సమాజంలో కుటుంబం అనేది ఒక ప్రాథమిక సామాజిక సంస్థ, సమాజ నిర్మాణంలో ఒక ప్రాథమిక యూనిట్. మానవ సంబంధాల నిర్మాణం, పరస్పర ఆధారం, ప్రాథమిక, ద్వితీయ అవసరాలు తీర్చుకోవడం, తన అవసరాలు తీర్చుకోవడంతోపాటు ఇతరుల అవసరాలు తీరుస్తూ, ప్రేమ, వాత్సల్యం, తదానుభూతి వంటి మానసిక అవసరాలు, కూడు, గుడ్డ, విద్య, సామాజీకరణ వంటి భౌతిక, భౌతికేతర అవసరాలు పరస్పరం నిర్ధారణ అయిన, అనుమతి పొందిన విలువలు, కట్టుబాట్ల ద్వారా తీర్చుకోవడం అనేది కుటుంబ జీవనం నుంచి లేదా కుటుంబ వ్యవస్థ నుంచి ప్రారంభమవుతుంది.

-కుటుంబం శాశ్వతం, విశ్వవ్యాప్తం కానీ ఆయా సంస్కృతులను బట్టి కుటుంబ నిర్మాణం, విధులు వేర్వేరుగా ఉండవచ్చు. కానీ కుటుంబం అనే ప్రాథమిక సామాజిక సంస్థ సమాజంలో వచ్చిన మార్పులను బట్టి మార్పులకు లోనవుతుంది. ప్రస్తుతకాలంలో ఈ మార్పులు అనివార్యమయ్యాయి. అయితే కుటుంబ నిర్మాణంలో, ప్రకార్యాల్లో వస్తున్న మార్పులు ఎలా ఉన్నాయి, వాటి రుణాత్మక, ధనాత్మక పర్యవసానాలు ఎలా ఉన్నాయి, ఆయా మార్పులకు దారితీసిన కారణాలు వంటి అనేక అంశాలపై అభ్యర్థులు అవగాహన పెంచుకోవాలి. కాబట్టి ముందుగా అభ్యర్థులు కుటుంబం భావన, నిర్మితి, రకాలు, ప్రకార్యాలను దేశ సమాజం దృష్టిలో అధ్యయనం చేసిన తర్వాత కుటుంబ వ్యవస్థలో వస్తున్న మార్పులను, నేటి ఆధునిక కాలంలో సమాజంలో కుటుంబాలు అనేక ఇబ్బందులను ఎదుర్కొంటున్నాయి. భారతదేశం అంటే అభివృద్ధి చెందుతున్న దేశాల నుండి ఇతర దేశాలకు ఉద్యోగరీత్యా వెళ్లడం సర్వసాధారణమైపోయింది. అయితే ఒకప్పటి సంప్రదాయక ఉమ్మడి కుటుంబ వ్యవస్థ నేడు లేకుండా పోయింది. కుటుంబ వ్యవస్థలో సామాజిక ఆర్థిక విధానాలు బలంగా ప్రభావాన్ని చూపుతున్నాయి. వృద్ధులకు కుటుంబంలో అనేక ఇబ్బందులు ఎదురవుతు న్నాయి. కొడుకు ,కోడలు తమ కుటుంబంలో పెద్దవారిని తన తల్లిదండ్రులుగా భావించకపోవడం కేవలం పరాయి వ్యక్తులుగా భావించి తిండి తిప్పలు పెడుతున్నారు. దీనివల్ల భారతీయ కుటుంబ వ్యవస్థలో అనేక మార్పులు చోటు చేసుకోవడం ముఖ్యంగా సామాజిక సంబంధాల స్థానంలో ఆర్థిక సంబంధాలు పెంపొందినాయి ఇంకా లోతుగా పరిశీలిస్తే ఇతర దేశాలలో ఉద్యోగరీత్యా స్థిరపడిన వారు తల్లిదండ్రులు స్వదేశంలో ఎదుర్కొంటున్న సమస్యలను పట్టించుకోవడం లేదు. సామాజిక కుటుంబ వ్యవస్థలో ఆర్థిక కారణాలు ప్రధానంగా పాత్ర నిర్వహిస్తున్నాయి కుటుంబంలో ఆస్తి పంపకాలు ఆర్థిక వ్యత్యాసాలు ప్రధానంగా సమస్యలకు మూల కారణం అవుతున్నాయి. పెరిగిపోయిన సాంకేతిక పరిజ్ఞానం అమెరికాలో ఉండి ఇండియాలో రోజు తమ తల్లిదండ్రులతో మాట్లాడుకున్నప్పటికీ తల్లిదండ్రులను కేవలం మాటలతోనే సంతోష పెట్టడం జరుగుతుంది. వారి ఆలనా పాలన చూసుకో వడానికి నేడు వృద్ధ ఆశ్రమాలే సమిధులు అవుతున్నాయి. అయితే ఒకప్పటి కుటుంబ వ్యవస్థను పరిశీలిస్తే భారతీయ కుటుంబ వ్యవస్థలో వచ్చిన మార్పులు వర్తమాన సమాజం మరింత ఇబ్బందులు ఎదుర్కొనే స్థితిలో ముందుకు పోతుందని పలువురు మానసిక అన్ని పనులు అంటున్న మాటలు. ఏది ఏమైనా ఒకప్పటి కుటుంబ వ్యవస్థ నేడు లేకుండా పోవడం కనీసం కుటుంబంలో విద్వేషాలు లేకుండా ఉండలేని పరిస్థితులు నేడు కనబడుతున్నాయి.



డాక్టర్ రక్కిరెడ్డి ఆదిరెడ్డి
కాకతీయ విశ్వవిద్యాలయం

# నేతల ఆక్రమణలో చెరువు శిఖాలు



## చెరువుల శిఖం ఆక్రమణలపై తేలని పంచాయితీ?

**హైదరాబాద్, జనవరి 28 (జనంసాక్షి):**
హైదరాబాద్ నగరంతో పాటు శివారుల్లో చెరువుల ఆక్రమణకు గురికావడం, కోర్టు కేసుల్లో ఉండడం వల్ల వాటి అభివృద్ధికి ఆటంకంగా మారింది. రియల్టరల దందాలకు చెరువులు మాయం అయ్యాయి. అనేక చెరువుల ఉనికి లేకుండా పోయింది. నగర చుట్టుపక్క ప్రాంతాలు అభివృద్ధి చెందడంతో చెరువులను మింగుతున్నారు. శిఖం భూములు మొత్తం ఇప్పుడు అపార్ట్‌మెంట్లుగా, విల్లాలుగా మారాయి. గతంలో వర్షాలకు ఈ విల్లాలలు నీట మునిగిన సంగతి తెలిసిందే. దీనికితోడు స్థానిక నేతలు కబ్జాలు చేస్తున్నా పట్టించుకోవడం లేదన్న ఆరోపణలు ఉన్నాయి. అధికార పార్టీ నేతలపై ఆరోపణలు ఉన్నాయి. ఎమ్మెల్యేలు, వారి అనుచరుల కబ్జాలపై ఫిర్యాదు చేసినా గత ప్రభుత్వంలో పట్టించుకున్న దాఖలాలు లేవు. ఇలా ప్రతినియోజకవర్గంలోనూ ఆరోపణలు ఉన్నాయి. సమారు 12 చెరువుల హద్దులు గుర్తించే విషయంలో కొందరు అభ్యంతరం తెలుపుతూ కోర్టులను ఆశ్రయించారు. కొన్ని చోట్ల ప్రభుత్వ సంస్థలు కూడా అడ్డు తగులుతండటం గమనార్హం.నగరంతో పాటు శివారు ప్రాంతాల్లో గుర్తించిన చెరువుల సుందరీకరణ పనులు జీహెచ్‌ఎంసీకి అప్పగించిన అనేక సమస్యలతో అవి ముందుకు సాగలేదు. అనుకున్నట్లుగా సుందరంగా తీర్చిదిద్దితే అనేక కాలనీలకు చెందిన ప్రజలకు ఆహ్లాద వాతావరణం ఏర్పడేది. పిల్లలు సాయంత్రంవేళ ఆడుకునేందుకు అవకాశం చిక్కేది. అయితే ఈ అవకాశం నగరవాసులకు దక్కడంలేదు. చెరువుల్ని సుందరంగా తీర్చిదిద్దే పనులు పూర్తి కావాల్సి ఉండగా అనేక చోట్ల పనులు నత్తలతో పోటీ పడుతున్నాయి. చెరువులకు సంబంధించి నిధుల కొరత కూడా కారణమవుతోందని తెలిసింది. చెరువులను కాపాడి సుందరీకరణ పనులు పూర్తి చేయాలని ఆయా ప్రాంతాల ప్రజలు కోరుతున్నారు.

# ప్రైవేట్ విద్యలో డొల్లతనం

## వేలల్లో ఫీజులు వసూలుకే మొగ్గు



**హైదరాబాద్, జనవరి 28 (జనంసాక్షి):**
జిల్లాల్లోని ప్రైవేటు పాఠశాలల్లో శిక్షణ, అనుభవం లేని ఉపాధ్యాయుల తోనే నెట్టుకొస్తున్నారని విద్యాశాఖ నిర్వహించిన సర్వేలో తేలింది. కొన్ని పాఠశాలలు కేవలం పై మెరుగుల తో విద్యార్థులను ఆకట్టుకుంటున్నాయి. వేలల్లో ఫీజులు వసూలు చేసే ప్రైవేటు పాఠశాలల్లో కొన్నిటిలో మాత్రమే కనీస సామర్థ్యాలు కనిపించాయి. గురుకులాల ఏర్పాటుతో అక్కడ చదువుతున్న విద్యార్థులు ఇందులో చేరుతున్నారు. ఇక్కడ చేరిన విద్యార్థుల నైపుణ్యాలు పరిశీలించగా ఈ విషయాలు బయట పడుతున్నాయని పలువురు ఉపాధ్యాయులు వెల్లడించారు. ప్రైవేట్ పాటశాలల్లో విద్య మిధ్య అన్న నిజాన్ని అధికారులు గుర్తించారు. చాలాచోట్ల బట్టీ విధానం తప్ప పిల్లలకు అవగమయ్యే రీతిలో బోధించడం లేదని గుర్తించారు. పలు ప్రైవేటు పాఠశాలల్లో గైడ్లు, పుస్తకాలపైనే ప్రధానంగా ఆధారపడుతున్నట్లు గుర్తించారు. తాజాగా గురుకులాలు మొదలయ్యాక అనేకమంది తల్లిదండ్రులు తమ పిల్లను ఇందులో చేర్పడానికి ఆసక్తి చూపుతున్నారు. దీనికితోడు పైసా ఖర్చు లేదన్న భావనలో తల్లిదండ్రులు ఉన్నారు. ఇదే సమయంలో పలుచోట్ల ప్రైవేట్ పాఠశాలల్లో చదివిన విద్యార్థుల నైపుణ్యాలను పరిశీలించినప్పుడు డొల్ల బయటపడుతోంది. ఉపాధ్యాయులు పాఠాలు చెబుతున్నారే తప్ప విద్యార్థులకు అర్థమవుతుందో లేదో పట్టించుకోవటం లేదని తేలిపోయింది. కొన్ని పాఠశాలల్లో విద్యార్థులే మెరుగైన సామర్థ్యాలు కనబరిచారు. కొన్ని పాఠశాలల్లో అక్షరాలను కూడా గుర్తించలేకపోయారు. విద్యార్థుల్లో నైపుణ్యాలను పెంచే లక్ష్యంతో నిరంతర సమగ్ర మూల్యాంకనం(సీసీఈ)విధానాన్ని అమలుచేస్తున్నారు. ప్రధానంగా పదో తరగతి విద్యార్థులపై దృష్టిసారించగా అనేక లోపాలు బయటపడ్డాయి. నాలుగు భాగాలుగా నిర్వహించే నిర్మాణాత్మక మూల్యాంకనంలో అనేక లోపాలు కనిపించాయి. గతేడాది కంటే ఈ ఏడాది పరిస్థితి కొంత మెరుగుపడటం వూరటనిచ్చే అంశం. ప్రాక్టికల్ బోధనతో విద్యార్థుల్లో ఆలోచనలు, శక్తి సామర్థ్యాలు పెంచడం, భావాలను రాత, మాటల రూపంలో వ్యక్తీకరించేలా తీర్చిదిద్దేందుకు నిరంతర సమగ్ర మూల్యాంకనం(సీసీఈ) విధానాన్ని ప్రభుత్వం అమలుచేస్తోంది. ఇది జిల్లాలో సరిగ్గా అమలు కావటం లేదు. కనీస సామర్థ్యాలు లేక విద్యార్థుల్లో సృజనాత్మకత కరవైంది. నైపుణ్య సాధనలో వెనుకబడింది. ప్రభుత్వ పాఠశాలల్లో సంగ్రహణాత్మక మూల్యాంకనం అమలు బాగుందని గుర్తించారు. ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో సీసీఈ విధానం అన్ని విధాలుగా అమలయ్యేందుకు అన్ని రకాల చర్యలు తీసుకుంటామని అధికారులు తెలిపారు. ఎంతో ప్రతిష్మాత్మకంగా ప్రారంభించిన డిజిటల్ తరగతుల నిర్వహణలోనూ ప్రధానోపాధ్యాయులు నిర్లక్ష్యంగా వ్యవహరించారు. ఇదంతఆ ఒక ఎత్తయితే చాలా ప్రైవేట్ పాఠశాలలు తల్లిదండ్రులను మెప్పించడానికి మార్కులు వేసి చూపుతున్నారు.

# సాహిత్య తపస్వి ప్రముఖ కవి బుక్క సత్యనారాయణకు జాతీయస్థాయి విజేత పురస్కారం



**ఖమ్మంటౌన్, జనవరి 28 (జనంసాక్షి):**
ఖమ్మం నగరంలోని ప్రముఖ సాహితీ సంస్థ అక్షరాల తోవ తమ ఆరవ వార్షికోత్సవం సందర్భంగా ఇటీవల జాతీయస్థాయిలో కథలు కవితల పోటీ నిర్వహించారు రెండు రాష్ట్రాల నుండి కవితల పోటీలో జాతీయస్థాయిలో విజేతగా నిలిచిన ఖమ్మం నగరమునకు చెందిన ప్రముఖ కవి రచయిత అయిన బుగ్గ సత్యనారాయణకు ఈరోజు ఆదివారం ఖమ్మం రికార్డ్ బజార్ లోని ఉన్నత పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో నిర్వాహకులు రాచమల్ల పురుషోత్తం రోజు శ్రీనివాస్ మరియు అక్షరాలతో వార్షికోత్సవ సభలో పాల్గొన్న ఆత్మీయ అతిధులు శ్రీ మువ్వా శ్రీనివాసరావు ఎలమంచి వెంకటేశ్వర్లు మురిమల్ల సునంద రౌతు రవి లెనిన్ శ్రీనివాస్ మరియు ఇతర ప్రముఖుల చేతుల మీదుగా జాతీయస్థాయి పురస్కారం అందజేశారు ఈ కార్యక్రమంలో రెండు తెలుగు రాష్ట్రాల ప్రముఖ కవులు రచయితలు ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని సాహితీ అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు బుక్క సత్యనారాయణకు జాతీయస్థాయి పురస్కారం అందుకున్నందుకు వారి అభిమన్యులు సాహితీ ప్రముఖులు అయిన సాధన వెంకటస్వామి నాయుడు శ్రీనివాస్ గాజుల భారతి కాంతతేశ్వరరావు ఎడవల్లి శైలజ కొంపెల్లి రామయ్య ఆంబోతు జయ వాసు రేలా శ్రీనివాస్ మోదుగు గోవిందు గాజుల భారతి గుమ్మడి పుల్లయ్య కృష్ణమూర్తి కృష్ణ తదితరులు సత్యనారాయణకు సత్యనారాయణ ను అభినందించారు. సాహితీ క్షేత్రాన్ని సుసంపనం చేసే క్రమంలో క్రమంలో కాలంలోనే తనదైన ముద్ర తో కొనసాగుతూ దీనులను హీనులను అణచివేతకు అన్యాయానికి గురవుతున్న ప్రజల పక్షం వహించి పెత్తందారీ విధానాలపై ప్రజాస్వాంబిక పోకడలపై కలాన్ని ఖడ్గం చేసి సాగుతున్న కవి సత్యనారాయణ వయసు శరీరానికి శరీరానికే గాని మనసుకు కాదంటూ 62 ఏళ్ల వయసులోనూ ఉత్సాహాన్ని ఉరకలు పెట్టుస్తూ సాగడం గర్వించదగ్గ విషయం సాహిత్యం అంటే అంతులేని తపన నిరంతర అవహింప చేసుకున్న వారు సత్యనారాయణ ఇలాంటి సాహిత్య నేపథ్యం కలిగిన సాహితీ తపస్వి సత్యనారాయణ 2012 వ సంవత్సరము నుండి అడపాదడపా సాహిత్య కార్యక్రమాలలో పాల్గొంటుండగా ఉద్యోగరీత్యా తీరిక లేకున్నా దొరికిన కొద్ది సమయంలో సాహిత్య సృజన చేయడం కాగా 2014లో తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవాల సందర్భంగా జరిగిన మున్సిపల్ కార్పొరేషన్ వారి ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహణ బాధ్యతలు అధికారులు సత్యనారాయణకు అప్పగించిన క్రమంలో అట్టి సాహిత్య వేదికలో ప్రముఖ కవి శ్రీ సాధన వెంకటస్వామి నాయుడు శ్రీ లెనిన్ శ్రీనివాస్ లు పరిచయం కావడంతో వెలుతిరిగి చూడకుండా సాహితీ యువనికపై అప్రతిహతంగా సాగుతున్నానని గర్వంగా చెబుతున్నారు సత్యనారాయణ 2017లో తెలంగాణ ప్రభుత్వం హైదరాబాదులో నిర్వహించిన ప్రపంచ తెలుగు మహాసభలలో ప్రముఖ కవులతో జరిగిన కవి సమ్మేళనంలో పాల్గొని ఆనాటి ముఖ్యమంత్రి ఇతర మంత్రుల చేతుల మీదుగా జరిగిన కవి సమ్మేళనంలో పాల్గొని నగదు పురస్కారం సత్కారం మరియు ప్రతి మూడు సంవత్సరాలకు జరిగే కృష్ణాజిల్లా రచయితల సంఘం ఆధ్వర్యంలో ప్రపంచ తెలుగు రచయితల మహాసభలు 2019 2022లలో పాల్గొనడం ఇటీవల కాలంలో 2022 సభలలో గౌరవనీయులు శ్రీ పీవీ నరసింహారావు గారి సభా వేదికపై కార్యక్రమాలు నిర్వాహకులలో ఒకడిగా ఉండడం ఆనందంగా ఉంది ప్రకాశం జిల్లా రచయితల మహాసభలు మహాసభలలో పాల్గొనడం ఉత్సాహం ఇచ్చింది ఇప్పటివరకు సత్యనారాయణ కలుము నుండి జాలువారిన మట్టి మనుషుల మౌనం నెర్రహూగప్పిన నిజం కవితా సంకలనాలు తన ప్రతిభకు నిలువుటద్దం నాటి ఉమ్మడి ఖమ్మం జిల్లా బయ్యారం గ్రామంలో మధ్యతరగతి రైతు కుటుంబంలో రాములమ్మ సూరయ్య గార్లకు జన్మించి డిగ్రీ వరకు చదివి పంచాయతీ రాజ్ లో చిరు ఉద్యోగిగా అడుగుడికి 40 సంవత్సరాలు జిల్లాలోని మారుమూల పల్లెలో పనిచేసి ఖమ్మం నగర పాలక సంస్థలు ఉన్నత స్థాయి ఉద్యోగిగా పదవీ విరమణ చేసి చేసిన సత్యనారాయణకు లక్ష్మీనరసమ్మ సహధర్మచారిని ఉషాదేవి కార్తీక్ లు వీరి వారసులు ప్రస్తుతం వీరు ఖమ్మం నివాసం వికాస వేదిక సాహిత్య సంస్థకు గౌరవ అధ్యక్షులు మరియు అసోసియేషన్ సభ్యులుగా మరియు సీనియర్ సిటిజన్ అసోసియేషన్ లో సభ్యులుగా రెడ్ క్రాస్ సొసైటీ లో సభ్యులుగా ఉంటూ మరియు పద్మభూషణ్ గుర్రం జాషువా స్మారక కళాపరిషత్తు కార్యదర్శిగా ఉన్నారు వివిధ సందర్భాలలో తల్లిదండ్రుల జ్ఞాపకార్థం పురస్కారాలు ఇస్తూ ప్రతిభావంతులైన వారిని ప్రోత్సహిస్తున్నారు సంఘ సేవ సామాజిక సేవా కార్యక్రమాలలో అగ్రగామి ఉద్యోగ నిర్వహణలో ఉంటూ మున్సిపల్ ఉద్యోగుల సంఘం కార్యదర్శిగా ఉండి హక్కుల కోసం ప్రత్యేక తెలంగాణ మలిదశ తొలిదశ సాధన ఉద్యమంలో చురుకైన భాగస్వామిగా ఉంటూ కరోనా విపత్తు కాలంలో నిరుపేదలకు నిత్యవసరాలు అందజేసి మానవత్వాన్ని చాటుకున్నారు మరియు కరోనా కరోనా ఉధృతంగా ఉన్న సమయంలో రోగులకు ఎనలేని సేవలు అందించారు ఉభయ తెలుగు రాష్ట్రాలలో వివిధ సాహిత్య వేదికలు పురస్కారాలు సత్కారాలు అందజేసి ప్రశంసించాయి 2021లో న్యూ లైఫ్ యూనివర్సిటీ అమెరికా వారి కీర్తి రత్న అవార్డు 2017లో హైదరాబాదులో మహాకవి సి నారాయణరెడ్డి తో సత్కారం 2014 నుండి 2000 జూన్ నుండి 2019 వరకు ఆరుసార్లు ఉద్యోగంలో ఉత్తమ సేవకు కలెక్టర్ తో సత్కారం 2018 లో కరీంనగర్ లో వెయ్యి మంది కవుల సమ్మేళనంలో 2015లో ప్రపంచ తెలుగు మహాసభలలో కవులు ప్రముఖ రాజకీయవేత్తలతో నగదు పురస్కారం ఖమ్మం జిల్లా అక్షరాల కోవా భారీ ఉత్తమ కవి పురస్కారం 2020లో ప్రపంచ ఇంగ్లీష్ రైటర్స్ వారి పురస్కారం హైదరాబాద్ ఇలా అనేకం పురస్కారాలు అందిపుచ్చుకున్నారు. ఇలాంటి ఇలాంటి పురస్కారాలు ఎన్నో అందుకోవాలని వారి కలం నుండి ఇంకా సంకలనాలు వెలువరించాలని కోరుకుందాం.

# సాహిత్యాన్ని మార్చగలిగే శక్తి సాహిత్యానికి ఉంది

- ఆహ్లాదకరంగా అక్షరాల తోవ 6వ వార్షికోత్సవంలో
- వక్తలు వార్షికోత్సవ సంచిక ఆవిష్కరణ
- కథల, కవితల విజేతలకు పురస్కారాలు ప్రదానం



**ఖమ్మం ఆర్సి, జనవరి 28 (జనంసాక్షి):**
సాహిత్యాన్ని మార్చగలిచే శక్తి సాహిత్యానికుందని ప్రముఖ సాహితీ సంస్థ అక్షరాల తోవ ఆరో వార్షికోత్సవ సభలో పలువురు వక్తలు ఉద్ఘాటించారు. ఖమ్మంలోని రిక్కాబజార్ హైస్కూల్ ప్రాంగణంలో ఆదివారం ఉదయం అక్షరాల తోవ సాహిత్య సంస్థ ఆరో వార్షికోత్సవ సభ నామా పురుషోత్తం అధ్యక్షతన జరిగింది. తొలుత అంతర్జాతీయ స్థాయిలో గెలుపొందిన కథలు, కవితలతో ప్రచురించిన వార్షికోత్సవసంచికనుప్రముఖ కవి, విద్యావేత్త మువ్వా శ్రీనివాసరావు, పిఆర్‌టియు రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు యలమద్ది వెంకటేశ్వర్లు(వై.వి) ఆవిష్కరించారు. అనంతరం మువ్వా శ్రీనివాసరావు మాట్లాడుతూ కష్టజీవికి ఇరువైపులా ఉండేవాడే కవి అని అన్నారు. నిత్యం సమాజంలో జరుగుతున్న సంఘటనలను సాహిత్యం ద్వారా వివరిస్తూ అందరినీ చైతన్యపరచాలన్నారు. ఆరేళ్లుగా సాహిత్యంలో విశేషకృషి గావిస్తున్న అక్షరాల తోవ నిర్వాహకులు నామా పురుషోత్తం, దాసరోజు శ్రీనివాస్, రాచమల్ల ఉపేందర్‌ను అభినందించారు. మరో అతిథి యలమద్ది వెంకటేశ్వర్లు(వై.వి) మాట్లాడుతూ తనకు సాహిత్యంలో ప్రవేశం లేదని, అభిరుచి ఉందని, సాహిత్యాన్ని ప్రోత్సహించే వారంటే ఇష్టమని, అందుకు తాను ఇతోధికంగా సాయం చేస్తుంటానని అన్నారు. అనంతరం కథా విజేతలు బి.కళాగోపాల్(నిజామాబాద్), బివి శివప్రసాద్ (విజయవాడ), పొత్తూరి సీతారామరాజు (కాకినాడ) అక్షరాలతోవ పురస్కారంతో పాటు నగదు బహుమతులను అందచేశారు. కంచర్ల శ్రీనివాస్ (ఖమ్మం) కు ప్రోత్సాహక బహుమతిని అందచేశారు. కవితా విజేతలను సన్మానించారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ రచయిత్రి, వురిమళ్ల ఫౌండేషన్ వ్యవస్థాపకురాలు వురిమళ్ల సునంద, ప్రముఖ కవులు రౌతు రవి, లెనిన్ శ్రీనివాస్, అక్షరాల తోవ నిర్వాహకులు దాసరోజు శ్రీనివాస్, రాచమల్ల ఉపేందర్, కవులు సయ్యద్ షఫీ, కన్నెగంటి వెంకటయ్య, కొమ్మవరపు కృష్ణయ్య, మేడగాని శేషగిరి, గద్దపాటి శ్రీనివాస్, షుకూర్, తోట సుభాషిణి, ఇబ్రహీం నిర్గుణ్ తదితరులు పాల్గొన్నారు. మొగిలి గుణకర హాస్యవల్లరి, పాగి వెంకన్న, మూసా పాటలు సభికులను అలరించాయి.

# ఆర్టీసీ ఉద్యోగులకు ఇచ్చిన హామీని అమలు చేయాలి

- వేతన సవరణలు అమలు చేయాలి
- యూనియన్లను అనుమతించాలి
- రాష్ట్ర నేతలు గడ్డం లింగమూర్తి,ఎర్రంశెట్టి వెంకటేశ్వర్లు
- ఖమ్మం డిపో ఎస్ డబ్ల్యూ ఎఫ్ నూతన కమిటీ ఎన్నిక ఏకగ్రీవం



**ఖమ్మం, జనవరి 28 (జనంసాక్షి):**
తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా ఆర్టీసీ కార్మికులకు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఎన్నికల హామీని నూతన ప్రభుత్వం అమలు చేయాలని,ఆర్టీసీలో కార్మిక సంఘాల కార్యకలాపాలను అనుమతించి,పెండింగ్ లో ఉన్న రెండు వేతన సవరణలు అమలు చేసి ఆర్టీసీ ఉద్యోగులకు భరోసా కల్పించాలని ఆర్టీసీ స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ (సిఐటియు అనుబంధం) రాష్ట్ర ఉప ప్రధాన కార్యదర్శి గడ్డం లింగమూర్తి,ఉపాధ్యక్షులు ఎర్రంశెట్టి వెంకటేశ్వర్లు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.ఆదివారం ఉదయం ఖమ్మంలోని మంచికంటి మీటింగ్ హాల్ లో సిరిపురపు సీతారామయ్య అధ్యక్షతన ఏర్పాటైన ఖమ్మం డిపో జనరల్ బాడీ సమావేశంలో గడ్డం లింగమూర్తి,ఎర్రంశెట్టి వెంకటేశ్వర్లు లు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. కార్యక్రమంలో ముందుగా డిపో కమిటీ ఉపాధ్యక్షులు హెచ్చు బసవయ్య సంతాప తీర్మానం ప్రవేశపెట్టగా ప్రతినిధులందరూ మౌనం పాటించి అమరులకు నివాళులర్పించారు.డిపో కార్యదర్శి గుండు మాధవరావు ఖమ్మం డిపోలో నిర్వహించిన రాష్ట్ర పిలుపుల అమలు, డిపోలో ఉద్యోగులు,కార్మికులు ఎదుర్కొంటున్న పని పరిస్థితులను తెలియజేశారు. ముఖ్య అతిథులుగా పాల్గొన్న గడ్డం లింగమూర్తి,ఎర్రంశెట్టి వెంకటేశ్వర్లు ప్రసంగిస్తూ, రాష్ట్రంలో నూతన ప్రభుత్వం ఏర్పాటుతో ఆర్టీసీ కార్మికుల్లో ఉత్సాహం మరియు ఆశాజనక పరిస్థితులు ఉన్నాయని,ఎన్నికలకు ముందు ఏదైతే ఆర్టీసీ కార్మికులకు హామీ ఇచ్చారో ఆ హామీలను అమలు చేసి ఆర్టీసీ కార్మికులకు ప్రభుత్వం భరోసా కల్పించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.అదేవిధంగా ఆర్టీసీలో కార్మిక సమస్యలను సానుభూతితో పరిశీలించి,సత్వరమే పరిష్క రించాలని అధికారులకు విజ్ఞప్తి చేశారు.రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఆర్టీసీలో ప్రవేశపెట్టిన మహాలక్ష్మి ఉచిత ప్రయాణ పథకాన్ని సంపూర్ణంగా స్వాగతిస్తున్నామని పేర్కొన్నారు.ఫిబ్రవరి 16వ తేదీన దేశవ్యాప్తంగా జరిగే సమ్మెలో ఆర్టీసీ కార్మికులు అందరూ పాల్గొని జయప్రదం చేయాలని,ప్రత్యేకించి రవాణా రంగంలో కార్మికులకు నష్టదాయకమైన చట్టాలను ప్రవేశపెట్టిన కేంద్ర ప్రభుత్వ కార్మిక వ్యతిరేక వైఖరికి నిరసనగా రవాణా రంగంలో పనిచేస్తున్న కార్మికులందరితో పాటుగా ఆర్టీసీ కార్మికులు కూడా మమేకమై సమ్మెను జయప్రదం చేయాలని వారు పిలుపునిచ్చారు.

**ఎస్ డబ్ల్యూ ఎఫ్ నూతన కమిటీ ఏకగ్రీవ ఎన్నిక**

స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ ఖమ్మం డిపో కమిటీ నూతన అధ్యక్ష,కార్యదర్శులుగా పగిళ్లపల్లి నరసింహారావు, గుగ్గిళ్ల రోశయ్య, ఉపాధ్యక్షులుగా సిరిపురపు సీతారామయ్య,గుర్రం రామారావు కోశాధికారిగా డి. సరిత లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.నూతన కమిటీ కార్మిక సమస్యల పరిష్కారం కోసం పని చేయాలని, రాష్ట్ర వ్యాప్త పిలుపులను ఖమ్మం డిపోలో జయప్రదం చేయాలని సూచిస్తూ నూతన కమిటీకి అభినందనలు తెలిపారు.ఈ కార్యక్రమంలో రీజియన్ కార్యదర్శి పిట్టల సుధాకర్,ప్రచార కార్యదర్శి తోకల బాబు లు ప్రసంగిస్తూ, ఖమ్మం డిపోలో యూనియన్ పునర్వైభవం కోసం నూతన కమిటీ పని చేయాలని నూతన కమిటీకి రీజియన్ కమిటీ తరపున హృదయపూర్వక అభినందనలు,శుభాకాంక్షలు తెలిపారు.ఎస్ డబ్ల్యూ ఎఫ్ డిపో కమిటీ అధ్యక్ష,కార్యదర్శులుగా బాధ్యతలు నిర్వహించి రిలీవ్ అయిన సిరిపురపు సీతారామయ్య,గుండు మాధవరావు లను మరియు ఈ నెలలో రిటైర్ కాబోతున్న డ్రైవర్ సిహెచ్.కృష్ణమూర్తి ని శాలువాలతో జనరల్ బాడీ లో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో రీజియన్ కార్యదర్శి పిట్టల సుధాకర్,ప్రచార కార్యదర్శి తోకల బాబు, రీజియన్ కోశాధికారి ఎస్.కె పర్వీనా,నాయకులు రంగా రామారావు, జీ.కృష్ణ,బుగ్గవీటి లింగమూర్తి, మీసాల రవి,ఏ. కిరణ్,ఎండీ పర్వేజ్,హెచ్చు బసవయ్య,రాజనాల నాగమల్లేశ్వరరావు, ఆర్.ఇ.వి.కుమార్, బుడిగం శ్రీను, గడ్డం అయోధ్య,ఐ.ముత్తయ్య, సిహెచ్ వీరయ్య,వై.అశోక్,బి శంకర్, మల్లెబోయిన పెద్ద శ్రీను,వి.కే.రావు,జి. లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి మనువాద విధానాలు దేశ ఐక్యతకు ప్రమాదం

**ఫిబ్రవరి 11,12న ఖమ్మంలో కేవీపీఎస్ రాష్ట్ర స్థాయి సమావేశాలు**

**కేవీపీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి స్కైలాబ్ బాబు**



**రఘునాథపాలెం, జనవరి 28 (జనంసాక్షి)**
కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం రాజ్యాంగం కల్పించిన హక్కులను తెసివేయడానికి కుట్రలు చేస్తుందని, మతోన్మాద బీజేపీ ని ఓడిచేందుకు ప్రజలంతా ఐక్యంగా ఉధ్యమించాలని కేవీపీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి స్కైలాబ్ బాబు పిలుపునిచ్చారు. ఆదివారం ఖమ్మం మంచికంటి ఫంక్షన్ హాల్ లో కేవిపిఎస్ జిల్లా స్థాయి సమావేశం కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు నకిరేకంటి చిరంజీవి అధ్యక్షతన జరిగింది ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన కెవిపిఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టీ స్కైలాబ్ బాబు మాట్లాడుతూ మతాలన్నీ సమాఖ్య స్ఫూర్తితో పనిచేస్తున్నాయని అన్నారు. కానీ కేంద్ర బీజేపీ సర్కార్ అధికారంలోకి వచ్చిన పదిహేనులలో మతాన్ని దేవుడిని అధికార యంత్రాంగం లోకి రాజకీయాల్లోకి ప్రవేశింపజేసి ఓటు బ్యాంకు రాజకీయాలకు పాల్పడుతుందని విమర్శించారు %బా×జ, దీూచీూ%, రైల్వే లాంటి ప్రభుత్వ రంగ సంస్థలను అమ్మివేస్తున్నారని అన్నారు. రాజ్యాంగ మౌలిక సూత్రాలను మార్చాలని కేంద్రం ప్రయత్నం చేస్తుందని అన్నారు.దేశ స్వాతంత్ర%శీ% కోసం కుల మతాలకు అతీతంగా ప్రజలంతా ఉద్యమం చేశారానే విషయం కేంద్ర ప్రభుత్వం గుర్తించడం లేదన్నారు మతాన్ని తమ స్వార్ధ రాజకీయా లకు ఉపయోగించుకొని లబ్ది పొందాలని బీజేపీ ప్రయత్నం చేస్తుందని అన్నారు.అన్ని మతాల ప్రజలు గ్రామాల్లో సోదరా భావంతో ఉంటారని వారి మధ్యల మత విద్వేషాలు పెట్టి ప్రజలను చీలుస్తు%శీదన్నారు.గడిచిన 10 ఏండ్ల కాలంలో ప్రభుత్వ రంగసంస్థలను అమ్మివేసిందన్నారు. దేశ సంపదను ఆధాని, అంబానిలకు దోచి పెడుతుందని అన్నారు. ఏటా 2కోట్ల ఉద్యోగాలు ఇస్తామని ప్రకటించి నిరుద్యోగు లను మోసం చేసిందని అన్నారు. నిరుద్యోగం 50 సంవత్సరాల గరిష్ట స్థాయికి చేరిందని అన్నారు.జామిలి ఎన్నికలు నిర్వహించెందుకు మోడీ ప్రభుత్వం ప్రయత్నిస్తుందని అన్నారు.దేశంలో కోట్లాది మంది ప్రజలు కోవిడ్ తరువాత ఉపాధి కోల్పోయినరాని, చిన్న చిన్న ఉద్యోగాలు చేసి కుటుంబాలను పోషించుకుంటున్న వారి జీవితాలు అప్పుల పాలైనయని అన్నారు.నోట్ల రద్దు, %+ూ% వంటి అనాలోచిత నిర్ణయాలు ఆర్థిక వ్యవస్థను దెబ్బ తీసినయని అన్నారు.దేశంలో మహిళలకు రక్షణ లేకుండా పోతుందని అన్నారు. మహిళలపై అత్యాచారాలు, మానభంగాలు చేసిన వారికి అండగా బీజేపీ ప్రభుత్వాలు ఉంటున్నాయని విమర్శించారు.46 కోట్ల మంది దారిద్ర్య రేఖకు దిగువన పేదలు పెరిగినరాని అన్నారు.ప్రజలపై మత విశ్వాసలు బలవంతంగా రుద్దే హక్కు కేంద్ర ప్రభుత్వానికి ఎక్కడిదని ప్రశ్నించారు?. పోరాడి సాధించుకున్న అనేక చట్టాలను రద్దు చేస్తూ, కార్పొరేట్ సంస్థలకు లాభం చేస్తున్నారని అన్నారు.చాతుర్వర్ణ వ్యవస్థ పేరుతో మేజార్టీ ప్రజలను అన్నింటికీ దూరం చేస్తున్నారని అన్నారు. రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో బిజెపిని గద్దించడమే దేశభక్తుల కర్తవ్యం అని ఆయన పిలుపునిచ్చారు ఫిబ్రవరి 11 12 తేదీలలో ఖమ్మం పట్టణంలో కెవిపిఎస్ రాష్ట్ర స్థాయి సమావేశాలు నిర్వహించనున్నట్లు ఆయన ప్రకటించారు ఆ సందర్భంగా రాష్ట్రస్థాయి సెమినార్ నిర్వహించినట్లు తెలిపారు ఈ సమావేశంలో కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి నందిపాటి మనోహర్ జిల్లా ఉపాధ్యక్షులు పాపిట్ల సత్యనారాయణ బొట్ల సాగర్, కుక్కల సైదులు ఐలపోగు రామనాధం తదితరులు పాల్గొన్నారు.

# పార్లమెంట్ ఎన్నికల్లో విజయం మాదే

## ఎమ్మెల్యే శ్రీ యెన్నం శ్రీనివాస్ రెడ్డి

**మహబూబ్ నగర్ బ్యూరో (జనం సాక్షి)**

పార్లమెంట్ ఎన్నికల్లో విజయం మాదేనని మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాసరెడ్డి అన్నారు. ఆదివారం సిడబ్ల్యుసి ప్రత్యేక ఆహ్వానితులు చల్లా వంశీచందర్ రెడ్డి బిజెపి నాయకురాలు అయిన డీకే అరుణ పై చేసిన ఆరోపణలకు కట్టుబడి పత్రికా ముఖంగా వంశీచంద్ రెడ్డి అన్న మాట ప్రకారం ఆదివారం 11 గంటలకు మహబూబ్ నగర్ కేంద్రంలోని టీచర్స్ కాలనీలో గల శ్రీ సీతారామచంద్రస్వామి దేవాలయానికి వచ్చారని, డీకే అరుణ రామాలయానికి రాకపోవడంతో కాంగ్రెస్ నాయకులమంత శ్రీరామునికి ప్రత్యేక పూజలు చేశామన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి విలేకరులతో మాట్లాడుతూ మా సిడబ్ల్యుసి ప్రత్యేక ఆహ్వానితులు చల్లా వంశీచందర్ రెడ్డి, మాజీ మంత్రి డికె అరుణ పైన చేసిన అభియోగానికి తాను కట్టుబడి ఉన్నారని ఆ విషయంలో వంశీ చందర్ రెడ్డి ఆదివారం ఉదయం 11 గంటలకు దేవాలయ ప్రాంగణంలోకి వచ్చారని అన్నారు . ఈ ఎన్నికల్లో బిజెపి కి ఓటమి తప్పదని, ఆ భయం తోనే వారు ఏదో ఒకటి మాట్లాడుతున్నారని ఆయన మండిపడ్డారు. మా అయితే బిజెపి కి 5 శాతం ఓట్ల వరకు పెరుగవచ్చుని గెలుపు మాత్రం కాంగ్రెస్ దే అన్నారు. మాజీ మంత్రి డికె అరుణ 2019లో మహబూబ్ నగర్ నుండి ఎంపీగా పోటీ చేయడానికి 15 కోట్లు కాంగ్రెస్ పార్టీ సమావేశంలో అడిగారని వంశిచంద్ రెడ్డి శ్రీ సీతారామచంద్ర స్వామి దేవాలయంలో ప్రమాణం చేశారని తెలిపారు. దీంతో డీకే అరుణ రామాలయానికి రాకపోవడాన్ని చూస్తుంటే15 కోట్లు అడిగినట్లు స్పష్టమైందన్నారు. ఈ కార్యక్రమంలో మక్తల్ ఎమ్మెల్యే శ్రీ వాకిటి శ్రీహరి, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి శ్రీ వినోద్ కుమార్, సంజీవ్ ముదిరాజ్,



కాంగ్రెస్ నాయకులు ఎంపీ వెంకటేష్, టీపీసీసీ అధికార ప్రతినిధి హర్షవర్ధన్ రెడ్డి, ఆనంద్ గౌడ్, సిజే బెనర్, బెక్కరి అనిత, నవనీత, మారేపల్లి సురేందర్ రెడ్డి, సిరాజ్ ఖాద్రీ, లక్ష్మణ్ యాదవ్, పెద్ద విజయ్ కుమార్, సత్తూర్ చక్రధర్ గౌడ్, టంకర కృష్ణయ్య, ఏం. ప్రవీణ్ కుమార్, మల్లు నరసింహారెడ్డి, గోవిందు తదితరులు పాల్గొన్నారు.

- శ్రీరాముని పాదాల సాక్షిగా 2019లో కాంగ్రెస్ ఎంపీగా పోటీ చేయడానికి 15 కోట్లు డిమాండ్ డీకే అరుణ
- ఆమెపై నేను చేసిన ఆరోపణలకు కట్టుబడి ఉన్న
- సిడబ్ల్యుసి ప్రత్యేక ఆహ్వానితులు, మాజీ ఎమ్మెల్యే చల్లా వంశీచంద్ రెడ్డి

బిజెపి జాతీయ ఉపాధ్యక్షురాలు , మాజీ మంత్రి డీకే అరుణ పై నేను చేసిన ఆరోపణలకు కట్టుబడి ఉన్నానని సి డబ్ల్యూ సి ప్రత్యేక ఆహ్వానితులు, మాజీ ఎమ్మెల్యే చల్లా వంశీచంద్ రెడ్డి అన్నారు. ఆదివారం మహబూబ్ నగర్ టీచర్స్ కాలనీ లోని శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ డీకే అరుణపై నేను చేసిన సవాల్ కు ఆమె స్పందించి తేదీ ,సమయం , స్థలం మీరు చెప్పండి లేదా నేనే చెప్తాను రండి అని ఆమె స్పందించారని, ఆమెకు అనుకూలమున్న తేదీ , సమయం , స్థలం గురించి ఆమెతో ఫోన్లో మాట్లాడేందుకు ప్రయత్నించానని కానీ ఆమె స్పందించకపోవడంతో గత రెండు రోజుల క్రితం తాను పత్రికా ముఖంగా 28వ తేదీ ఆదివారం 11 గంటలకు మహబూబ్ నగర్ లోని టీచర్స్ కాలనీలో గల శ్రీ సీతారామచంద్రస్వామి దేవాలయానికి వస్తానని ఆమె కూడా రావాలని కోరడం జరిగిందన్నారు. అన్న మట ప్రకారం నేను మా శాసనసభ్యులు యెన్నం శ్రీనివాసరెడ్డి , వాకిటి శ్రీహరి తో కలిసి శ్రీ సీతారామచంద్రస్వామి దేవాలయానికి ఆదివారం 11 గంటలకు వచ్చానని, ఆమె రాక కోసం ఎదురుచూశామని, పత్రిక సోదరుల సమాచారం ప్రకారం ఆమె రారని తెలిసి శ్రీ సీతారామచంద్రస్వామి కి ప్రత్యేక పూజలు నిర్వహించామన్నారు. ప్రస్తుతం నేను దేవాలయంలో ఉన్నానని , బిజెపి నాయకురాలు డీకే అరుణ కాంగ్రెస్ పార్టీలో ఉన్న సమయంలో 2019 లో మహబూబ్ నగర్ ఎంపీగా కాంగ్రెస్ నుండి పోటీ చేయడానికి 15 కోట్ల రూపాయలు ప్రదేశ్ ఎలక్షన్ కమిటీ సమావేశంలో డిమాండ్ చేశారని శ్రీ సీతారామచంద్ర స్వామి పాదాల సాక్షిగా ప్రమాణం చేసి చెబుతున్నానని వంశీచంద్ రెడ్డి చెప్పారు. ధర్మానికి నీతికి నిజాయితీకి మారుపేరైన రామచంద్రస్వామి మీద ప్రమాణం చేసి చెప్పానని, నిజమైన రామభక్తులు ఎవరో ప్రజలు గమనించాలని ఆయన కోరారు.



## మహనీయుల ఆదర్శంతో గ్రామం అభివృద్ధి

### ఎమ్మెల్యే కూచుకుల్ల రాజేష్ రెడ్డి

**బిజినేపల్లి. జనవరి 28 జనం సాక్షి:**

మహనీయుల ఆదర్శంతో గ్రామాన్ని అనే విధాలుగా అభివృద్ధి పరుచుకుందామని నాగర్ కర్నూల్ శాసనసభ్యులు కూచుకుల రాజేష్ రెడ్డి అన్నారు. ఆదివారం మండల పరిధిలోని సాయినపల్లి గ్రామంలో 16 లక్షల వ్యాయాంతో నూతనంగా నిర్మించిన గ్రామపంచాయతీ భవనాన్ని గ్రామ సర్పంచ్ ఆవంతి ఆధ్వర్యంలో ఎమ్మెల్యే రాజేష్ రెడ్డి ప్రారంభించారు అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే రాజేష్ రెడ్డి మాట్లాడుతూ. నూతనంగా నిర్మించిన గ్రామపంచాయతీ భవనానికి సావిత్రిబాయి జ్యోతి బాపూలే అంబేద్కర్ మహనీయుల పేర్లు పెట్టడం సంతోష దయాకమన్నారు. కూచుకుల వంశస్థులు గ్రామ అభివృద్ధికి సహకరించిన విషయం గ్రామ ప్రజలకు తెలుసు అన్నారు. కూచుకుల వంశం నుండే వచ్చానని గ్రామ అభివృద్ధి కోసం ఎల్లవేళల ప్రజలకు అందుబాటులో ఉంటానని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రజా సంక్షేమ పథకాలను అర్హులైన గ్రామ ప్రజలందరికీ అందే విధంగా కృషి చేస్తానని ఆయన అన్నారు. కార్యక్రమంలో మస్కూరి శంకరయ్య అమృత్ రెడ్డి వెంకట్ స్వామి గ్రామ నాయకులు ప్రజలు పాల్గొన్నారు.



## మృతుని కుటుంబానికి ఎమ్మెల్యే మేఘా రెడ్డి ఆర్థిక సహాయం

**వనపర్తి బ్యూరో జనవరి 28 (జనం సాక్షి)**

పెద్దమందడి మండల కేంద్రంలో సింగిరెడ్డి దేవదాస్ ఆకస్మికంగా మరణించారు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే మెగా రెడ్డి నిరుపేద కుటుంబానికి చెందిన దాసు కుటుంబ సభ్యులకు 5000 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందించారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ వెంకటస్వామి స్కూల్ చైర్మన్ రవి ,మాజీ జెడ్పిటిసి, వెంకటస్వామి ,రాఘవేందర్ బుచ్చన్న స్నేహితులు పాల్గొన్నారు.



## నూతన గ్రామ పంచాయితీ భవనం ప్రారంభించిన ఎమ్మెల్సీ చల్లా వెంకట్రాం రెడ్డి, శాసనసభ్యులు విజయుడు

**అలంపూర్ జనవరి 28(జనం సాక్షి)**

అలంపూర్ నియోజకవర్గం లోని వడ్డేపల్లి మండల పరిధిలో ని జిల్లేడుదిన్నె గ్రామంలో సర్పంచ్ శారద ఇమ్మనేయులు ఆదివారం నూతన పంచాయతీ భవనము ప్రారంభోత్సవం ఏర్పాటు చేశారు. సర్పంచ్ ఆహ్వానం మేరకు ముఖ్య ఆహ్వానితులుగా చల్లా వెంకట్రామి రెడ్డి, ఎమ్మెల్యే విజయుడు హాజరై నూతన గ్రామ పంచాయితీ భవనం ప్రారంభహోత్సవం లో పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ చల్లా వెంకటరామిరెడ్డిని, ఎమ్మెల్యే విజయుడుని, మరియు మాజీ జెడ్పిటిసి వడ్డేపల్లి శ్రీనివాసులుని గ్రామస్తులు శాలువా మరియు పూలమాలలతో సత్కరించారు.ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడు తు గ్రామంలో ప్రజలంతా కలసి మెలసి ఒకరికి ఒకరి సహకారం అందించు కుంటూ ముందుకు సాగాలని కోరారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు మాజీ వడ్డే పల్లి మాజీ జెడ్పి టిసి సభ్యులు శ్రీనివాసులు, వైస్ ఎంపిపి చంద్రశేఖర్ గౌడ్ ప్రజాప్రతినిధులు, గ్రామ పెద్దలు మరియు తదితరులు పాల్గొన్నారు.

## మద్యం సేవించి వాహనాలు నడపరాదు

### ఎస్ఐ, ప్రవీణ్ రెడ్డి

**అల్లాదుర్గం జనవరి 28 జనంసాక్షి**

ద్విచక్ర వాహనదారులు రోడ్లపై అతివేగంగా మద్యం సేవించి వాహనాలు నడపడం వల్లే ఎక్కువ ప్రమాదాలు జరుగుతున్నాయనీ ఆదివారం అల్లాదుర్గం ఎస్ఐ, ప్రవీణ్ రెడ్డి అన్నారు. కొందరు పోలీసులు చెప్పినవి పక్కనపెట్టి ఇష్టారాజ్యంగా అతివేగంగా రోడ్లపై వాహనాలు నడుపుతున్నారనీ అలాంటి వారిపై అల్లాదుర్గం పోలీసులు ప్రత్యేక స్పెషల్ డ్రైవ్ ఏర్పాటు చేసి ద్విచక్ర వాహనాలకు నెంబర్ ప్లేట్లు లేకుండా తిరిగే వాహనాలను గుర్తించి చట్టరిత్యా చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు కావున పోలీసు వారు చెప్పే సూచనలు పాటిస్తూ రోడ్డు ప్రమాదాలకు గురికాకుండా వాహనదారులు తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. తల్లిదండ్రులు చిన్నారులకు వాహనాలు ఇచ్చి ప్రమాదాలకు గురి కాకూడదని డ్రంక్ అండ్ డ్రైవ్ లు కూడా చేయబోతున్నమన్నారు కావున పోలీసులు ఇచ్చే సూచనలు పాటించాలన్నారు చిల్వర్ ,పెద్దాపూర్, ముస్లాపూర్, కాయిదంపల్లి గ్రామస్తులు రాంగ్ రూట్ లో ప్రయాణాలు చేయకూడదని ఆయన తెలియజేశారు.

## మహబూబ్ నగర్ పార్లమెంట్‌కు కాంగ్రెస్ అధికార ప్రతినిధుల కేటాయింపు

**మహబూబ్ నగర్ బ్యూరో (జనం సాక్షి)**



రానున్న పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో మహబూబ్ నగర్ పార్లమెంట్ కు ఇద్దరు టీపీసీసీ అధికార ప్రతినిధులను కేటాయించారు. ఈ మేరకు టీపీసీసీ అధ్యక్షుల అనుమతి మేరకు వర్కింగ్ ప్రెసిడెంట్ మహేష్ కుమార్ గౌడ్ ఉత్తర్వులు జారీ చేశారు. మహబూబ్ నగర్ పార్లమెంట్ కు టీపీసీసీ అధికార ప్రతినిధులుగా జహీర్ అఖ్తర్, కల్వసుజాత గుప్తలు పార్లమెంట్ ఎన్నికలు ముగిసేవరకు పార్లమెంట్ పరిధిలోని అసెంబ్లీలకు సంబంధించి వివిధ సమస్యలపై ఆ ప్రాంత నాయకులతో కలిసి ప్రతి రోజు పత్రికా సమావేశాలు నిర్వహించన్నారు. అధిష్టానం ఆదేశాల మేరకు పార్టీ బలోపేతానికి ఎలాంటి చర్యలు తీసుకోవాలో స్థానిక నాయకులతో కలిసి చర్చిస్తారు

# బండి సంజయ్ సుడిగాలి పర్యటన

కోహెడ జనవరి 28 జనంసాక్షి:

కేంద్ర ప్రభుత్వ క్రిఫ్ గ్రాంట్ నుండి 18 కోట్లతో కోహెడ నుండి శనిగరం వరకు డబుల్ రోడ్డు నిర్మాణ పనులను సంబంధిత అధికారులతో కలిసి మండలంలోని తంగళ్లపల్లి వద్ద ఎంపీ బండి సంజయ్ పరిశీలించి అక్కడే ఉన్న కాంట్రాక్టర్, అధికారులపై కేంద్ర ప్రభుత్వం నుండి డబ్బులు మంజూరి ఇచ్చిన కాని సకాలంలో ఎందుకు పూర్తిచేయడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. త్వరగా పూర్తిచేయాలని సూచించారు. తంగళ్లపల్లి గ్రామ పంచాయతీ భవనం ఈజిఎస్ గ్రాంట్ తో పూర్తయిన భవనాన్ని పరిశీలించారు. ప్రస్తుత పాలకవర్గం ప్రారంభించడానికి అనుమతులు ఇవ్వకుండా అడ్డుపడడాన్ని ఎంపీ తప్పుపట్టారు. రాష్ట్ర వ్యాప్తంగా సర్పంచ్‌లు పనులు చేసి బిల్లులు రాకుండా అప్పులపాలై గత బీఆర్ఎస్ ప్రభుత్వం తీరుతో లబోదిబోమంటున్నారని ఆయన అన్నారు. కనీసం ఈ ప్రభుత్వం అయిన పూర్తిచేసిన పనులను పాలకవర్గం కాలం పూర్తిగా కాకముందే ప్రారంభించడానికి అధికారులచే అనుమతులు ఇవ్వకుండా చేసే తీరుపై అభ్యంతరం వ్యక్తం చేశారు. ఇది ప్రజాస్వామ్య స్ఫూర్తికి మంచిది కాదన్నారు. అనంతరం గుండారెడ్డిపల్లి గ్రామంలోని మల్లికార్జున స్వామి దేవస్థానంలో స్వామివారిని దర్శించుకొన్న అనంతరం ప్రధానమంత్రి గ్రామీణ సడక్ యోజన ద్వారా గుండారెడ్డిపల్లి నుండి ముత్తన్నపేట మీదుగా బస్వాపూర్ వరకు తారు రోడ్డుతో పాటుగా మూడు బ్రిడ్జిల నిర్మాణానికి 7.కోట్ల 8.లక్షలు గ్రాంటు పనులను పరిశీలించారు. బ్రిడ్జి పనులు పెండింగ్ ఉండడంతో త్వరగా పూర్తిచేయించాలని అధికారులను ఆదేశించారు. అనంతరం ముత్తన్నపేట ఆంజనేయస్వామి దేవస్థానం సందర్శించి స్వామివారిని దర్శించుకున్నారు. అలాగే బస్వాపూర్ మోయతుమ్మెద వాగుపై నేషనల్ హైవే రోడ్డు బ్రిడ్జి పనులను పరిశీలించారు.ఎంపీ పర్యటనలో తంగాళ్లపల్లి, గుండారెడ్డిపల్లి, ముత్తన్నపేట, బస్వాపూర్, గ్రామాల బిజెపి నాయకులతో పాటుగా ప్రభుత్వ అధికారులు దేవస్థానం నిర్వహికులు ఎంపీ బండి సంజయ్‌కీ పూలబొకే ఇచ్చి శాలువతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో



బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బొమ్మ శ్రీరాంచక్రవర్తి, కోమటిరెడ్డి రాంగోపాల్ రెడ్డి, గంద్ర నళిని, బిజెపి కోహెడ మండల అధ్యక్షుడు ఖమ్మం వేంకటేశం, ప్రభుత్వ అధికారులు ,కాంట్రాక్టర్లతో పాటుగా వివిధ గ్రామాల బిజెపి నాయకులు, తీగలకుంటపల్లి సర్పంచ్ మ్యాకాల చంద్రశేఖర్ రెడ్డి, బిజెపి నాయకులు కంది సత్యనారాయణ రెడ్డి, గాజుల వేంకటేశ్వర్లు, మోడీ లక్ష్మయ్య, బండ జగన్ యాదవ్, గుగ్గిళ్ల శ్రీనివాస్, మ్యాకాల రజినీకాంత్ రెడ్డి, చేపూరి తిరుపతి, పెర్యాల సాగర్ రావు,జాలిగం సంపత్, తలారి సుధాకర్, బోయిని యాదయ్య, ధ్యాగటి శేఖర్, శ్రీరాముల అనిల్, నాగవెల్లి వెంకటేష్, బుర్ర రమేష్, కొత్తూరి వెంకటేష్, దాసరి వెంకటేష్, కెడికే కిష్టారెడ్డి, తుపాకుల రవి, మంద మదుకర్, సానాది చంద్రం, తుపాకుల శివాజీ, సూదగోని దనిష్, తాడేం మధు, బొదాసు స్వామి, గంప సాయి, జంగపల్లి సాయి, కడ్తల నరేందర్ రెడ్డి,పాశం నర్సింహారెడ్డి, మోతే ప్రభాకర్, ప్రసాద్, ఎడబోయిన రాములు,వడ్లకొండ కిషన్ చారి, జోగు చందు, శ్రీనివాస్, పాశం సంతోష్ రెడ్డి, కొమ్మర రవీందర్ రెడ్డి, నరాల మహేష్, చామంతుల రమేష్,ముంజ సాగర్ గౌడ్, కందుకూరు రాములు, మారుపాక రాజు, రైనా నాయక్, తదితరులున్నారు.

## మల్లు రవికి హార్దిక శుభాకాంక్షలు తెలియజేసిన వనపర్తి ఎమ్మెల్యే

**వనపర్తి బ్యూరో జనవరి 28 (జనం సాక్షి)**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఢిల్లీ ప్రత్యేక ప్రతినిధిగా ఎంపికై ఆదివారం ప్రమాణ స్వీకారం చేపట్టిన మాజీ పార్లమెంట్ సభ్యులు మల్లు రవి కి వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘ రెడ్డి హార్దిక అభినందనలు తెలియజేశారు. ఆదివారం ఢిల్లీ కేంద్రంగా చేపట్టిన ప్రమాణ స్వీకార కార్యక్రమానికి ప్రత్యేకంగా హాజరైన ఎమ్మెల్యే తెలంగాణ రాష్ట్ర అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించాలని వనపర్తి నియోజకవర్గ అభివృద్ధి కోసం తనకు పూర్తిస్థాయిలో సాయ సహకారాలు అందించాలని ఆయనను కోరారు.ఈ సందర్భంగా ఆయన పుష్పగుచ్చం, శాలువాతో సన్మానించి మిఠాయి తినిపించి శుభాకాంక్షలు తెలియజేశారు.

## పోటీ తత్వం పెంచడానికే పూసల్ పాడ్ ట్యాలెంట్ టెస్టులు

### శేర్ కృష్ణ రెడ్డి

**నారాయణపేట జిల్లా బ్యూరో (జనం సాక్షి):**

విద్యార్థులు టాలెంట్ టెస్టులలో పాల్గొనడం వల్ల పోటీ తత్వం పెరుగుతుందని తపస్ జిల్లా అధ్యక్షులు, పుసల్ పహాడ్ ట్యాలెంట్ టెస్ట్ నిర్వాహకులు శేర్ కృష్ణ రెడ్డి అన్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలో పూసల్ పహాడ్ ట్యాలెంట్ టెస్ట్ కరపత్రాలను విడుదల చేసి మాట్లాడారు. గత 22సంవత్సరాల క్రితం డివిజన్ స్థాయిలో టెన్త్ విద్యార్థుల కోసం ఏర్పాటు చేసిన టెస్ట్ నేడు జిల్లా స్థాయిలో నిర్వహిస్తున్నట్లు చెప్పారు. 2023-24 విద్యా సంవత్సరంలో 10వ తరగతి చదువుతున్న తెలుగు మరియు ఇంగ్లీష్ మీడియం చదువుతున్న విద్యార్థుల కోసం 20వ సారి పరీక్ష ఏర్పాటు చేశామని అన్నారు. ప్రతి సంవత్సరం మాదిరి గానే ఈ ఏడాది పూసల్ పహాడ్ టాలెంట్ టెస్ట్ ను ఫిబ్రవరి 11వ తేదీ న జిల్లాలోని అన్ని మండల కేంద్రాల్లో పరీక్ష సెంటర్ ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు.రెండు దశాబ్దాలుగా జిల్లా వ్యాప్తంగా విద్యార్థుల్లోని ప్రతిభను వెలికి తీయుటకు ఈ టాలెంట్ టెస్ట్ నిరాటంకంగా నిర్వహిస్తున్నట్లు దీన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ప్రతి సంవత్సరం ఈ టెస్ట్ విజయవంతంగా నిర్వహించుటకు అధికారులు, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యాభిమానులు పూర్తి సహకారం అందిస్తున్నారని ఈ సహకారం ఇలాగే కొనసాగాలని కోరారు. ఈ టెస్టను సద్వినియోగం చేసుకునేలా విద్యార్థులను ప్రోత్సహించాలని ప్రతి పాఠశాల ఉపాధ్యాయ బృందానికి ఆయన విన్నవించారు.ఈ కార్యక్రమంలో నర్సింలు, నారాయణరెడ్డి, కర్నాకర్ రెడ్డి, రామిరెడ్డి, బస్వరాజు, భాస్కర్ రెడ్డి, నర్సిరెడ్డి నిర్వాహకులు పాల్గొన్నారు.

## నూతనంగా నిర్మించిన గ్రామ పంచాయతీ కార్యాలయాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే

**కొల్చారం జనం సాక్షి:**

గత ప్రభుత్వ హయాంలో మంజూరైన అభివృద్ధి సంక్షేమ పథకాలను కాంగ్రెస్ ప్రభుత్వం కంటిన్యూ చేయాల్సిన అవసరం ఉందని నర్సాపూర్ ఎమ్మెల్యే వాకిటి సునీత లక్ష్మా రెడ్డి అన్నారు. మెదక్ జిల్లా కొల్చారం మండలం ఏటిగడ్డ మాందాపూర్, నాయిన్ జలాల్పూర్, కొంగోడు గ్రామాలలో ఆదివారం మాజీ ఎమ్మెల్యే చిలుముల మదన్ రెడ్డితో కలిసి కొత్తగా నిర్మించిన గ్రామపంచాయతీ భవనాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏటిగడ్డ మాందాపూర్ గ్రామపంచాయతీ ఆవరణలో గ్రామ సర్పంచ్ పేరోల్ల విష్ణువర్ధన్ రెడ్డి అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఎమ్మెల్యే వాకిటి సునీత లక్ష్మారెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వాలు మారిన పథకాలు నిరంతరాయంగా చేపట్టాల్సి ఉంటుందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే గృహ



లక్ష్మి ఇళ్లను రద్దుచేసి ప్రజా పాలనలో మళ్లీ దర ఖాస్తులు తీసుకుందన్నారు. ప్రజా పాలనలో తీసుకున్న దరఖాస్తుల్లో మహాలక్ష్మి, 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్, రైతు భరోసా, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ వంటి ఆరు గ్యారెంటీలను అమలు చేయాలన్నారు. రైతులు అడగకుండానే రైతుబంధు వేసి రైతులకు పెట్టుబడి ఇబ్బందులు లేకుండా చేసిన ఘనత మాజీ సీఎం కేసీఆర్ కే దక్కిందన్నారు. పార్టీలు అనేవి ఎన్నికల అప్పుడు మాత్రమే ఉండాలని, ఆ తర్వాత ప్రజల సంక్షేమం కోసం నిర్విరామంగా పనిచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల ప్రజా పరిషత్ అధ్యక్షురాలు కొరబోయిన మంజుల కాశీనాథ్, కిష్టాపూర్, కోనాపూర్,వెంకటాపూర్ సర్పంచ్లు గోదావరి, రమేష్, నెల్లి కిష్టయ్య, జిల్లా పరిషత్ కోఆప్షన్ సభ్యులు మన్సూర్ అహ్మద్, మండల బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షుడు గౌర్శంకర్ గుప్తా, బిఆర్ఎస్ మండల యువత అధ్యక్షులు కోనాపూర్ సంతోష్ రావు, ఎంపీడీవో గణేష్ రెడ్డి, పంచాయతీరాజ్ డి అమరేశ్వర్, సహాయ ఇంజనీర్ ఇర్ఫాన్ హుస్సేన్, సి డి సి మాజీ చైర్మన్ నరేందర్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి శ్రీనివాస్ రెడ్డి, డీసీఎంఎస్ వైస్ చైర్మన్ అరిగే రమేష్ కుమార్, రాజా గౌడ్, మల్ల గౌడ్, విజయేందర్ రెడ్డి, శ్రీశైలం, దొడ్ల ఆంజనేయులు, వడ్ల ప్రభాకర్, కరెంట్ రాజా గౌడ్, నింగొల్ల చెన్నయ్య పాల్గొన్నారు.



## దామరిగిద్ద ఎస్సైగా వసంత బాధ్యతల స్వీకరణ

**నారాయణపేట జిల్లా బ్యూరో(జనం సాక్షి):**

దామరగిద్ద నూతన ఎస్సై గా ఈ.వసంత ఆదివారం బాధ్యతలు చేపట్టారు.ఆమె ఇంతకుముందు నారాయణా పేట ఎస్పీ కార్యలయం విఆర్ నుండి బదిలీపై ధమరగిద్దకు రావడం జరిగింది. ఇంతకుముందు ఎస్సై గా విధులు నిర్వర్తించిన ఎస్సై శ్రీనివాసు రావు నారాయణపేట ఎస్పీ కార్యాలయం వి ఆర్ కు బదిలీ అయ్యారు.బాధ్యతలు చేపట్టిన సందర్భంగా నూతన ఎస్సై ఏ. వసంత మాట్లాడుతూ దామరగిద్ద మండల ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజా సమస్యలు పరిష్కరించడం జరుగుతుందని, అత్యవసర సమయంలో ప్రజలు తమను సంప్రదించాలని ఎస్సై తెలిపారు

# పేటలో అధ్వానంగా రోడ్లు

## పట్టించుకుని పాలకవర్గం

**నారాయణపేట జిల్లా బ్యూరో (జనం సాక్షి):**

నారాయణపేట జిల్లా కేంద్రంలో ప్రధాన రహదారులు గోతులమయమై,మురుగు నీరు పారుతు ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. పట్టణంలో ముందుగా సి సి రోడ్లు వేసి తరువాత మిషన్ భగీరథ పైపు లైన్లు వేయడం కోసం వేసిన రోడ్లు తవ్వి రోడ్లను అల్లకల్లోలం చేశారు.తవ్విన రోడ్లను పుడ్చకుండ వదిలేయడంతో అలాగే డ్రైనేజీ నీరు, పైప్ లైన్ లీకేజీ నీరు రోడ్లపై పారుతుండడంతో ప్రజలు నానా అవస్థలు పడుతున్నారు. అయినా పూర్తి స్థాయిలో మిషన్ భగీరథ నీటిని అందించడం లేదని ప్రజలు వాపోతున్నారు. పట్టణంలోని శివాజీ నగర్, బాహార్ పెట్,సింగార్ బేస్, మహంకాళి విధి, సైకిల్ గేరీ, కుమ్మరివాడ, అశోక్ నగర్, కుర్వగేరి తదితర వీధుల్లో రోడ్లు అధ్వాన్నమై ప్రజలు నానా అవస్థలు పడుతున్నారనీ ప్రజలు ఆవేదన వ్యక్తం



చేస్తున్నారు. పేరుకే జిల్లా కేంద్రం,మున్సిపాలిటీ అయినప్పటికీ పాలకులు అధికారులు పట్టించుకోక పోవడం విచారకరమని ప్రజలు విమర్శిస్తున్నారు. కాగ జిల్లా కేంద్రంలో జిల్లా కలెక్టర్ తో పాటు ఉన్నత అధికారులు, మున్సిపల్ పాలక వర్గం ఉన్నా పట్టించుకోక పోవడం విచారకరమని వాపోతున్నారు.

## అధికారులు,పాలకవర్గం నిర్లక్ష్యం వీడాలి

### బిమున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ నందు నామాజీ

పట్టణంలో రోడ్లు,డ్రైనేజీ వ్యవస్థ పూర్తిగా అధ్వాన్నంగా మారినా అధికారులు,మున్సిపల్ పాలక వర్గం ఏమాత్రం పట్టించుకోక పోవడం విడ్డూరంగా ఉందని మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ నందు నామాజీ విమర్శించారు. పట్టణంలో రోడ్లు అధ్వాన్నంగా మారి కాలి నడకన వెళ్లేందుకు సైతం ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. మురుగు నీరు రోడ్ల పై పారుతూ పైప్ లైన్లు లీకేజీ కాడంతో మురుగు నీరు తాగుతూ ప్రజలు అనారోగ్యానికి గురి అవుతున్నారని ఆవేదన వ్యక్తంచేశారు.వెంటనే పట్టణ రోడ్లు, పారిశుద్ధ్యం సమస్యపై జిల్లా కలెక్టర్ స్పందించి చర్యలు తీసుకోవాలని కోరారు.

# కొత్త జిల్లాలతో తీరని సమస్యలు

## కనీస రహదారికినోచుకోని పల్లెలు



**ఆదిలాబాద్,జనవరి28 (జనంసాక్షి):** ఉమ్మడి జిల్లావ్యాప్తంగా అనేక గ్రామాల ప్రజలు నేటికీ రహదారి సౌకర్యానికి నోచుకోవడం లేదు. మంచినీటి కోసం గిరిజన గ్రామాలు అల్లాడుతున్నాయి. కొత్త జిల్లాల ఏర్పాటు వల్ల సమస్యలు దూరం కాలేదు. జిల్లాలను పునర్వ్యవస్థీకరించే ముందు ప్రజల అవసరాలను కూడా దృష్టిలో పెట్టుకోవాల్సి ఉంది. గత బిఆర్ఎస్ ప్రభుత్వం జిల్లాను ఏర్పాటు చేసినా సమస్యలను మాత్రం పరిష్కరించలేకపోయింది. నేటికీ అనేక గ్రామాలకు కాలిబాటలు కూడా లేవు. దీంతో ఇతర గ్రామాలకు వెళ్లడానికి నానా ఇబ్బందులు పడుతున్నారు. అత్యవసర సమయంలో ఇతర గ్రామాలకు వెళ్లాలన్నా, పంటలను విక్రయిద్దామన్నా కొండలను ఎక్కి దిగాల్సి వస్తుంది. రహదారి, తాగునీరు సౌకర్యం లేక తీవ్ర అవస్థలు పడుతున్నారు. కొత్తగా ఏర్పడ్డ ఈ జిల్లాలో సమస్యలు గుర్తించి వాటిని పరిష్కరించాలని స్థానిక గిరిజన సంఘాలు కోరుతున్నాయి. అనేక గిరిజన గ్రామాల్లో నేటికీ విద్యుత్ సౌక్యం లేకుండా పోయింది. ఇలాంటి గ్రామాల్లో అభివృద్ధి మాటెలా ఉన్నా అక్కడికి చేరుకోవడానికి దారులు కూడా లేవు. గిరి ప్లలెలకు రహదారి, విద్యుత్తు సౌకర్యం కల్పించ డానికి కృషి చేయాలని ఆదివాసీలు కోరుతున్నారు. ఆయా గూడాల్లోని గ్రామాల్లో నేటికీ బోరు మాత్రమే ప్రజల నీటి అవసరాలను తీరుస్తోంది. అనేక గ్రామాల్లో ఇప్పటికీ చెలిమెలు, వాగు నీటితోనే గొంతు తడుపుకొంటున్నారు. గిరిజనుల గ్రామాల్లో కనీస మౌలిక సదుపాయాలు కరవయ్యాయి. ప్రధానంగా అంటువ్యాధులు ప్రబలే ప్రమాదంతో పలుచోట్ల గ్రామీణులు నాటు వైద్యాన్ని ఆశ్రయిస్తున్నారు. దట్టమైన అడవుల్లో, మొనదేలిన రాళ్ల మధ్య నడుస్తూ బతుకుపోరాటం చేస్తున్నారు. చినుకు పడితే కాలు తీసి ముందుకు వేయలేని విధంగా బురద దారులు, వంతెనలు లేని అనేక గ్రామాల ప్రజలు వర్షాకాలం బాహ్య ప్రపంచానికి దూరం అవుతున్నారు. విద్యుత్ వెలుగులు, తాగు నీరు, రహదారులు వంటి సదుపా యాలు కొరవడిన గ్రామాల్లో ప్రజలు అవస్థలుపడటం పరిపాటిగా మారింది. ఓటర్లుగానే తప్పితే మనుషు లుగా తమను నాయకులు గుర్తించడం లేదంటూ గిరిజనులు వాపోతున్నారు. కొండకొనలతో సహజీవనం చేస్తూ, మౌలిక సదుపాయాలు కొరవడి అభివృద్ధికి ఆమడదూరంలో ఉన్న పల్లెలపై నేతలు దృష్టి సారించాల్సిన అవసరం ఉంది. గ్రామాలు ఏర్పడి దశాబ్దాలు గడుస్తున్నా నేటికీ విద్యుత్తు వెలుగులకు నోచుకో లేదు.

# గిరిజన బాలుడి మృతికి అధికారుల నిర్లక్ష్యమే కారణమా...?

- ప్రమాదవశాత్తు కాలువలో జారీపడి బాలుడి మృతి..
- బ్రిడ్జి నిర్మించాలని చెప్పిన అధికారులు వినలే..
- ఆదివాసి నవనిర్మాణ సేన వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షుడు కొర్స నరసింహమూర్తి..







**నూగూర్ వెంకటాపురం జనవరి 28 (జనంసాక్షి ):** తమ బిడ్డ బంగారు భవిష్యత్తుకు బాటలు వేయాలని కలలుగని,తాము కాయకష్టం చేస్తూ, భూమి తల్లిని నమ్ముకొన్న ఆ తల్లిదండ్రుల అల్లారు ముద్దుబిడ్డ,పాలబుగ్గల పసివాడిని చిరుప్రాయంలోనే మృత్యువు మింగేసింది. ఒంటిమామిడి గ్రామ ప్రజలు కాలువ అవతల వైపు వెళ్ళడానికి ఒక బ్రిడ్జి కట్టాలని ఎన్నిసార్లు చెప్పిన అధికారులు పట్టించుకోలే. మృత్యుకు హారాలుగా ఉన్న కాలువపై బ్రిడ్జి నిర్మాణం చేయాలని చెపితే పట్టించుకోలేదంటే....గిరిజన జీవన విధానం మెరుగుపరుస్తూ, వారికి రక్షణగా నిలవాల్సిన అధికారుల నిర్లక్ష్యమే గిరిజన బాలుడు మృతి కారణమన్న ఆరోపణలు మిన్నంటుతున్నాయి.

ఆ గిరిజన కుటుంబం ఇంట కన్నీటి కడగండ్లకుకారణమైన అధికారులు తమ నిర్లక్ష్యంతో గిరిజన సమాజం ముందు సిగ్గుతో తలదించుకోవాల్సిన తరుణం ఇది.ఆదివాసీలకు అభివృద్ధి పేరుతో కోట్ల రూపాయలు నిధులు వెచ్చిస్తున్నామన్న ప్రకటనలే తప్ప ఆచరణలో ఎక్కడ కనబడడం లేదు.

**విషయం పూర్వపరాల్లోకి వెళితే...**

వెంకటాపురం మండలంలోని బర్లగూడెం గ్రామ పంచాయతీ పరిధిలో ఉన్న ఒంటి మామిడి గ్రామంలో ఆదివారం విషాదం చోటు చేసుకున్నది. ఏడాదిన్నర వయసు ఉన్న మడకం మన్విత్ అనే బాలుడు ఆడుకుంటూ కాలువ దాటే క్రమంలో ప్రమాదవశాత్తు పాలెం వాగు ప్రాజెక్టు ప్రధాన కాలువలో జారి పడి మృతి చెందాడు.ఒంటి మామిడి గ్రామానికి చెందిన శ్యామల రామకృష్ణ,రాధ దంపతులకు మంజిత్, మాన్విత అనే ఇద్దరులు కుమారులు ఉన్నారు.చిన్న కుమారుడు మన్విత్ ఉదయం 9 గంటల సమయంలో ఆడుకోవడానికి వెళ్లి మృత్యువాత పడ్డాడు.తల్లిదండ్రులు వ్యవసాయ పనిలో నిమగ్నమై ఉండగా తమ కుమారుడు ఆడుకుంటూ కాలువలో పడి మృతి చెందినట్లు తెలుస్తోంది.గిరిజన బాలుడు మృతి నిర్లక్ష్యంతో కూడిన అధికారులు చేసిన హత్య.

– కొర్స నరసింహమూర్తి, ఆదివాసి నవనిర్మాణ సేన వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షుడు.పాలెంవాగు ప్రాజెక్ట్ లోపడి అధికారుల నిర్లక్ష్యంతో ఇప్పటి వరకు ఆరుగురు ఆదివాసీ బిడ్డలు చనిపోయారని కొర్స నర్సింహా మూర్తి ఆవేదన చెందారు. ఇవన్నీ ప్రభుత్వ నిర్లక్ష్యం వల్లనే జరుగుతున్నట్లు తెలిపారు. మన్విత్ మరణానికి కారణం ముమ్మాటికీ అధికారుల నిర్లక్ష్యమే అన్నారు.

ఒంటిమామిడి గ్రామ ప్రజలు కాలువ అవతల వైపు వెళ్ళడానికి ఒక బ్రిడ్జి కట్టాలని ఎన్నిసార్లు చెప్పిన అధి కారులు పట్టించు కోలేదని మండిపడ్డారు. ఇంకా ఎంతమంది చనిపోతే అధికారులలో చలనం వస్తోందని, ప్రభుత్వం మారిన అధికారుల పని తీరు మారలేదని ఆందోళన వ్యక్తం చేశారు. పాలెం వాగు కాలువ గ్రామానికి దగ్గరగా ఉన్న చోట ఫెన్సింగ్ ఏర్పాటు చేయాలని ప్రాజెక్ట్ అధికారులకు సూ చించారు. ఇలాంటి చర్యలు పునరావృతం కాకుండా అధికారులు కట్టుదిట్ట మైన చర్యలు చేప ట్టాలని,కొత్తగా ఏర్పడిన ప్రభుత్వం కూడా నిర్లక్ష్యంగా ఉన్న అధికారులపై దృష్టి పెట్టి వారిని కఠినంగా శిక్షించాలని, గిరిజనుల జీవన విధా నం పదేలా రక్షణ కల్పిస్తూ చర్యలు తీసుకోవాలి అన్నారు. చనిపోయిన మన్విత్ తల్లితండ్రులకు పది లక్షల రూపాయలు ఎక్స్ గ్రేసియా చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# వరంగల్ నుండి సైనిక్ స్కూల్‌ను తరలించొద్దు

### ఎమ్మెల్యే కడియం శ్రీహరి




**స్టేషన్ ఘన్పూర్, జనవరి 28, (జనంసాక్షి) :** ధర్మసాగర్ మండలం ఎల్కతుర్తి గ్రామంలో గత ప్రభు త్వం మంజూరు చేసిన సైనిక్ స్కూల్ ను రీ లోకేట్ పేరుతో సికింద్రాబాద్ కు తరలించవద్దని మాజీ ఉప ముఖ్యమంత్రి, ఎమ్మెల్యే కడియం శ్రీహరి రాష్ట్ర ప్రభు త్వాన్ని కోరారు. నియోజకవర్గ కేంద్రంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమా వేశంలో ఆయన మాట్లాడుతూ గత బిఆర్ఎస్ ప్రభుత్వం వరంగల్ నగరాన్ని విద్యా హబ్బుగా తీర్చి దిద్దడం కోసం కృషి చేసిందని అందులో భాగంగా హెల్త్ యూని వర్సిటీ, వెటర్నరీ కళాశాల,అగ్రికల్చర్ కళాశాల, మంజూరు చేయడం జరిగిందని ప్రస్తుతం నడు స్తున్నాయని అన్నారు. దీనితోపాటు ఎలుకతుర్తి గ్రామంలో సైనిక్ స్కూల్ ఏర్పాటు కోసం49 ఎకరాల భూమినికేటాయిం చి అగ్రిమెంట్ చేసుకుని నివేదిక కేంద్ర ప్రభుత్వానికి పంపించడం జరిగింది అన్నారు. తెలంగాణకు మరో సైనిక్ స్కూల్ కావాలని కేంద్ర ప్రభుత్వాన్ని సీఎం రేవం త్ రెడ్డి కోరినట్లుతెలిసిందని, కేంద్రం ఒప్పుకోకపోవడం తో వరంగల్ సైనిక్ స్కూల్ ను సికింద్రాబాద్ కు తరలిం చడానికి రాష్ట్ర ప్రభుత్వం చూస్తుందని దీనిని తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు. సైనిక్ స్కూల్ ను వరంగల్ లోనే ఉంచాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.మోస పూరిత ్హామీలతో గద్దెనెక్కిన కాంగ్రెస్ ప్రజా సంక్షేమాన్ని విస్మరిస్తున్నారని అన్నారు. జిల్లాపై మంత్రులకు ప్రేమ ఉంటే ముఖ్యమంత్రిని ఒప్పించి సహకరించాలని సూచించారు. బిఆర్ఎస్ ప్రభుత్వంలో మంజూరై చేపడు తున్నపనులను అంతరాయం కలుగ కుండా కొనసాగించేలా ముఖ్యమంత్రి సహక రించాలని కోరారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి అంచనా వేయకముందే మోసపూరిత మైన హామీలుఇచ్చి కాంగ్రెస్ పార్టీఅధికారంలోకి వచ్చిం దన్నారు. గ్రామాల్లో ఈనెల30తో ముగిస్తున్న సర్పంచు ల పదవి కాలాన్ని మరో ఆరు నెలలు కొనసాగించా లని అన్నారు. నియోజకవర్గానికి గత ప్రభుత్వం 280 కోట్ల పనులు మంజూరు చేస్తే వాటిని కొనసాగించ కుండా కాంగ్రెస్ ప్రభుత్వం రద్దు చేయాలని చూస్తున్నారని అన్నారు.ఈ సమావేశంలో రైస్ మిల్లర్స్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు బెలిదె వెంకన్న, ఎంపీటీసీలు బెల్లపు వెంకటస్వామి, గన్ను నరసింహులు, పురమని రజాక్, నాయకులు భూర్ల శంకర్, నీల గట్టయ్య, రాపోలు మధుసూదన్ రెడ్డి, తోట సత్యం, గట్టు రమేష్ గౌడ్, కందుల గట్టయ్య, ఐలోని సుధాకర్,పోకల నారాయణ, కనకం రమేష్,గుర్రం ఫాతికుమార్,దుంపల పద్మారెడ్డి, జీడి రమేష్, తదితరులు పాల్గొన్నారు.

# దళిత మహిళకు మద్దతు ఇవ్వడం కోసమే ఓటింగ్ లో పాల్గొనలేదు



**సూర్యాపేట ప్రతినిధి (జనంసాక్షి):** బహుజనులకు మద్దతు ఇవ్వడానికే తాము అసెంబ్లీ ఎన్నికలకు ముందు బిఎస్పిలో చేరామని సూర్యాపేట మున్సిపల్ 45వ వార్డు కౌన్సిలర్ గండూరి పావని కృపాకర్ అన్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని వారి నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ కొందరు కౌన్సిలర్లు తమ ఇంటి ముందు ఆందోళన చేయడం ద్వారా సూర్యాపేటలో భయానక వాతావరణం సృష్టిస్తున్నారని అన్నారు. గత పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో సూర్యాపేట ప్రశాంతంగా ఉందన్నారు.అగ్రవర్ణాలకు మున్సిపల్ చైర్మన్ పదవి పోవడం ఇష్టం లేకనే అవిశ్వాస తీర్మానానికి మద్దతు ఇవ్వలేదని తెలిపారు.బహుజనులకు మద్దతు ఇవ్వడానికే బిఎస్పిలో చేరామని, ఏనాడు డబ్బుకు ఆశపడలేదని, తాను దళిత చైర్ పర్సన్ అన్నపూర్ణకు మద్దతు ఇవ్వడంలో తప్పులేదని అన్నారు.తమ ఇంటిపై దాడి చేసిన వారిని శిక్షించాలన్నారు.తాను క్యాంప్ కు వెళ్లలేదని, ఎటువంటి డబ్బు తీసుకోలేదని చెప్పారు. బిఎస్పి నుండి తిరిగి బిఆర్ఎస్ పార్టీలో చేరనున్నట్లు చెప్పారు.



# బిఆర్ఎస్ పార్టీ భీమా కార్యకర్తలకు ధీమా

### మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు

**రాయపర్తి, జనవరి 28 (జనంసాక్షి):** రాయపర్తి మండలంలోని జింకరామ్ తండా గ్రామానికి చెందిన మాలోత్ ప్రశాంత్ ఇటీవల విద్యుత్ షాక్ తో మరణించగా అయనకు బిఆర్ఎస్ పార్టీ బీమా ఉన్నందున అతని భార్య మాలోత్ సునీతకు రెండు లక్షల చెక్కును మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు,ఎమ్మెల్యే లు కడియం శ్రీహరి,పల్ల రాజేశ్వరు రెడ్డిలు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీ ఎల్లప్పుడు కార్యకర్తలకు అండగా ఉంటుం దని తెలిపారు.ప్రజా సమస్యలపై పోరాటం చేస్తుందని అన్నారు.ఈ కార్యక్రమంలో రాయపర్తి ఎంపీపీ జినుగు అనిమి రెడ్డి,జడ్పీటీసీ రంగు కుమార్ గౌడ్,పిఎసిఎస్ చైర్మన్ జక్కుల వెంకట్ రెడ్డి,మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పూస మధు,మండల పార్టీ నాయకులు రత్నాకర్ రెడ్డి,దేవేందర్,పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

### తెలంగాణ వీరుడు కెసిఆర్ తెరాస అక్రమ కేసులకు భయపడేదిలేదు

# కాంగ్రెస్ బీజేపీ మిలాఖత్

- అందులో భాగంగానే కోదండరాం కి ఎమ్మెల్సీ
- 70లక్షల మందికి 11విడుతల్లో రైతు బంధు వేసాం
- ఇష్టం వచ్చినట్లు మాట్లాడుతున్న కాంగ్రెస్ నాయకులు
- తెరాస అక్రమ కేసులకు భయపడేదిలేదు..
- బయపడితే తెలంగాణ వచ్చేది కాదు..
- తప్పులను సరిదిద్దుకుందాం..
- జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి



**పాలకుర్తి జనవరి 28 (జనంసాక్షి):** జనగామ జిల్లా పాలకుర్తి నియోజకవర్గ కేంద్రంలోని బృందవన్ గార్డెన్ లో ఆదివారం మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ విస్తృత స్థాయి సమావేశంలో జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి పాల్గొని మాట్లాడారు.

**ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి పాయింట్స్ :**

-మనందరం అన్ని విషయాలు పంచుకునేదుకు వచ్చాం..ప్రజలకు కావాల్సినా పనులు చేయడంలో మా అందరి కన్నా మొదటి స్థానంలో ఉండేవారు..

-దాదాపు 170గ్రామాల్లో అనేక రకాలుగా అభివృద్ధి పనులు చేశారు..ఎన్ని పైసలు ఇచ్చినా పనిని చూసి ఓటు వేయాలి..రాజకీయం అంటే సేవాభవం..ఇంత మంచి నాయకుడిని కోల్పోయినందుకు ప్రజలందరూ బాధపడాలని ఈ సందర్భంగా గుర్తు చేశారు.

-గత ప్రభుత్వం 1.75 లక్షల ఉద్యోగాలు భర్తీ చేసింది..

-ఎమ్మెల్సీగా కోదండరాం ఓకే చేసిన గవర్నర్, దాసోజు శ్రావణ్ ను ఎందుకు ఒప్పుకోలదని ప్రశ్నించారు. మేధావులు, ప్రజాస్వాముకవాదులు ఇది ఖండించాలి.. కాంగ్రెస్, బీజేపీ మిలాఖత్ అని అర్థం అవుతుందన్నారు.. దాసోజు శ్రవణ్ ఇంటలరక్చువల్ కాకుండ కోదండరామ్ ఎలా అయ్యారని పేర్కొన్నారు. ఎమ్మెల్సీ షెడ్యూల్ రెండు విడతలుగా ఇవ్వడమే మిలాఖత్ అవ్వడం అని క్లియర్ గా అర్థమైందన్నారు.

-ఇక కాళేశ్వరం మీద పచ్చి అబద్ధాలు మాట్లాడుతు న్నారని ఆరోపించారు. అసలు ఆ ప్రాజెక్టుపై కాంగ్రెస్ మంత్రులకు అవగాహన లేదన్నారు. మంత్రి కొండా సురేఖ గారు 1.25 లక్షల ఎకరాలకు నీళ్లు విడుదల చేశామని చెబుతుంటే.. మరొక మంత్రి 50 వేల ఎకరాలకు కూడా నీళ్లు రాలేదు అంటున్నారు. అధికారం వచ్చిందని ఇష్టం వచ్చినట్లు మాట్లాడుతున్నారు..

-రాష్ట్రంలో 70లక్షలు మందికి 11విడుతాల్లో రైతు బంధు వేసాము..

-2014ముందు పాలకుర్తి నియోజకవర్గం ఎలా ఉంది.. ఇప్పుడు ఎలా ఉందని ప్రజాలందరూ గమనించాలి..

-ఒక సీఎం స్థానంలో ఉండి కెసిఆర్ గారిని సన్యాసి, పిసికేస్తా, బొంద పెడతానని..ఒక మంత్రి చెప్పుతో కొడతా అని ఇష్టం వచ్చినట్లు బూతులు మాట్లాడుతున్నారు..

-తెలంగాణ వస్తే ఉద్యోగం, నీళ్లు వస్తాయని ప్రతి ఒక్కరూ ఉద్యమంలో పాల్గొన్నారు..తప్పా పదవుల కోసం మాత్రం కాదని ఈ సందర్భంగా గుర్తు చేశారు..

-ఏనాడు పది సం.లలో ఒకరి మీద కేసు పెట్టాలి..నష్టం చేయాలని ఎప్పుడు కెసిఆర్ గారు ప్రవర్తంచలేదు..

-తెలంగాణ వీరుడు కెసిఆర్ తెరాస అక్రమ కేసులకు భయపడేదిలేదు. ఇలాంటి అక్రమ కేసులకు బయపడితే తెలంగాణ వచ్చేది కాదు.

-తప్పులు చేయడం సహజం..వాటిని దిద్దుకోవడం బాధ్యత మనది

-వరంగల్ జిల్లా ఉద్యమంలో ప్రధమ స్థానంలో ఉంది.ఈ ఉమ్మడి జిల్లాలోనే పెద్ద పెద్ద నాయకులు ఉన్నాయి..

-జనగామలో నన్ను కూడా ఇబ్బంది గురి చేస్తున్నారు. అయినప్పటికీ జనగాం మున్సిపల్ లో పరిధిలో తిపికొట్టాం...చేర్యాలలో ఓడించినం..

# గడ్డం సమ్మయ్యను సన్మానించిన మాజీ మంత్రి ఎర్రబెల్లి..



**దేవరుప్పుల ,జనవరి 28 (జనంసాక్షి ):** దేవరుప్పుల మండలం, అప్పిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన చందు యక్షగాన కళాకారుడు గడ్డం సమ్మయ్యకు పద్మశ్రీ అవార్డు రావడంతో మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆరోగ్యశ్రీ ట్రస్ట్ మాజీ చైర్మన్, మాజీ ఎమ్మెల్యే నెమరుగమ్ముల సుధాకర్ రావు వారి ఇంటికి వెళ్లి పుష్పగుచ్చం అందించి శాలువాతో ఘనంగా సన్మానించి,పారితోషికాన్ని బహూకరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సమ్మయ్యకు పద్మశ్రీ అవార్డు రావడం సంతోష దాయకమని,అంతరించిపోతున్న గ్రామీణ కళలను ప్రోత్సహించవలసిన బాధ్యత మన అందరిపై ఉందని,రాబోవు తరాల వారికి గ్రామీణ కళలను తెలిపాల్సిన అవసరం ఉందని అన్నారు.ఈ కార్యక్రమంలో వారి వెంట బిఆర్ఎస్ పార్టీ నాయకులు బబ్బురి శ్రీకాంత్ గౌడ్ ఏల సోమ సుందర్ కోతి ప్రవీణ్ చింత రవి వంగ అర్జున్ గడ్డం రాజు యాదగిరి బిఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు తదితరులు ఉన్నారు.

# పోష్టర్లను ఆవిష్కరించిన ఎమ్మెల్యే



**ఖానాపూర్ జనవరి 28 (జనంసాక్షి):** అల్ప సంఖ్య కులాల ప్రవేశానికి గాను పట్టణంలోని మైనార్టీ పాఠశాలలో విద్యార్థుల ప్రవేశానికి సంబంధించిన పోస్టర్లను ఎమ్మెల్యే వెడ్మా బొజ్జు పటేల్ ఆవిష్కరించారు. శనివారం రాత్రి క్యాంపు కార్యాలయంలో పోస్టర్లను ఆవిష్కరించిన సందర్భంగా ఆయన మాట్లాడారు. నాణ్యమైన విద్యను అభ్యసించాలంటే ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకోవాలని విద్యార్థులకు సూచించారు. 2024-25 విద్యా సంవత్సరానికి గాను నాణ్యమైన విద్య కోసం ప్రభుత్వ పాఠశాలల్లో అడ్మిషన్ తీసుకోవాల్సిందిగా ఆయన తల్లిదండ్రులకు సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది పర్వేజ్, కాంగ్రెస్ పార్టీ మండల శాఖ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు దొనికేని దయానంద్, షబ్బీర్ పాషా, సుర్జాపూర్ ఎంపీటీసీ జంగిలి శంకర్, కాంగ్రెస్ పార్టీ మైనార్టీ సెల్ మాజీ మండల అధ్యక్షుడు మీర్జా బేగ్, నాయకులు సలీం ఖాన్, సచిన్, జహీర్, తదితరులు పాల్గొన్నారు.

# నిష్పక్షపాతంగా టీఎస్పీఎస్సి ద్వారా నియామకాలు చేపడతాం

## రాష్ట్ర ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క



**ఖమ్మంజిల్లా బ్యూరో, జనవరి 28(జనంసాక్షి)**
ప్రజల సంపదకు సంరక్షకులుగా వుంటూ, ప్రజల కోసం ఖర్చు పెట్టే బాధ్యతగా ఉంటామని రాష్ట్ర ఉపముఖ్యమంత్రి, ఆర్థిక, ఇంధనశాఖామంత్రి మల్లు భట్టి విక్రమార్క అన్నారు. ఉపముఖ్యమంత్రి మధిర, చింతకాని మండలాల్లో పర్యటించి పలు అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవాలు చేశారు. మధిర మండలం బయ్యారం గ్రామంలో రూ. 20 లక్షల వ్యయంతో నిర్మించిన గ్రామ పంచాయతీ భవనం, చిలుకూరు గ్రామంలో మండల పరిషత్ ప్రాథమిక, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల్లో అదనపు తరగతి గదులు, డిజిటల్ తరగతి గదులు, నిదానపురం గ్రామంలో రూ. 20 లక్షల వ్యయంతో నిర్మించిన ప్రాథమిక ఆరోగ్య ఉపకేంద్ర భవనం, చింతకాని మండలం నాగులవంచ గ్రామంలో రూ. 22 లక్షలతో నిర్మించిన రైతు వేదిక భవనం, చినమండవ గ్రామంలో రూ. 20 లక్షల వ్యయంతో నిర్మించిన ప్రాథమిక ఆరోగ్య ఉపకేంద్ర భవనం, కోదుమూరు గ్రామంలో రూ. 1.50 కోట్లతో నిర్మించిన 33/11 కెవి విద్యుత్ ఉపకేంద్రం, రూ. 16 లక్షల వ్యయంతో నిర్మించిన గ్రామ పంచాయతీ భవనాలకు ఉపముఖ్యమంత్రి ప్రారంభోత్సవాలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రాష్ట్రంలో పాదయాత్ర చేసి, ప్రజల సమస్యలు తెలుసుకొని, వాటి పరిష్కారానికి మేనిఫెస్టో రూపొందించినట్లు తెలిపారు. వచ్చింది ఇందిరమ్మ రాజ్యమని, ప్రజల ప్రభుత్వమని, ప్రతి అణా పైసా ప్రజలకే చెందాలని అన్నారు. ఆరు గ్యారంటీలు ఇచ్చామని, అందులో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, పేదల ఆరోగ్యానికి పెద్ద పీట వేస్తూ, ఆరోగ్యశ్రీ పరిమితిని రూ. 10 లక్షలకు పెంచామని ఆయన తెలిపారు. కొద్ది రోజుల్లో మరో రెండు హామీలు అమలుచేయనున్నట్లు ఆయన అన్నారు. ప్రజలకు జవాబుదారితనంగా ఉంటామన్నారు. ప్రజాస్వామ్యంలో ప్రతిపక్షాలు, ప్రశ్నించే వారు ఉండాలని, అధికారంలోకి రాగానే ధర్నా చౌక్ తెరచినట్లు ఆయన తెలిపారు. ప్రజాస్వామ్యంలో ప్రజల కొరకు పాలన ఉండాలన్నారు. వ్యవస్థలన్ని ప్రజలకు జవాబుదారితనంగా ఉండాలని, ప్రతి పౌరునికి వ్యవస్థలు తన కోసం ఉన్నాయనే భావన కలగాలని అన్నారు. సంపద సృష్టిస్తామని, సంపదను ప్రజలకు పంచుతామని ఆయన తెలిపారు. సంపద సృష్టికి ప్రణాళికలు చేస్తామని, ప్రణాళికాబద్ధంగా గ్రామ స్థాయి నుండి రాష్ట్ర స్థాయి వరకు ఏ విధంగా అభివృద్ధి చేయాలో చేపడతామని అన్నారు. రాబోయే 20 సంవత్సరాలకు గ్రామ, మండల, జిల్లా, రాష్ట్ర ప్రణాళిక చేసి, ప్రజల ముందు ఉంచుతామన్నారు. ఐటి, వ్యవసాయం, విద్య, వైద్యం తదితర అన్ని రంగాలలో అభివృద్ధి చెందేలా చర్యలు చేపడతామన్నారు. సంక్షేమ రంగంలో పెన్షన్లు, విద్యలో ఆంగ్ల మాధ్యమం, ప్రపంచీకరణకు దీటుగా కళాశాలల్లో విద్యా బోధన, స్కిల్ డెవలప్మెంట్ విశ్వవిద్యాలయాలు ఏర్పాటు చేస్తామన్నారు. ప్రతి సంవత్సరం ఉద్యోగ క్యాలెండర్ ప్రకటిస్తామని, నిష్పక్షపాతంగా టీఎస్పీఎస్సి ద్వారా నియామకాలు చేపడతామన్నారు. అభివృద్ధి, సంక్షేమానికి కట్టుబడి, ప్రజలు కోరుకునే, ప్రజలు మెచ్చే విధంగా ప్రజలకు సేవ చేస్తామని ఉపముఖ్యమంత్రి అన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు బి. సత్యప్రసాద్, డి. మధుసూదన్ నాయక్, జెడ్పి సిఇఓ అప్పారావు, జిల్లా పంచాయతీ అధికారి హరికిషన్, జిల్లా విద్యాధికారి సోమశేఖరశర్మ, జిల్లా వైద్య ఆరోగ్య అధికారిణి డా. బి. మాలతి, జిల్లా వ్యవసాయ అధికారిణి విజయనిర్మల, డిఆర్డీవో విద్యాచందన, పంచాయతీ రాజ్ ఎస్ఇ చంద్రమౌళి, ఆర్ అండ్ బి ఎస్ఇ శ్యామప్రసాద్, విద్యుత్ శాఖ ఎస్ఇ సురేందర్, అధికారులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



## దర్గాలో చాదర్ ను సమర్పించి ప్రత్యేక ప్రార్థనలు చేసిన మంత్రి తుమ్మల నాగేశ్వర రావు

**ఖమ్మంటౌన్, జనవరి 28 (జనంసాక్షి)**
ఈ రోజు ఖమ్మం ఖమ్మం నగరంలోని ట్యాంక్ బండ్ వద్ద ఉన్న "హజ్రతత్ సయ్యద్ యాకూబ్ షావలీ" దర్గాలో జరుగుతున్న ఉర్సు ఉత్సవాల్లో రాష్ట్ర వ్యవసాయ, చేనేత, సహకార, మార్కెటింగ్ శాఖ మంత్రి వర్యులు తుమ్మల నాగేశ్వరరావు గారు పాల్గొన్నారు... ఈ సదర్భంగా దర్గాలో చాదర్ ను సమర్పించి ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు.. ఈ కార్యక్రమంలో దర్గా ముజవార్ షేక్ హబీబున్, సల్మాన్, సాహెబ్ హుస్సేన్, నాగుల్ మీరా, ఖాజా మీయ, యూత్ కాంగ్రెస్ నాయకుల అశ్రీఫ్,ఖదీర్,జాకీర్, నవాజ్, షబ్బీర్, సోహెల్ తదితర ముఖ్య నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# మిల్లు మాయాజాలం..

## రైతుల కష్టం వృధా అవటం ఖాయం..



**దమ్మపేట జనవరి 28 (జనంసాక్షి):**
దమ్మపేట మండల కేంద్రానికి చెందిన ఒక మిల్లు యజమాని తన తెలివితేటలతో రైతుల కష్టాన్ని సొమ్ము చేసుకుంటూ తన అక్రమ లాభార్జనను వ్యాపారం పేరుట వెచ్చిస్తూ అంచెలంచెలుగా ఎదుగుతున్నాడు. రైతు కష్టపడి చమటోడ్చి పండించిన ధాన్యాన్ని తన కుటుంబ అవసరాల నిమిత్తం మిల్లుకు చేర్చగా కాటా వేయకుండా మిషనరీలలో పోసి తనకు నచ్చిన విధంగా రైతులకు ముట్ట చెబుతున్నాడు. ఇదేంటని బాదిత వ్యక్తి అడగగా ఇష్టమైతే తీసుకెళ్లండి కష్టమైతే మానేయండి అని ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తూ మీ వడ్లు పోసినప్పుడు మిషనరీలు మూడు నాలుగు సార్లు జామ్ అయ్యాయని ఆ సమయంలో 10 నుంచి 20 కేజీల బియ్యం ఆగిపోయి ఉండొచ్చని నాకు నచ్చిన విధంగా ఇస్తానని సమాధానం చెబుతూ ఇస్టారీతిన వ్యవహరిస్తున్నాడు. మిల్లు యజమాని రైతుల వద్ద నొక్కేసిన బియ్యాన్ని తానే స్వయంగా ఒక దుకాణం ఏర్పాటు చేసుకొని అమ్మటం కొసమెరుపు. 70 కేజీల వడ్లు బస్తాలకు ఐదు నుంచి పది కేజీల బియ్యాన్ని సైడ్ చేస్తూ రోజుకి 100 బస్తాల వడ్లులో సుమారుగా 500 నుంచి 600 కేజీల బియ్యాన్ని పక్కదారి మళ్లీస్తూ సుమారుగా 20 నుంచి 25 టిక్కీలా బియ్యాన్ని రైతుల వద్ద నుంచి సొమ్ము చేసుకుంటున్నాడు మండల కేంద్ర0లో ఇంతటి తతంగం జరుగుతున్న అధికారులకు చర్యలు తీసుకుంటారో లేదో వేచి చూడాలి.




# సూర్యాపేటలో ఉద్రిక్తత..



- అవిశ్వాస తీర్మానంకు మద్దతు తెలిపి హాజరు కాలేదని...
- కౌన్సిలర్ పావని కృపాకర్ ఇంటి ముందు అసమ్మతి కౌన్సిలర్ల ఆందోళన
- ఇరువర్గాల మధ్య తోపలాట
- కౌన్సిలర్ నిఖిల దిలీప్ రెడ్డి తలకు గాయం..



**సూర్యాపేట ప్రతినిధి (జనంసాక్షి):**
సూర్యాపేట మున్సిపల్ చైర్ పర్సన్, వైస్ చైర్మన్ లపై ప్రవేశపెట్టిన అవిశ్వాస తీర్మానం విగిపోవడం ఆదివారం జిల్లా కేంద్రంలో తీవ్ర ఉద్రిక్తతలకు దారి తీసింది. అవిశ్వాస తీర్మానంకు మద్దతు తెలిపి, అవిశ్వాస తీర్మానంపై సంతకం చేసి చివరిలో వ్యతిరేకించిన కౌన్సిలర్ కు, అవిశ్వాస తీర్మానాన్ని ప్రవేశపెట్టిన అసమ్మతి కౌన్సిలర్ల మధ్య పరస్పర దాడులు, తోపులాట జరగడంతో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. సూర్యాపేట మున్సిపాలిటీలో మొత్తం 48 వార్డుల కౌన్సిలర్లకు గాను అవిశ్వాసానికి మద్దతుగా 32 మంది కౌన్సిలర్లు సంతకాలు పెట్టి అవిశ్వాస తీర్మానాన్ని ఈ నెల 10న జిల్లా కలెక్టర్ ఎస్. వెంకట్రావును కలిసి అందజేశారు. ఈనెల 27న శనివారం అవిశ్వాస తీర్మానంపై ఓటింగ్ జరిగింది. అయితేఅవిశ్వాస తీర్మాన నోటీసుపై సంతకం చేసి మద్దతు తెలిపిన 45వ వార్డ్ కౌన్సిలర్ గండూరి పావని కృపాకర్ సమావేశానికి ముందు అసమ్మతి కౌన్సిలర్ల నుండి విడిపోవడంతో అవిశ్వాస తీర్మానం వీగిపోయింది. అవిశ్వాస తీర్మాన ఓటింగ్ కు మున్సిపల్ కౌన్సిలర్లు ఎవరూ కూడా హాజరు కాకపోవడంతో సాయంత్రం వరకు సమయం ఇచ్చిన సూర్యాపేట మున్సిపాలిటీ ప్రిసైడింగ్ ఆఫీసర్, జిల్లా కలెక్టర్ వెంకట్రావు అవిశ్వాసం వీగిపోయినట్లు ప్రకటించారు. శనివారం సాయంత్రం జిల్లా కేంద్రానికి చేరుకున్న అసమ్మతి కౌన్సిలర్లు విలేకరుల సమావేశం నిర్వహించి తమతో కలిసి రాని గండూరి పావని కృపాకర్ అవిశ్వాస తీర్మానానికి మద్దతు తెలిపి మోసం చేశారన్నారు. ఆదివారం అసమ్మతి కౌన్సిలర్లు జిల్లా కేంద్రంలోని విద్యానగర్ లో కౌన్సిలర్ గండూరి పావని కృపాకర్ ఇంటి ముందు తమ నిరసన వ్యక్తం చేసి ఆందోళన నిర్వహించారు. కోడిగుడ్లు విసరడంతో ఉద్రిక్త పరిస్థితులకు దారి తీశాయి. గండూర్ పావని కృపాకర్ కు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈలోపుగా మున్సిపల్ చైర్ పర్సన్ అనుకూల బీఆర్ఎస్ వర్గాలు కూడా గండూరి పావని కృపాకర్ కు మద్దతుగా అక్కడికి చేరుకోవడంతో అసమ్మతి కౌన్సిలర్లకు తోపులాటలు జరిగింది. ఈ దాడిలో కౌన్సిలర్ కొండపల్లి నిఖిలకు తలకు గాయమైంది. దీంతో కోపోద్రిక్తులై పరస్పరం ఇరు వర్గాలు దాడి చేసుకోవడంతో రంగంలోకి దిగిన పోలీసులు పరిస్థితులు చక్కదిద్ది ఇరువర్గాలను చెదరగొట్టారు. ఇరు వర్గాల ఘర్షణ నేపథ్యంలో బారీగా పోలీసులు మోహరించి ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా బందోబస్తు చేపట్టారు.

# నేను పక్కా లోకల్

## ప్రజాసేవకే తమ జీవితం అంకితం..

### ఎమ్మెల్యే మట్టా రాగమై స్పష్టం

**కల్లూరు జనవరి 28(జనం సాక్షి)**
నేను పక్కా లోకల్ మా ఇంటి తలుపులు ఎప్పుడూ తెరిచే ఉంటాయి, ప్రజలకుఏ సమస్య వచ్చినా నేరుగా వచ్చి తనను కలవచ్చని, ప్రజాసేవకే తమ జీవితం అంకితం అని సత్తుపల్లి ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ స్పష్టం చేశారు. ఆదివారం కల్లూరు మండల పరిధిలోని హానుమాతండ గ్రామపంచాయతీ సర్పంచ్ ధారావత్ మోహన్ నాయక్ అభినందన ఆత్మీయ సన్మాన కార్యక్రమం హానుమా తండా, గన్యా తండా, లక్ష్మా తండా గ్రామాల గిరిజన ప్రజలు, బంధుమిత్రులు శ్రేయోభిలాషుల ఆధ్వర్యంలో అత్యంత కోలాహలంగా జరిగింది. సర్పంచ్ ధారావత్ మోహన్ అభినందన సన్మాన కార్యక్రమం లో ముఖ్య అతిథిగా సత్తుపల్లి ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి, మండలకాంగ్రెస్ పార్టీ శ్రేణులతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా జరిగిన సభలో ఎమ్మెల్యే మట్టరాగమై మాట్లాడారు. తొలిసారిగా గిరిజన పంచాయతీగా ఏర్పడిన హనుమ తండా గ్రామం, పంచాయతీ సర్పంచ్గా విజయం సాధించిన ధారావత్ మోహన్ ఐదు సంవత్సరాల తన పదవీకాలంలో ప్రజలందరి భాగస్వామ్యంతో అనేక అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు చేపట్టి గ్రామాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దారని పేర్కొన్నారు. పంచాయతీ పరిధిలోని ప్రజలందరూ తమ పంచాయతీ సర్పంచ్ మోహన్ నాయక్ కు అభినందన ఆత్మీయ సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేయటం అభినందనీయమని అన్నారు. హనుమా తండా గ్రామ ప్రజలు తనను ఆడపడుచు గా గౌరవించి ,సత్తుపల్లి అసెంబ్లీ ఎన్నికల్లో తనను ఎమ్మెల్యేగా గెలిపించినందుకు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. గ్రామంలోని రైతుల సాగులో ఉన్నటువంటి భూ సమస్యలకు సంబంధించి జిల్లా మంత్రి తుమ్మల ,పొంగులేటి దృష్టికి సమస్యను తీసుకెళ్లి అదేవిధంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో చర్చించి అసెంబ్లీలో సమస్యపై మాట్లాడతానని తెలిపారు. సాధ్యమైనంతవరకు ప్రభుత్వ నిబంధనల మేరకు రైతులు సుదీర్ఘకాలంగా సాగు చేసుకుంటున్న భూములకు చట్టబద్ధత ప్రకారంగా పట్టా హక్కులు కల్పించేందుకు తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. త్వరలో జరగనున్న పార్లమెంటు ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధిష్టానం నిర్ణయం మేరకు ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థికి హస్తం గుర్తుపై ఓట్లు వేసి గెలిపించేందుకు మనమందరం సమిష్టిగా కృషి చేయాలని , కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చే విధంగా రాహుల్ గాంధీని ప్రధానమంత్రిని చేసేందుకు ప్రజలంతా ఐక్యంగా కాంగ్రెస్ పార్టీకి మద్దతు తెలపాలని ప్రజలకు పిలుపునిచ్చారు. అనంతరం సర్పంచ్ ధారావత్ మోహన్ మాట్లాడుతూ తొలి గిరిజన గ్రామపంచాయతీ హనుమ తండా సర్పంచ్ గా తనను గెలిపించిన గ్రామ ప్రజలందరికీ ధన్యవాదాలు తెలిపారు. ఐదు సంవత్సరాల తన పదవీకాలంలో ప్రజలంతా తనకు తోడ్పాటునందించారని ప్రజల భాగస్వామ్యంతో, అధికారుల సహకారంతో ప్రభుత్వపరంగా వచ్చిన నిధులను సద్వినియోగంపరిచి గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పరిచినట్లు తెలిపారు. తనను ఆదరించి అండగా నిలబడిన ప్రజల రుణం తీర్చుకోవాలని సదుద్దేశంతో చిరుకానుకగా 400 మంది మహిళలకు చీరే సారే పంపిణీ చేసి గౌరవించేందుకు శ్రీకారం చుట్టినట్లు తెలిపారు. ఈ సందర్భంగా మహిళలకు చీరలను ఎమ్మెల్యే చేతుల మీదుగా అందజేశారు. అనంతరం సర్పంచ్ ధారావత్ మోహన్, నాగమణి దంపతులను ఎమ్మెల్యే మట్ట రాగమై శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఇదే సందర్భంలో ఎమ్మెల్యే మట్టా రాగమయిని సర్పంచ్ దంపతులు ,గ్రామస్తులు శాలువాలతో ఘనంగా సత్కరించారు .గ్రామస్తులుబంధుమిత్రులు ,శ్రేయోభిలాషులు సర్పంచ్ మోహన్ నాయక్ దంపతులను, పంచాయతీ పాలకవర్గం సభ్యులను, పూలమాలలు శాలువాలతో ఘనంగా సత్కరించి అభినందించారు అభినందన ఆత్మీయ సన్మాన సభ కార్యక్రమానికి మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు , కార్యకర్తలు,అభిమానులతో పాటు హానుమా తండా పంచాయతీ పరిధిలోని ప్రజలందరికీ సర్పంచ్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున విందు భోజన ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ ఉప సర్పంచ్ బానోత్ సురా నాయక్, కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు మాజీ ఎంపీపీ అత్తులూరి రంగారెడ్డి మాజీ సర్పంచ్ లక్కినేని కృష్ణ, జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు పసుమర్తి చందర్రావు, భాగం ప్రభాకర్ చౌదరి, జాతీయ బీసీ సంక్షేమ సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ లింగన్న బోయిన పుల్లారావు,జిల్లా మత్స్య సహకార సంఘం మాజీ అధ్యక్షులు మరసకట్ల బాలశౌరి, కల్లూరు మేజర్ గ్రామపంచాయతీ మాజీ వార్డు సభ్యులు బొల్లం రామారావు, మట్టా రామకృష్ణ గౌడ్. జిల్లా మైనార్టీ సెల్ జాయింట్ సెక్రెటరీ షేక్ బాజీ,మాజీ ఎంపీటీసీలు జిల్లెల కృష్ణారెడ్డి, అంకిరెడ్డి సత్యనారాయణరెడ్డి,మండల కాంగ్రెస్ నాయకులు,కె.వి.ఆర్ చౌదరి, ఆలకుంట నరసింహారావు, ఏనుగు సత్యంబాబు, నోటి కృష్ణారెడ్డి, గూగులోతు ప్రసాద్ నాయక్, భానోత్ సైదేశ్వర నాయక్, ధారావత్ రవికుమార్ నాయక్, బానోతు లాల్ సింగ్ నాయక్, గూగు లోతు బాల నాయక్, బానోత్ చందులాల్ ,శివాజీ నాయక్, శివకుమార్ నాయక్ ,భూక్య కృష్ణ , తదితరులు పాల్గొన్నారు.





# మైనారిటీ మంత్రిని నియమించాలి

## భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మైనారిటీ అధ్యక్షులు ఎం డి. యాకుబ్ పాషా



**చంద్రుగొండ జనవరి 29 ( జనంసాక్షి ):**
నూతనంగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వ క్యాబినెట్ లో ముస్లీం వర్గానికి చెందిన వారిని మైనారిటీ మంత్రిగా వెంటనే నియమించాలని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మైనారిటీ అద్యక్షుడు ఎం.డీ యాకూబ్ పాషా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని ఆదివారం ఒక ప్రకటనలో కోరారు. గత పదేండ్ల బి.ఆర్.ఎస్ పాలనలో మైనారిటీ మంత్రిని నియమించని కారణంగా అనేక మైనారిటీ సమస్యలు పరిష్కారానికి నోచుకోలేదన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న మైనార్టీ గురుకులాలు ఇరుకు గదులు కిరాయి భవనాలు అసౌకర్యాల మధ్య నడుస్తున్నాయని,నేటివరకు రాష్టంలో ఎక్కడకూడా మైనారిటీ గురుకుల డిగ్రీ కళాశాలు ఏర్పాటు చేయలేదని, నిరుద్యోగులకు ఒక్క మైనార్టీ స్టడీ సర్కిళ్లు కూడా లేవని,రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న వక్ఫ్ భూములను సర్వే చేయించడం తో పాటు వక్ఫ్ ట్రిబ్యునల్ ఏర్పాటు చేయాలని,డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్టం ఏర్పడ్డాక వక్ఫ్ బోర్డు, మైనారిటీ సంక్షేమ శాఖలలో ఉద్యోగ నియామకాలు జరగలేదని, రాష్ట్ర వ్యాప్తంగా గల ప్రభుత్వ ఉర్దూ మీడియం పాఠశాలల్లో ఉర్దూ టీచర్ ల నియామకాలు చేపట్టలేదని, గత ప్రభుత్వ పదేళ్ల పాలన లో కేవలం రెండు సార్లు మాత్రమే అరకొరగా మైనారిటీ రుణాలు ఇచ్చారన్నారు. ప్రభుత్వ ఉర్దూ మీడియం స్కూల్స్ ను ఇంగ్లీష్ మీడియం పాఠశాలలుగా మార్చి ఉర్దూ భాషను కనుమరుగు చేస్తున్నారని ఆరోపించారు. వచ్చే బడ్జెట్ సమావేశాల లోపు మైనారిటీ మంత్రితో పాటు పలు మైనారిటీ నామినేటెడ్ పదవులను భర్తీ చేయాలని కోరారు. తద్వారా మైనార్టీల సమస్యలు పరిష్కారం అవుతాయని అభిప్రాయం వ్యక్తం చేశారు.

# 5 లక్షల కోట్ల ఆర్థిక వ్యవస్థ సాధ్యమే

## భారత కార్పొరేట్ల ధీమాడెలాయిట్ సర్వే




**దిల్లీ జనం సాక్షి:**
మన ఆర్థిక వ్యవస్థ 5 లక్షల కోట్ల డాలర్లకు చేరడం సాధ్యమేనని భారత కార్పొరేట్లు ధీమా వ్యక్తం చేశారు. మౌలిక రంగ పెట్టుబడులు, అదనపు సంస్కరణలు, టెక్నాలజీ వినియోగం పెరిగేందుకు కేంద్ర ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు ఇందుకు దోహదపడతాయని డెలాయిట్ తౌచీ తోమత్సు ఇండియా ఎల్ఎల్పీ చేసిన సీఎక్స్ఓ సర్వేలో పేర్కొంది. వచ్చే ఆర్థిక సంవత్సరంలో బలమైన ఆర్థికాభివృద్ధి ఉంటుందని వ్యాపార ప్రముఖులు భావిస్తున్నారు. 2024-25లో వృద్ధి 6.5% కంటే అధికంగా ఉండొచ్చని దాదాపు 50% మంది కార్పొరేట్లు అంచనా వేస్తున్నారు. అధిక వృద్ధిని ఆశిస్తున్న రంగాల్లో ఆటోమోటివ్ (50%), వినియోగదారులు, రిటైల్ (66%), టెక్నాలజీ, మీడియా, టెలికాం (47%), ఇంధన, వనరులు, పరిశ్రమలు (44%) ఉన్నాయి. 'ప్రభుత్వ చర్యలు, వాణిజ్య సంబంధాలు పెరగడం, లాజిస్టిక్స్ వ్యయాలు తగ్గడం, పారిశ్రామికోత్పత్తి పెంచేందుకు విధానాలు వంటివి కలిసొస్తున్నాయి. వినియోగదారుల ప్రాధాన్యాలు మారడంతో ద్వితీయ, తృతీయ శ్రేణి నగరాల్లో బలమైన గిరాకీ నమోదవుతోంది' అని డెలాయిట్ పేర్కొంది. వినూత్నత, పరిశోధనలకు అంతర్జాతీయ కేంద్రంగా భారత్ తన స్థానాన్ని బలోపేతం చేసుకునేందుకు సిద్ధంగా ఉంది. సెమీ కండక్టర్ పరిశ్రమ గణనీయమైన వృద్ధి సాధించే అవకాశం ఉంది. స్థానిక కంపెనీలకు పరిశోధన, అభివృద్ధి తోడ్పాటు ఇవ్వాలని 64% మంది అభిప్రాయపడ్డారు. మేధోసంపత్తి హక్కులకు విధానాలు తీసుకురావాలని 57% మంది భావిస్తున్నారు. ఇటువంటి చర్యలతో భారత్‌లో పెట్టుబడులు, పోటీతత్వం పెరుగుతాయని అంటున్నారు. కొత్త వ్యాపారాలకు కృత్రిమ మేధ (ఏఐ) కీలకంగా మారింది. వృద్ధికి అసాధారణమైన అవకాశాలను కూడా అందిస్తోంది. 99% వ్యాపారాలు ఏఐను అందిపుచ్చుకోవాలని చెబుతున్నాయి. ఏఐ వినియోగాన్ని నియంత్రించాలని, అనైతిక విధానాలకు కళ్లెం వేయాలని 70% వినియోగ, రిటైల్ వ్యాపారాలు ప్రభుత్వాన్ని కోరాయి. పరిశ్రమ 4.0 టెక్నాలజీలు (ఏఐ, ఎంఐ, ఎన్ఎల్పీ, కంప్యూటర్ విజన్) వంటికి ప్రాధాన్యం ఇవ్వాలని ప్రభుత్వాన్ని పరిశ్రమ వర్గాలు కోరుతున్నాయి. నైపుణ్యాభివృద్ధికి చర్యలు కొనసాగించాలని, ముఖ్యంగా ద్వితీయ, తృతీయ శ్రేణి నగరాల్లో నైపుణ్యాల మెరుగుదలపై దృష్టి పెట్టాలని సూచిస్తున్నాయి.




# మధ్యంతర బడ్జెట్‌పై గంపెడాశలు

### వృద్ధికే పెద్ద పీట వేయాలని ఇండియా ఇంక్ విజ్ఞప్తి

'వచ్చేది మధ్యంతర బడ్జెట్. ఈ బడ్జెట్‌లో అద్భుత ప్రకటనలు ఏమీ ఉండవు. కాబట్టి పెద్దగా ఆశలు పెట్టుకోకండి' అని ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ఇప్పటికే ప్రకటించారు. అయినా కార్పొరేట్ రంగం ఈ బడ్జెట్‌పైనా గంపెడాశలు పెట్టుకుంది. జీడీపీ వృద్ధి రేటును మరింత పరుగులు పెట్టించేందుకు పన్ను రాయితీలతో పాటు దేశీయ తయారీకి ప్రోత్సాహం, మౌలిక సదుపాయాల అభివృద్ధికి మరిన్ని నిధులు, మరిన్ని సామాజిక సంక్షేమ పథకాలు ప్రకటించాలని కోరుతోంది. వచ్చే కొద్ది సంవత్సరాల్లో భారత్ ప్రపంచంలో మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా ఎదగాలంటే 'మధ్యంతర' బడ్జెట్‌లోనూ కేంద్ర ఆర్థిక మంత్రి కొన్ని చర్యలు తీసుకోకతప్పదని పారిశ్రామిక వర్గాల వాదన. పెట్టుబడులకు పెద్దపీట వేస్తూనే ద్రవ్య లోటు అదుపు తప్పకుండా చూడడం ఆర్థిక మంత్రి ముందున్న అతి పెద్ద సవాల్ అని పేర్కొన్నాయి.

### సుంకాల పోటు తగ్గించండి

భారత్‌లో తయారీ అని ఎంతగా మొత్తుకుంటున్నా, మన దేశంలో వైద్య పరీక్షల కోసం ఉపయోగించే పరికరాల్లో ఇప్పటికీ 60 శాతం దిగుమతులే శరణ్యం. ఈ దిగుమతులపై విధిస్తున్న సుంకాలతో వాటి దిగుమతి ఖర్చులు తడిచి మోపెడవుతున్నాయి. దేశీయ ఉత్పత్తి ఒక స్థాయికి చేరేవరకైనా ఈ సుంకాలను సముచిత స్థాయికి తగ్గించాలని మెడికల్ టెక్నాలజీ అసోసియేషన్ ఆఫ్ ఇండియా (ఎంటాల్) చైర్మన్ పవన్ చౌదరి ఆర్థిక మంత్రి సీతారామన్‌ను కోరారు. లేకపోతే సామాన్యుడికి సైతం చౌకగా వైద్య సేవలు అందించేందుకు ఉద్దేశించిన 'ఆయుష్మాన్ భారత్' వంటి ప్రభుత్వ పథకాలు నీరుగారి పోయే ప్రమాదం ఉందని హెచ్చరించారు.


### మరిన్ని పన్ను ప్రోత్సాహకాలు..

కాగా ఈసారి బడ్జెట్లో పన్ను మినహాయింపు పరిమితి పెంపు, మహిళా పారిశ్రామికవేత్తలకు మద్దతు, దీర్ఘకాలిక పన్ను విధానంతో పాటు వినియోగం, పొదుపు పెంచేందుకు చర్యలను ప్రకటించవచ్చని విశ్లేషకుల అంచనా. అంతేకాదు, కార్పొరేట్ కంపెనీలు, భాగస్వామ్య సంస్థలు, లిమిటెడ్ లయబిలిటీ పార్ట్‌నర్‌షిప్స్ (ఎల్ఎల్పీ)పై సమానంగా పన్ను విధించాలని వారు డిమాండ్ చేస్తున్నారు.

### మరిన్ని రంగాలకు పీఎల్ఐ

దేశంలో అధునాత తయారీ పరిశ్రమలను ప్రోత్సహించేందుకు ప్రత్యేక జాతీయ మిషన్ ఏర్పాటు చేయాలని భారత పరిశ్రమల సమాఖ్య (సీఐఐ) తన బడ్జెట్ కోరికల చిట్టాలో ప్రభుత్వాన్ని కోరింది. దీనికి తోడు దేశంలో భారీ ఉపాధి అవకాశాలకు దోహదం చేసే దుస్తులు, ఆటబొమ్మలు, పాదరక్షల తయారీ రంగాలకూ పీఎల్ఐ పథకం విస్తరించాలని విజ్ఞప్తి చేసింది. ఉత్పాదక వస్తువులు, రసాయనాల దిగుమతులను తగ్గించే పరిశ్రమలకు ప్రత్యేక ప్రోత్సాహకాలు ప్రకటించాలని కోరింది. మరో పారిశ్రామిక, వాణిజ్య సంఘాల సమాఖ్య ఫిక్కీ మాత్రం వచ్చే మధ్యంతర బడ్జెట్‌లో భౌతిక, సామాజిక, డిజిటల్ మౌలిక సదుపాయాల కోసం ప్రభుత్వ పెట్టుబడులు మరింత పెంచాలని కోరింది.

# సాంకేతికత రంగం వైపు నవతరం అడుగులు



### నాస్కామ్-ఇండీడ్ నివేదిక

**దిల్లీ జనం సాక్షి:**
దేశంలో సాంకేతిక పరిశ్రమ జెన్ జెడ్ (1990-2010 మధ్య జన్మించిన వారు) విద్యార్థులను బాగా ఆకర్షిస్తోందని నాస్కామ్-ఇండీడ్ నివేదిక వెల్లడించింది. జెన్ జెడ్ విద్యార్థుల్లో 77 శాతం మంది ఈ రంగంపై ఆసక్తి ప్రదర్శిస్తున్నారని తెలిపింది. మిలినియల్స్, జెన్ జెడ్‌లు దేశంలోని టెక్ వర్క్‌ఫోర్స్ (సాంకేతిక రంగంలో పని చేస్తున్నవారు)లో సుమారు 90 శాతం మంది ఉన్నారని పేర్కొంది. లెర్నింగ్ అండ్ గ్రోత్ (నేర్చుకోవడం-ఎదగడం), పని సంస్కృతి, విలువలు గమనించి ఒక సంస్థను ఎంచుకుంటున్నారని ఇటీవల విడుదల చేసిన 'నాస్కామ్-ఇండీడ్ ఫ్యూచర్ ఆఫ్ వర్క్ రిపోర్ట్ 2024'లో వివరించింది. ప్రస్తుత, భవిష్యత్ తరాల నుంచి 2,500 మందిని, 185 ఉద్యోగ సంస్థలను సర్వే చేసి నాస్కామ్-ఇండీడ్ ఈ నివేదికను రూపొందించాయి. 84 శాతం సంస్థలు గిగ్ (తాత్కాలిక ఉద్యోగాలు) నమూనాల్ని వెతుకుతున్నాయని ఇందులో తెలిపాయి. అనుకూల ఉద్యోగ ప్రాంతాలు (ఫ్లెక్సిబుల్ జాబ్ లొకేషన్స్), ప్రత్యేక నైపుణ్యాల మీదే దృష్టి వంటివి జెన్ జెడ్, మిలినియల్స్ గిగ్ ఉద్యోగాలను ఎంపిక చేసుకోవడానికి దోహదం చేస్తున్నాయని నివేదిక తెలిపింది. సాఫ్ట్‌వేర్ అభివృద్ధి, డేటా, బిజినెస్ అనలిటిక్స్ వంటి రంగాల్లో గిగ్ ఉద్యోగాలు ఎక్కువగా ఉన్నాయని పేర్కొంది. ఏఐ/ఎంఎల్ శాస్త్రవేత్తలు, క్వాంటమ్ కంప్యూటింగ్ రీసెర్చర్, క్వాంటమ్ ఏఐ డెవలపర్, బ్లాక్ చైన్ స్పెషలిస్ట్ వంటి ఉద్యోగాలకు గిరాకీ బాగుందని నివేదిక వివరించింది.

### రూ.1,000 కోట్ల సమీకరణలో


# జెన్ టెక్నాలజీస్

**హైదరాబాద్ జనం సాక్షి:**
ఈక్విటీ షేర్లు, లేదా రుణపత్రాల జారీ ద్వారా రూ.1,000 కోట్ల నిధులు నిధులు సమీకరించనున్నట్లు జెన్ టెక్నాలజీస్ వెల్లడించింది. దీనికి బోర్డు ఆమోదం తెలిపింది. కంపెనీ బోర్డులోకి అదనపు డైరెక్టర్‌గా సంజయ్ విజయ్ సింగ్ జెస్రానీని నియమిస్తున్నట్లు వెల్లడించింది. దీంతో పాటు ప్రస్తుత ఆర్థిక సంవత్సరం మూడో త్రైమాసికానికి ఫలితాలను ప్రకటించింది. త్రైమాసిక ఆదాయం రూ.102.26 కోట్లుగా నమోదు కాగా, నికరలాభం రూ. 31.66 కోట్లుగా ఉంది. క్రితం ఆర్థిక సంవత్సరం ఇదేకాలంలో ఆదాయం రూ.34.84 కోట్లు, లాభం రూ.7.58 కోట్లు మాత్రమే ఉన్నాయి. దీంతో పోల్చితే ప్రస్తుత మూడో త్రైమాసికంలో ఆదాయాలు, లాభాలు గణనీయంగా పెరిగినట్లు స్పష్టమవుతోంది. ఈ ఆర్థిక సంవత్సరం మొదటి 9 నెలల కాలానికి కంపెనీ ఆదాయం రూ.306.16 కోట్లు, లాభం రూ.96.19 కోట్లుగా ఉన్నాయి.

## రూ.5,000 కోట్లను సమీకరించిన బీఓబీ

**హైదరాబాద్ జనం సాక్షి:**
ప్రభుత్వ రంగంలోని బ్యాంక్ ఆఫ్ బరోడా(బీఓబీ) మౌలికవసతుల (ఇన్‌ఫ్రాస్ట్రక్చర్) బాండ్ల ద్వారా రూ.5,000 కోట్లను సమీకరించినట్లు వెల్లడించింది. దీనికి కూపన్ రేటును 7.57 శాతంగా పేర్కొంది. ప్రాథమికంగా రూ.1,000 కోట్లకు బాండ్లను జారీ చేసి, రూ.4,000 కోట్లను అదనంగా అట్టేపెట్టుకునేలా ఈ ఇష్యూని అందుబాటులోకి తెచ్చింది. దీని కోసం దాదాపు 128 బిడ్లు దాఖలయ్యాయని, వీటి విలువ రూ.14,950 కోట్ల వరకూ ఉందని పేర్కొంది. ఈ బాండ్ల వ్యవధి పదేళ్లు. వీటికి క్రిసిల్ 'ఏఏఏ' రేటింగ్ ఉందని తెలిపింది.

# ఉద్యోగం లేకపోయినా.. విడిపోయిన భార్యకు మనోవర్తి చెల్లించాల్సిందే!



**లఖ్‌నవూ జనం సాక్షి:**
విడాకుల విషయంలో అందించే మనోవర్తికి సంబంధించి అలహాబాద్ హైకోర్టు కీలక తీర్పు వెలువరించింది. ఉద్యోగం లేకున్నా విడిపోయిన భార్యకు భరణం ఇవ్వడం భర్త బాధ్యత అని స్పష్టం చేసింది. ఈ కేసులో భర్తకు కూలీగా పనిచేసే సామర్థ్యం ఉందని.. అలా పనిచేసైనా మనోవర్తి చెల్లించాల్సిందేనని ఆదేశించింది. తనకు ఉద్యోగం లేనందున భరణం చెల్లించలేనన్న భర్త వాదనను న్యాయస్థానం తోసిపుచ్చింది. ఉత్తర్‌ప్రదేశ్‌కు చెందిన దంపతులకు 2015లో వివాహం అయ్యింది. వరకట్నం కోసం భర్త, ఆయన కుటుంబీకులు వేధిస్తున్నారంటూ పెళ్లైన కొన్ని రోజులకే పోలీసులకు ఫిర్యాదు చేసిన భార్య.. 2016లో పుట్టింటికి వెళ్లిపోయింది. ఈ క్రమంలో ఫ్యామిలీ కోర్టు వీరికి విడాకులు మంజూరు చేసింది. విడిపోయిన భార్యకు మనోవర్తి కింద నెలకు రూ.2వేలు చెల్లించాలని ఆదేశించింది. ఇలా నెలవారీ భరణం చెల్లించాలని ఫ్యామిలీ కోర్టు ఇచ్చిన తీర్పును సవాలు చేస్తూ అతడు ఫిబ్రవరి 21, 2023లో హైకోర్టును ఆశ్రయించాడు. తన భార్య ఉపాధ్యాయురాలిగా నెలకు రూ.10 వేలు సంపాదిస్తుందనే విషయాన్ని ప్రిన్సిపల్ జడ్జి పరిగణనలోకి తీసుకోలేదని హైకోర్టులో వాదించాడు. అంతేకాకుండా తాను అనారోగ్యంతో బాధపడుతున్నానని, చికిత్స తీసుకుంటున్నట్లు చెప్పాడు. అద్దె నివాసంలో ఉంటున్న తనపై తల్లిదండ్రులు, సోదరీమణులు కూడా ఆధారపడ్డారని విన్నవించాడు. అయితే, భార్య ఉద్యోగం చేసి నెలకు రూ.10 వేలు సంపాదిస్తుందనే విషయాన్ని కోర్టు ముందు రుజువు చేయలేకపోయాడు. ఇరు వర్గాల వాదనలు విన్న అలహాబాద్ హైకోర్టులోని లఖ్‌నవూ బెంచ్‌కు చెందిన జస్టిస్ రేణు అగర్వాల్.. అతడి వాదనలను పరిగణనలోకి తీసుకోలేదు. ఉద్యోగం లేకపోయినప్పటికీ భార్యకు మనోవర్తి చెల్లించాలని స్పష్టం చేశారు. కూలీగా రోజుకు కనీసం రూ.300 నుంచి రూ.400 సంపాదించే వీలుందన్నారు. ఈ నేపథ్యంలో భర్త వేసిన రివ్యూ పిటిషన్‌ను కొట్టివేసిన న్యాయస్థానం.. తీర్పు ఇచ్చినప్పటి నుంచి భార్యకు చెల్లించాల్సిన భరణం మొత్తాన్ని వసూలు చేసేందుకు చర్యలు తీసుకోవాలని ప్రిన్సిపల్ జడ్జిని ఆదేశించింది.

# జాతీయం అంతర్జాతీయం



## గవర్నర్ నిరసన.. తీవ్రంగా స్పందించిన కేరళ సీఎం

**తిరువనంతపురం జనం సాక్షి:**
కేరళ గవర్నర్ ఆరిఫ్ మహ్మద్ ఖాన్‌కు రాష్ట్ర ప్రభుత్వానికి మధ్య విభేదాలు మరింత ముదిరాయి. తనకు వ్యతిరేకంగా నిరసనలు చేపట్టిన ఎస్ఎఫ్ఐ కార్యకర్తలను అరెస్టు చేయాలని ఆరిఫ్ పోలీసులను డిమాండ్ చేసిన విషయం తెలిసిందే. దీంతో గవర్నర్ ప్రవర్తనపై రాష్ట్ర ముఖ్యమంత్రి పినరయి విజయన్ మండిపడ్డారు. "ప్రస్తుతం కేరళలో సీఆర్‌పీఎఫ్ పాలన కొనసాగుతోందా? ఈ సాయుధ దళాలు కేసు నమోదు చేస్తాయా? రాష్ట్రంలో ఆ దళాలను మోహరించడం విచిత్రంగా ఉంది. పోలీసులు పద్ధతి ప్రకారం నడుచుకోవడం లేదని గవర్నర్ ఆరోపించారు. మరి ఇప్పుడు ఆయన కోరుకున్న విధంగా సీఆర్‌పీఎఫ్ వ్యవహరిస్తుందా?" అని సీఎం ప్రశ్నించారు. చట్టానికి ఎవరూ అతీతులు కాదన్నారు. అధికారంలో ఉన్న వ్యక్తులపై ఇలాంటి నిరసన లు సహజమేనని.. అలాంటి సమయంలో ప్రతిస్పందించే ముందు తన స్థాయిని గుర్తుపెట్టుకోవాలని గవర్నర్‌కు సీఎం సూచించారు. తాను చాలా సార్లు ప్రయాణాలు చేశానని.. కానీ ఇలా ఎప్పుడు కారు నుంచి దిగిపోలేదన్నారు. ఉన్నత పదవిలో ఉన్న వ్యక్తి ఇలా ప్రవర్తించడం దేశంలో ఎన్నడూ జరగలేదన్నారు. గతంలో ఓ కార్యక్రమంలో పాల్గొన్న ఆరిఫ్.. కేరళ పోలీసులపై ప్రశంసలు కురిపించిన విషయా న్ని సీఎం గుర్తు చేశారు. ప్రస్తుతం వారు కల్పించే భద్రత ఆయనకు సరిపోదా అని విమర్శించారు. తాజా పరిణామాల నేపథ్యంలో గవర్నర్ భద్రతను కేంద్ర హోంశాఖ పెంచిన విషయం తెలిసిందే. ఆయనకు కేంద్రం జడ్ ప్లస్ కేటగిరీ భద్రత కల్పించినట్లు కేరళ రాజ్‌భవన్ వెల్లడించింది.

## జేడీయూకు బలం ఉందా..?

### ఎవరి దగ్గర ఎంతమంది ఎమ్మెల్యేలు?

**పట్నా జనం సాక్షి:**
బిహార్‌లో రాజకీయాలు క్షణక్షణం ఉత్కంఠ రేకెత్తిస్తున్నాయి. ఆర్జేడీతో బంధం తెంచుకున్న సీఎం నీతీశ్ కుమార్ నేతృత్వంలోని జేడీయూ..భాజపాతో కలిసి కొత్త ప్రభుత్వం ఏర్పాటు దిశగా అడుగులు వేస్తోంది. నీతీశ్ సీఎం పదవికి రాజీనామా చేయడంతో.. సాయంత్రం కల్లా కొత్త ప్రభుత్వం కొలువుదీరే అవకాశం ఉంది. ఈ నేపథ్యంలో అసెంబ్లీలో ఎవరికి ఎన్ని సీట్లున్నాయి? ప్రభుత్వ ఏర్పాటుకు కావాల్సిన సభ్యుల సంఖ్య జేడీయూ వద్ద ఉందా? చూద్దాం...243 స్థానాలున్న బిహార్ అసెంబ్లీలో లాలూ ప్రసాద్ యాదవ్ నేతృత్వంలోని ఆర్జేడీ అతిపెద్ద పార్టీగా ఉంది. దానికి 79 మంది ఎమ్మెల్యేలు ఉన్నారు. ప్రభుత్వ ఏర్పాటుకు 122 సీట్లు కావాలి. అందుకు ఆర్జేడీకి ఇంకా 43 మంది సభ్యులు కావాల్సి ఉంటుంది. మరోవైపు 78 మంది ఎమ్మెల్యేలతో భాజపా రెండో అతిపెద్ద పార్టీగా ఉంది. జేడీయూకు 45 మంది సభ్యులున్నారు. నీతీశ్ భాజపాతో కలిస్తే వారి కూటమికి 123 మంది ఎమ్మెల్యేల బలం లభిస్తుంది. ప్రభుత్వ ఏర్పాటుకు కావాల్సిన సంఖ్య సరిపోతుంది. నలుగురు సభ్యులున్న హిందూస్థానీ ఆవామ్ మోర్చా (సెక్యులర్) కూడా భాజపాకు మద్దతిస్తోంది. దీంతో ప్రభుత్వ ఏర్పాటుకు ఎలాంటి ఢోకా ఉండదు. ఇప్పటికే భాజపా ఎమ్మెల్యేలు నీతీశ్‌కు మద్దతిస్తూ లేఖలు ఇచ్చినట్లు పార్టీ వర్గాలు మీడియాకు సమాచారమిచ్చాయి. ఆర్జేడీ మంత్రుల స్థానంలో భాజపా సభ్యులు ప్రమాణం చేసే అవకాశం ఉంది. మరోవైపు ఆర్జేడీ నేతృత్వంలోని మహాకూటమి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయాలంటే.. ఇంకా ఎనిమిది మంది ఎమ్మెల్యేలు కావాల్సి ఉంటుంది. డిప్యూటీ సీఎం తేజస్వీ యాదవ్ ఇప్పటికే తాము కూడా సర్కార్ ఏర్పాటుకు ప్రయత్నిస్తామని సంకేతాలిచ్చారు. కాంగ్రెస్, వామపక్షాలతో కలిసి ఆ కూటమికి 114 మంది సభ్యుల బలం ఉంది.



## ఊసరవెల్లితో పోటీ పడుతున్న నీతీశ్..

### కాంగ్రెస్ ఎద్దేవా

**పట్నా జనం సాక్షి:**
తరచూ రాజకీయ భాగస్వాములను మార్చే జేడీయూ అధినేత నీతీశ్ కుమార్.. రంగులు మార్చడంలో ఊసరవెల్లికి గట్టి పోటీ ఇస్తున్నారని కాంగ్రెస్ ఎద్దేవా చేసింది. బిహార్ ప్రజల అభీష్టాన్ని ఆయన విస్మరిస్తున్నారని.. దీన్ని వారు ఎట్టిపరిస్థితుల్లో క్షమించబోరని పార్టీ ప్రధాన కార్యదర్శి జైరాం రమేశ్ అన్నారు. రాహుల్ గాంధీ చేపట్టిన 'భారత్ జోడో న్యాయ్ యాత్ర'ను చూసి ప్రధానమంత్రి మోదీతో పాటు ఆయన పార్టీ భాజపా భయపడుతోందన్నారు. దాని నుంచి ప్రజల దృష్టి మరల్చేందుకే ఈ నాటకీయ పరిణామాలకు తెరతీశారని వ్యాఖ్యానించారు. ఆర్జేడీ నేతృత్వంలోని మహాకూటమికి గుడ్‌బై చెప్పిన నీతీశ్ సీఎంగా రాజీనామా చేసిన విషయం తెలిసిందే. భాజపాతో కలిసి కొత్త ప్రభుత్వం ఏర్పాటు చేయనున్న నేపథ్యంలో కాంగ్రెస్ మండిపడింది. నీతీశ్ రాజీనామా చేయనున్నట్లు తమకు ముందే తెలుసని కాంగ్రెస్ జాతీయాధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే అన్నారు. ఈ విషయాన్ని తమకు ఆర్జేడీ అధినేత లాలూ ప్రసాద్ యాదవ్, డిప్యూటీ సీఎం తేజస్వీ యాదవ్ ముందే చెప్పారన్నారు. ఇండియా కూటమి సమైక్యతను దృష్టిలో ఉంచుకొని తాము ఇప్పటి వరకు ఎలాంటి వ్యాఖ్యలు చేయలేదన్నారు. నీతీశ్ లాంటి 'ఆయా రామ్.. గయా రామ్' మనుషులు దేశంలో చాలా మంది ఉంటారని ఎద్దేవా చేశారు. ఆర్జేడీ, కాంగ్రెస్‌తో కలిసి ఏర్పాటు చేసిన మహాకూటమి నుంచి జేడీయూ అధినేత నీతీశ్ కుమార్ వైదొలిగారు. భాజపా మద్దతుతో కొత్త ప్రభుత్వం ఏర్పాటు చేయనున్నారు. ఇప్పటికే భాజపా ఎమ్మెల్యేలు నీతీశ్‌కు తమ మద్దతును తెలియజేస్తూ లేఖలిచ్చారు. బిహార్‌లో ఎన్డీయే సర్కార్ ఏర్పాటు చేయాలని నిర్ణయించినట్లు భాజపా శాసనసభాపక్షం ప్రకటించింది.

# సహకార సంఘాల అభివృద్ధికి కృషి

## ప్రతి రైతు సహకార సంఘ సభ్యుడై ఉండాలి:రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ మంత్రి పొన్నం ప్రభాకర్



**కరీంనగర్ బ్యూరో, జనవరి 28 (జనంసాక్షి):** రైతాంగం అభివృద్ధికి సహకార సంఘాలు ఎంతో దోహదపడతాయని, ప్రతి రైతు సహకార సంఘంలో సభ్యుడై ఉండాలని రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. ఆదివారం చిగురుమాడి మండలంలోని రేకొండ గ్రామంలో రేకొండ హాలిక్ అండ్ శ్రమజీవి కో-ఆపరేటివ్ సొసైటీ 51 వ స్వర్ణోత్సవాలలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. మాజీ ఎమ్మెల్యే సహకార సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు తో కలసి రూ.4.60 లక్షల వ్యయంతో నిర్మించిన నూతన గోదాం ను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ... తెలంగాణలో ప్రతి రైతు సహకార సంఘం లో సభ్యులు కావాలని, సహకార సంఘాలు రైతులకు ప్రభుత్వానికి వారధిగా పని చేయాలని అన్నారు. సహకార సంఘాల బలోపేతానికి నాడు కాంగ్రెస్ పార్టీ, మాజీ ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి, తాను మార్క్ఫెడ్ చైర్మన్ గా ఉన్నప్పుడు ఎంతో కృషి చేయడం జరిగిందన్నారు. ప్రతి ఒక్కరూ రాజకీయంగా రాణించాలంటే సొసైటీ ద్వారా ముందుకు వస్తే వారికి మంచి భవిష్యత్తు ఉంటుందన్నారు. భారత హరిత పితామహుడు డాక్టర్ ఎమ్మెస్ స్వామినాథన్ ఆహార వృద్ధి లో భారత దేశం ఎంతో పురోగతి సాధించినారని తెలిపారు. మాజీ ఎమ్మెల్యే చాడ వెంకటరెడ్డి, సంఘ అధ్యక్షులు మండల కొమురయ్య, జిల్లా సహకార అధికారి రా మాంజనేయులు, ఆర్డీఓ మహేశ్వర్, ఇంచార్జ్ జిల్లా పంచాయతీ అధికారి పవన్ కుమార్, ఎంపీపీ కె.వి నీత శ్రీనివాస్ రెడ్డి, జడ్పీటిసి గీకురు రవీందర్రావు, సర్పంచ్ రజిత ఎంపీటీసీ శోభ, సభ్యులు పాల్గొన్నారు.



## ప్రజా ఆరోగ్యమే ప్రభుత్వం లక్ష్యం

**రుద్రంగిలో దవాఖానలు ప్రారంభించిన ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్**

**రుద్రంగి జనవరి 28 (జనంసాక్షి):** ప్రజా ఆరోగ్యామే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యం అని ప్రభుత్వ విప్ వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ అన్నారు. ఆదివారం రుద్రంగి మండల కేంద్రంలో పల్లె దవాఖానాలు,షెడ్యూలు కులాల బాలుర వసతి గృహంలో డైనింగ్ హాల్ లైబ్రరీ ల్యాబ్ లను జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో డైనింగ్ హాల్ లను ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... రుద్రంగి మండల కేంద్రంతో పాటు వేములవాడ నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో తీసుకెళ్తానని అన్నారు.రాష్ట్ర ప్రభుత్వం ప్రజా ఆరోగ్యం పై ప్రత్యేక దృష్టి పెట్టిందని అందులో భాగంగా ఆరోగ్యశ్రీ పథకాన్ని 10 లక్షలకు పెంచడం జరిగిందని గుర్తు చేశారు. ప్రజలందరూ పల్లె దవాఖానాలు సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. దశలవారీగా మన ప్రాంతాన్ని అభివృద్ధి చేసుకుందామన్నారు.. ఏమైనా సమస్యలు ఉంటే వెంటనే తన దృష్టికి తీసుకురావాలని తద్వారా సత్వర పరిష్కారం లభిస్తుందన్నారు. . ఈ నెల 31 తో పంచాయతీ పాలకవర్గం పదవీకాలం ముగిస్తున్నా సందర్భంగా పాలకవర్గంతో పాటు పంచాయతీ సిబ్బందిని సత్కరించారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ గంగం స్వరూప మహేష్,జడ్పిటిసి గట్ల మీనయ్య,సర్పంచ్ ప్రభులత మనోహర్,సేస్ డైరెక్టర్ ఆకుల గంగారం తోపాటు ప్రజాప్రతినిధులు అధికారులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్ అంబేడ్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయం..

**మొదటి సెమిస్టార్ కౌన్సెలింగ్ తరగతులు 28 నుంచి..**

**గోదావరిఖని(జనంసాక్షి) :** డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయం డిగ్రీ మొదటి సంవత్సరం విద్యార్థులకు మొదటి సెమిస్టార్ కౌన్సెలింగ్ తరగతులు ఈ నెల 28 (ఆదివారం) ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు గోదావరిఖని డిగ్రీ కళాశా లలో నిర్వహించనున్నామని కో-ఆర్డినెటర్ జి.సుబ్బారావు, కళాశాల ప్రిన్సిపాల్ ఖాజాజహీర్ అహ్మద్ ఒక ప్రకటనలో తెలిపారు.విద్యార్థులు అధిక సంఖ్యలో హాజరుకావాలని పేర్కొన్నారు.డిగ్రీలో ప్రవేశం కోరకు చివరి ఈ నెల 31 వరకు ఉందని తెలిపారు. ఇంటరీడియట్, డిప్లొమో, ఐటీఐ, 10+2 పాస్ అయినవారు, ఓపెన్ ఇంటర్మీడియట్ పాస్ అయిన వారు నేరుగా నేరుగా అడ్మిషన్ పొందవచ్చని వారు తెలిపారు.పూర్తి వివరాలకు 7382929655 నంబర్లో సంప్రదించాలని సూచించారు.



## ముగిసిన హజ్రత్ తాజుద్దీన్‌బాబా జన్మదిన వేడుకలు

**గోదావరిఖని, జనవరి 28, (జనంసాక్షి) :** స్థానిక కాకతీయనగర్‌లోని తాజుద్దీన్‌బాబా జన్మదిన వేడుకలు ఆదివారంతో ముగిశాయి. దర్బార్ నిర్వాహకులు నారదాసు సతీష్‌రావు ఆధ్వర్యంలో కాకతీయనగర్ దర్బార్‌లో గత మూడు రోజుల నుంచి జన్మదిన వేడుకలు నిర్వహిస్తున్నారు.బాబా పుట్టినరోజు సందర్భంగా దర్బార్‌లో కేక్‌కట్ చేసి, అనంతరం బాబా మందిరంలో పుణ్యవచన, కూల్ భక్తులకు పుణ్యవచన కార్యక్రమం చేపట్టారు. భజన కార్యక్రమాలు నిర్వహించారు.జన్మదిన వేడుకలను పురస్కరించుకుని భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.గోదావరిఖని పట్టణం నలుమూలల నుంచి భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.భక్తులకు ఎలాంటి ఇబ్బందులు ఏర్పడకుండా అన్ని రకాల సదుపాయాలు నిర్వాహకులు కల్పించారు.

## ప్రజాపాలన అందిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం

**రామగుండం ఎమ్మెల్యే ఎంఎస్ రాజ్‌ఠాకూర్..**

**గోదావరిఖని, జనవరి 28, (జనంసాక్షి) :** ప్రజాపాలన కాంగ్రెస్ ప్రభుత్వం అందిస్తున్నదని రామగుండం ఎమ్మెల్యే ఎంఎస్ రాజ్‌ఠాకూర్ అన్నారు. పెద్దపల్లి జిల్లా పాలకుర్తి మండల ఈశాల తక్కలపల్లి గ్రామ సర్పంచ్ రాజకుమారి- శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఈసాల తక్కల్లపల్లి అంగన్‌వాడి కేంద్రాన్ని ఎమ్మెల్యే రాజ్‌ఠాకూర్ ప్రారంభించారు. నూతనంగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారంటీల అమలతో పాటు ప్రజా సంక్షేమ కార్యక్రమాలను ఒక్కొక్కటిగా పరిష్కరిస్తున్నామని ఎమ్మెల్యే అన్నారు. గత ప్రభుత్వం ప్రకృతికి విరుద్ధంగా జల యజ్ఞం పేరుతో నిర్మించిన మేడిగడ్డ ప్రాజెక్టు ధనయజ్ఞంగా మారిందని ఆరోపించారు. మేడిగడ్డ ప్రాజెక్టు నిర్మాణంలో లోపాలు తలెత్తడంతో బ్రిడ్జి కృంగి పోయిందని, దీంతో రైతాంగానికి సాగు నీరు అందించలేని పరిస్థితి నెలకొందన్నారు.నిల్వ ఉన్న నీటిని పూర్తిగా దిగువకు విడుదల చేసి రైతుల కళ్ళల్లో కన్నీరు మిగిల్చారని అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు అండగా ఉంటుందని ఎస్ ఆర్ ఎస్ పి ద్వారా రైతులకు సాగునీరు అందిస్తామని పేర్కొన్నారు.అలాగే ప్రత్యేక నిధులను కేటాయించి ప్రతి గ్రామాన్ని సుందరంగా తీర్చి దిద్దుతామని అన్నారు.రామగుండం పారిశ్రామిక ప్రాంతంలో నూతన విద్యుత్ కర్మకారాలను ఏర్పాటు చేసి నిరుద్యోగ యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించేందుకు కృషి చేస్తున్నామని రాజ్ ఠాకూర్ తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ అనసూయ రామ్ రెడ్డి, వైస్ ఎంపీపీ ఎర్ర స్వామి, సింగిల్ విండో చైర్మన్ భయపు మనోరెడ్డి,ఉప సర్పంచ్ కోల శివయ్య, బసంత్‌నగర్ ఎంపీటీసీ పాతరవీందర్, పొట్యాల్ ఎంపీటీసీ గంగాధర్ రమేష్, మాజీ సర్పంచ్ పర్సవేని శ్రీనివాస్, వేములూర్ మాజీ సర్పంచ్ పొన్నం సత్తయ్య, వార్డ్ మెంబర్ సంతపురి సాలమ్మ, బైరిది శారద రామకృష్ణ, తుంగ భాగ్యలక్ష్మీ నరసయ్య, సాయిదా బేగం రఫిక్, పొన్నాల లక్ష్మణ్, మంత్రి రాంచందర్, ఒడ్నాల లతా మల్లేశం, బాల్సాని సదయ్య గౌడ్,ఫెసరీ మాలతి,నేరెళ్ల సంజీవ్,నెరవేట్ల విజయకుమార్, పాలకుర్తి గ్రామ శాఖ అధ్యక్షుడు మెరుగు అశోక్, కొత్తపల్లి గ్రామ శాఖ అధ్యక్షుడు కుమార్, సురేష్, తక్కలపల్లి గ్రామ శాఖ అధ్యక్షుడు నగేష్, రాజు,గ్రామ శాఖ యూత్ అధ్యక్షుడు శ్రీనాథ్,తిరుమల్, శ్రావణ్, వాసుదేవరావు నాయకులు ప్రజలు పాల్గొన్నారు.





## అలరించిన పారమిత క్రీడోత్సవ వేడుకలు

**పారామిత పాఠశాలల అధినేత డా.ఇ.ప్రసాదరావు**

**కరీంనగర్ బ్యూరో, జనవరి 28 (జనంసాక్షి):** స్థానిక మంకమ్మ తోటలోని పారమిత లిటిల్ జీనియస్ పాఠశాలలో విక్టరీ కార్నివల్ పేరుతో వార్షిక క్రీడోత్సవాలను ప్రారంభించారు. ఇట్టి ఉత్సవాలను పారమిత పాఠశాలల అధినేత డా: ఇనుగంటి ప్రసాదరావు ప్రారంభించారు..ఈ సంధర్భంగా తల్లిదండ్రులకు, అమ్మమ్మలకు, నానమ్మలకు, తాతయ్యల మనోల్లాసానికి ప్రత్యేకంగా ఆటలను రూపొందించి పోటీలు నిర్వహించారు. ఇట్టి పోటీలలో తల్లిదండ్రులు, అమ్మమ్మలు, నానమ్మలు, తాతయ్యలు పాల్గొని తమ ఆనందాన్ని వ్యక్తం చేశారు. అలాగే విధ్యార్థులు చేసిన కరాటే విన్యాసాలు, బాస్కెట్ బాల్ విన్యాసాలు, పారాషూట్ విన్యాసాలు,వివిధ క్రీడా విన్యాసాలు, వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. పోటీలలో గెలుపొందిన తల్లిదండ్రులకు, అమ్మమ్మలకు, నానమ్మలకు, తాతయ్యలకు, విధ్యార్థిని విధ్యార్థులకు పారమిత విద్యాసంస్థల అధినేత డాక్టర్ ఇ. ప్రసాద రావు చేతుల మీదుగా బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న విధ్యార్థిని విధ్యార్థులను ఛైర్మన్ ప్రత్యేకంగా అభినందించారు. ఇట్టి కార్యక్రమంలో డైరెక్టర్లు ప్రసూన, రస్మిత, రాకేష్, అనుకర్ రావు, వినోదరావు, హనుమంతరావు, వి.యు.యం. ప్రసాద్ ప్రధానోపాధ్యాయులు కవిత ప్రసాద్, బాలాజీ, ప్రశాంత్, సమన్వయకర్తలు నాజిష్, కీర్తన వ్యాయామ ఉపాధ్యాయురాలు రజిత, ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు, తల్లి దండ్రులు పాల్గొన్నారు.

## విశ్వజన కళా మండలి కార్యవర్గం ఎన్నిక



**కరీంనగర్, జనవరి 28 (జనంసాక్షి) :** కరీంనగర్ లో విశ్వజన కళామండలి ఉమ్మడి కరీంనగర్ జిల్లా తాత్కాలిక కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఆదివారం స్థానిక అంబేద్కర్ భవనంలో జరిగిన కార్యవర్గ సమావేశంలో జాతీయ ఈ కమిటిని ఎన్నుకున్నారు. అధ్యక్షుడు డాక్టర్ జి.మాస్టర్జి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో బండ శ్రీనివాస్ ని కన్వీనర్ గా, గంధం ప్రశాంత్ ను కో కన్వీనర్ గా నియమించినారు. ఈ కార్యక్రమంలో విశ్వజన కళామండలి జాతీయ అధ్యక్షుడు డాక్టర్ జి. మాస్టర్జి, జాతీయ ఉపాధ్యక్షురాలు శాంతా కుమారి, తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి. నరసింహరాజు, విశ్వజన కళామండలి రాష్ట్ర నాయకులు గోనెల సమ్మన్న, ముదిరాజ్ ప్రముఖ సీనియర్ జర్నలిస్ట్ ప్రేమ్ కుమార్, జిల్లా నాయకులు దూలం సురేష్ , బండారి సందీప్, నాటక రంగం నాయకులు మంచాల రమేష్ , గురజాడ అవార్డు గ్రహీత యువ రచయిత సంజీవ్ పాల్గొన్నారు.

## 30న బాల్‌బ్యాడ్మింటన్ ఎంపిక పోటీలు

**గోదావరిఖని, జనవరి 28, (జనంసాక్షి) :** కరీంనగర్ జిల్లా బాల్‌బ్యాడ్మింటన్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈ నెల 30న (మంగళవారం) మధ్యాహ్నం 2.30 గంటలకు ప్రభుత్వ జూనియర్ కళాశాల, (గురుకుల) దేవంపల్లి, మానకొండూరులో బాల్‌బ్యాడ్మింటన్ గ్రౌండ్‌లో ఉమ్మడి కరీంనగ్ జిల్లా స్థాయి బాల్‌బ్యాడ్మింటన్ జూనియర్స్ బాల బాలికల ఎంపిక పోటీలు నిర్వహించనున్నామని అడహక్ కమిటి కన్వీనర్ పి.వినోద్‌కుమార్ తెలిపారు. ఆసక్తి గల క్రీడాకారులు హాజరు కావాలని ఆయన పేర్కొన్నారు.ఈ పోటీలలో పాల్గొనదలచిన వారు వైట్ యూనిఫాం, ఆధార్ కార్డు ఓరిజినల్, జిరాక్స్ కాపీలను వెంట తీసుకొని రాగలరు.ఈ పోటీలో ఎంపికైన వారు రాష్ట్ర స్థాయి పోటీలలో పాల్గొంటారని జిల్లా అసోసియేషన్ కన్వీనర్ పి. వినోద్‌కుమార్ తెలిపారు.పూర్తి వివరాలకు 83415 01883, 95056 22706 నంబర్లలో సంప్రదించాలని ఆయన సూచించారు.

## రేషన్ కార్డుల ఈ-కేవైసీ గడువు పొడిగింపు

కమిషనర్ డీఎస్ చౌహాన్ అన్ని జిల్లాల అదనపు కలెక్టర్లు, హైదరాబాద్ చీఫ్ రేషనింగ్ ఆఫీసర్‌ను ఆదేశించారు. కాగా, రాష్ట్రం వచ్చే నెలలో కొత్త రేషన్ కార్డులకు దరఖాస్తులు తీసుకోనున్నట్లు తెలుస్తున్నది. ఈ నేపథ్యంలో కేవైసీ గడువును మరోసారి పొడించేంది లేదని అధికారులు గతంలో ప్రకటించారు. అయితే కేంద్ర ప్రభుత్వమే చివరి తేదీని పొడిగించడంతో కొత్త రేషన్ కార్డులపై కాంగ్రెస్ సర్కార్ ఏ నిర్ణయం తీసుకుంటుందనే విషయం తెలియాల్సి ఉంది.

## కేసీఆర్ వల్లే రేవంత్‌కు సీఎం పదవి

నెలల దాటితే ఇక్కడ స్థానిక ఎన్నికలు వస్తాయని, అప్పుడు ప్రజలు మనల్ని వెతుక్కుని ఓటు వేస్తారని హరీశ్‌రావు తెలిపారు. ఉచిత కరెంట్ రావడం లేదు. మోటర్లు, ట్రాన్స్ ఫార్మర్లు కాలిపోతున్నాయి. కరెంట్ మోటార్లను రిపేర్ చేసే వ్యాపారం పెరిగింది. జనరేటర్ల వ్యాపారం పెరిగింది. కాంగ్రెస్ తెచ్చిన మార్పు ఇదే. కాంగ్రెస్ ప్రచారంలో అబద్ధాలు, పాలనలో అసమర్థత కనిపిస్తున్నాయి. పాలించడం చేతగాక ప్రతిపక్షాలను వేధిస్తున్నారు. కాంగ్రెస్ ఇచ్చిన హామీలనే అమలు చేయాలని కోరుతుంటే అసహనంతో దాడులు చేస్తున్నారు. కేసులు పెట్టి బెదిరిస్తున్నారు. మేం కేసులు పెట్టివుంటే సగం మంది కాంగ్రెస్ వాళ్లు జైళ్లలో ఉండేవారు అని హరీశ్‌రావు పేర్కొన్నారు.రైతుబంధు రూ. 15 వేలకు పెంచలేదు.. పదివేలు కూడా సరిగ్గా రావడం లేదు. రూ. 2 లక్షల రైతు రుణమాఫీ చేయలేదు. పింఛన్ రూ. 4 వేలు పెరగలేదు. వడ్లకు బోనస్ పెరగలేదు. అక్కాచెల్లెళ్లకు రూ. 2500 రాలేదు. అధికారంలోకి వచ్చి రెండు నెలలైనా పింఛన్ పెంచలేదు. పింఛన్ పెంచడానికి ఏ ప్రక్రియ కూడా అవసరం లేకపోయినా ఎందుకు పెంచడం లేదు? వంద రోజుల్లో హామీలు నెరవేర్చకపోతే ప్రజలు కర్రు కాల్చి వాతపెడతారు. రూ. 2 లక్షల రుణమాఫీ చేయకుండా పార్లమెంటు ఎన్నికలకు వెళ్తే ప్రజలు ఓటు వేయరు. పార్లమెంటు ఎన్నికల కోడ్ రాకముందే కాంగ్రెస్ హామీలను నిలబెట్టుకుని చిత్తశుద్ధి నిరూపించుకోవాలి అని హరీశ్‌రావు డిమాండ్ చేశారు.మేం ఎన్నికల మేనిఫెస్టోలో ఇవ్వని హామీలను కూడా అమలుచేశాం.. కాళేశ్వరం నీళ్లు తెచ్చి రైతుల కాళ్లు కడిగాం అని హరీశ్‌రావు గుర్తు చేశారు. ఇంటింటికి మంచినీళ్లు, 11 లక్షలమంది ఆడబిడ్డలకు కల్యాణ లక్ష్మి, రైతు బంధు హామీలను ఎన్నికల్లో ఇవ్వకపోయినా అమలు చేశాం. కరోనా కష్ట సమయంలో సైతం ప్రభుత్వం దగ్గర పైసల్లేకపోయినా బిల్లులు, ఎమ్మెల్యేల జీతాలు ఆపి రైతుంబంధు ఇచ్చాం. ఇప్పుడు ఏ సమస్యా లేకపోయినా కాంగ్రెస్ ఎందుకు ఇవ్వడం లేదు? రేవంత్ పాలనను కేసీఆర్ పాలనతో పోల్చి చర్చలు పెట్టండి. కాంగ్రెస్ దళితబంధు పక్కన పెట్టింది. గొల్లకుర్మలకు గొర్రెలు ఇవ్వడం లేదు. రూ. 2 లక్షల సాయం కూడా అందలేదు. కేసీఆర్ ప్రారంభించిన పనులను అడ్డుకుంటున్నారు. వచ్చిన నిధులను వెనక్కి పంపుతున్నారు. ఇదేనా అభివృద్ధి? అని హరీశ్‌రావు నిలదీశారు. భవిష్యత్ మనదే.. పార్లమెంటు ఎన్నికల్లో కష్టపడి పనిచేసి మెదక్‌లో భారీగా ఓట్లు వేయిద్దాం అని హరీశ్‌రావు పిలుపునిచ్చారు. పద్మమ్మ ఓడిపోయినా ప్రజలకు అందుబాటులో ఉంటున్నారు. మనం చేసిన మంచి పనులను ప్రచారం చేసుకోలేకపోయాం. కాంగ్రెస్ హామీలపై చర్చ పెట్టాలి. ఇచ్చిన హామీలు అమలు చేసేదాక ప్రభుత్వం మెడలు వంచుతాం. అసెంబ్లీలో ప్రజల పక్షాన కొట్లాడుతాం. కార్యకర్తలు అధైర్యపడొద్దు. పార్టీ మీకు అండగా ఉంటుంది. చీకటి తర్వాత వెలుగు వస్తుంది. ఓటమి తర్వాత గెలుపు దక్కుతుంది. మెదక్‌లో గులాబీ జెండా ఎగరేస్తాం అని ధీమా వ్యక్తం చేశారు.

# గంగపుత్రులు హక్కులకై ఐక్యంగా పోరాడాలి

- జీవో నెంబర్ 6 ను రద్దు చేయాలి
- చేప పిల్లలకు బదులు నగదు ఇవ్వాలి
- కమ్యూనిటీ హాలులకు నిధులు ఇవ్వాలి.
- స్థానిక సంస్థలు,నామినేటెడ్ పోస్టులలో ప్రాధాన్యతనివ్వాలి




**మెట్‌పల్లి జనవరి 28 (జనంసాక్షి):** మెట్ పల్లి పట్టణంలో ఆదివారం నాడు నరేంద్ర గార్డెన్ లో కోరుట్ల నియోజకవర్గం లో గంగపుత్రుల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమం ఘనంగా నిర్వహించడం జరిగింది. సమ్మేళనానికి ముఖ్య అతిథులుగా తెలంగాణ రాష్ట్ర గంగపుత్రుల ఐక్య రాష్ట్ర అధ్యక్షులు కావూరి వెంకటేష్, కోరుట్ల నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ జువ్వాడి నర్సింగరావు సీనియర్ నాయకులు కొమిరెడ్డి కరంచంద్, జిల్లా డిఎఫ్సిఎస్ చైర్మన్ పల్లికొండ ప్రవీణ్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సదర్భంగా గంగపుత్ర రాష్ట్ర ఐక్య అధ్యక్షులు కావూరి వెంకటేష్ మాట్లాడుతూ నూతనంగా ఏర్పడ్డ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వము గంగపుత్ర కు ఆర్థికంగా బలపడడానికి కృషి చేయాలని వారికి చెరువు ప్రమాదాలలో మరణించిన వారికి ఇన్సూరెన్స్ 50 సంవత్సరాల పైబడిన వారికి పింఛన్లు ఇవ్వాలని కోరారు.జిల్లా డిఎఫ్సిఎస్ చైర్మన్ పల్లికొండ ప్రవీణ్ మాట్లాడుతూ జీవో 06 రద్దు చేయాలని, అలాగే గంగపుత్రులకు నూతన వెహికల్స్ , చెరువుల అభివృద్ధి , ప్రభుత్వం ఇచ్చే చేపల బదులు నగదు ఇస్తే నాణ్యమైన చేపలు చెరువులో పెంచుకుంటామని , అలాగే కోరుట్ల నియోజకవర్గం లో చేపల పిల్లల ఉత్పత్తి కేంద్రం ఏర్పాటుకు సహకరించాలని , ప్రతి గ్రామా సంఘ భవనాలకు ప్రభుత్వం సహాయం చేయాలని , కోరుట్ల నియోజకవర్గం లో గంగపుత్ర శిక్షణ కేంద్రం ఏర్పాటు చేయాలని అన్నారు.అనంతరం కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర సీనియర్ నాయకులు కోరుట్ల నియోజకవర్గ ఇన్చార్జి జువ్వాడి నర్సింగ్ రావు మాట్లాడుతూ గంగపుత్ర అభివృద్ధికి కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉందని,ఇప్పుడు చెప్పిన డిమాండ్లను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని,అలాగే ఎమ్మెల్యేలకు ఇచ్చే 10 కోట్ల రూపాయలు అభివృద్ధి పనులకు కేటాయించిన రూపాయలతో పాటు మరో 10 కోట్లు నియోజకవర్గ ఇన్చార్జిలకు కేటాయించిన ముఖ్యమంత్రి కి కృతజ్ఞతలు తెలుపుతూ వాటిలో 10 కోట్ల రూపాయలు నియోజకవర్గంలో పలు గంగపుత్ర కమిటీ కమిటీ హాల్లకు కేటాయిస్తామని నియోజకవర్గ సమస్యలు మన జిల్లా ఇన్చార్జి ఉత్తమ్ కుమార్ కు తెలియజేసి అన్ని సమస్యలు పరిష్కరిస్తారని అన్నారు . ఈ కార్యక్రమంలో జిల్లా డి ఎఫ్ సి ఎస్ చైర్మన్ పల్లికొండ ప్రవీణ్, డైరెక్టర్స్ పర్రే శంకర్, తోకల రాజు ,ఎల్లా శ్రీనివాస్ ,పల్లికొండ భూమేష్, సముద్రాల రూప, శ్రీనివాస్, లచ్చయ్య ,రాజయ్య , గంగపుత్ర సర్పంచులు ఎంపిటిసిలు నాయకులు గంగపుత్రులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఆలోచన మత్స్యకారులకు మరణ శాసనం

**తెలంగాణ ఫిషరీస్ సొసైటీ వ్యవస్థాపక అధ్యక్షులు పిట్టల రవీందర్**

**పెద్దపల్లి,జనవరి 28(జనంసాక్షి) :** రాష్ట్రంలోని జలాశయాలన్నింటిలో సౌరశక్తి ఆధారంగా నీటిపై తెలియాడే సోలార్ విద్యుత్ ఉత్పత్తి కేంద్రాలను ఏర్పాటు చేయాలనే రాష్ట్ర ప్రభుత్వ సరికొత్త ఆలోచన రాష్ట్రంలోని మత్స్యకార కుటుంబాల భవిష్యత్తుపై మరణ శాసనం అవుతుందని, ఈ ప్రతిపాదనలను బెషరతుగా విరమించుకోవాలని, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న ఈ ప్రతిపాదనల వల్ల రాష్ట్రంలో లక్షలాదిమంది మత్స్యకారులకు ఉపాధి అవకాశాలు దెబ్బతింటాయని తెలంగాణ ఫిషరీస్ సొసైటీ వ్యవస్థాపక అధ్యక్షులు, తెలంగాణ ఫిషరీస్ ఫెడరేషన్ మాజీ చైర్మన్ పిట్టల రవీందర్ అభ్యంతరం వ్యక్తం చేశారు. ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ఇటీవల పునరుత్పాదక ఇంధన అభివృద్ధి సంస్థ (రెడ్ కో) కార్యకలాపాలపై హైదరాబాదులో నిర్వహించిన సమీక్ష సమావేశం సందర్భంగా రాష్ట్రంలోని అన్ని జలాశయాలలో నీటిపై తేలియాడే సోలార్ విద్యుత్ ఉత్పత్తి కేంద్రాల ఏర్పాటుకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించడాన్ని తెలంగాణ ఫిషరీస్ సొసైటీ తీవ్రంగా వ్యతిరేకిస్తున్నదని అన్నారు. తెలంగాణలోని వివిధ జలాశయాలకు చెందిన మత్స్యకార ప్రతినిధులు, తెలంగాణ ఫిషరీస్ సొసైటీ నాయకులతో కూడిన ప్రతినిధుల బృందం ఆదివారం ఎన్టీపీసీ రిజర్వాయర్లో ఏర్పాటుచేసిన ఫ్లోటింగ్ సోలార్ విద్యుత్తు ఉత్పత్తి కేంద్రాన్ని సందర్శించిన అనంతరం పెద్దపెల్లి జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. ఈ సందర్భంగా పిట్టల రవీందర్ మాట్లాడుతూ గతంలో కూడా అప్పటి రాష్ట్ర ప్రభుత్వం కొన్ని ఎంపిక చేసిన జలాశయాలలో నీటిపై తేలియాడే సోలార్ విద్యుత్తు ఉత్పత్తి కేంద్రాలను నెలకొల్పాలని ప్రతిపాదించిందని అయితే అందువల్ల ఉత్పన్నమయ్యే సామాజిక, పర్యావరణ సంబంధమైన సమస్యలపై తెలంగాణ ఫిషరీస్ సొసైటీ వ్యక్తం చేసిన అభిప్రాయాలను మన్నించిన అప్పటి రాష్ట్ర ప్రభుత్వం సదరు ప్రతిపాదనలను పక్కకు పెట్టిందని గుర్తుకు చేశారు.ప్రకృతిలో అందుబాటులో ఉన్న పునరుత్పాదక ఇంధన వనరులను మానవ సంక్షేమానికి వినియోగించుకునే విషయంలో తెలంగాణ ఫిషరీస్ సొసైటీకి ఎలాంటి అభ్యంతరాలు లేనప్పటికీ రిజర్వాయర్లలో సౌర విద్యుత్తు ఉత్పత్తి కేంద్రాలను ఏర్పాటు చేయడం వల్ల మత్స్యకారుల జీవనోపాధికి తీవ్రమైన ఆటంకాలు తలెత్తే ప్రమాదాన్ని నిలువరించడం కోసం మాత్రమే తాము ఈ ప్రతిపాదనలను వ్యతిరేకిస్తున్నట్లు పిట్టల రవీందర్ స్పష్టం చేశారు. రాష్ట్రంలోని సుమారు 159 రిజర్వాయర్లలో సుమారు నాలుగు లక్షల మంది మత్స్యకారులు తమ జీవనోపాధిని పొందుతున్నారని, ఈ రిజర్వాయర్లలో ఫ్లోటింగ్ సోలార్ విద్యుత్ ఉత్పత్తి కేంద్రాలు ఏర్పాటు చేయడం వల్ల ఈ మత్స్యకారుల చేపల వేటకు తీవ్రమైన ఆటంకాలు తలెత్తుతాయని, రిజర్వాయర్లలో సౌర విద్యుత్తును ఉత్పత్తి చేసేందుకు ఉపయోగించే సోలార్ ప్లేట్లు జలాశయంలోని అతి ముఖ్యమైన ప్రాంతాలలో ఆవరించి ఉండటం వల్ల ఆయా ప్రదేశాలలో చేపల వేటను నిషేధిస్తారని, ఈ పరిణామాలు మత్స్యకారుల జీవన స్థితిగతులపైన, ఆదాయ వనరులపైన, సామాజిక భద్రతపైన ప్రతికూల ప్రభావాలను తీవ్రస్థాయిలో చూపిస్తాయని ఆయన తన ఆందోళన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో ప్రజాస్వామిక పరిపాలన, ప్రజాపాలనను అందిస్తామని హామీ ఇచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వము రాష్ట్రంలో అత్యధిక జనాభా కలిగి ఉన్న మత్స్యకార సామాజిక వర్గాలకు ఇబ్బంది కలిగించే ఇట్లాంటి ఆలోచనలు ముందుకు తీసుకు రావడం తీవ్ర అభ్యంతరకరమని ఆయన ఆక్షేపించారు.ప్రతిపాదనను రాష్ట్ర ప్రభుత్వం ఉపసంహరించుకోవాలని ఆయన ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. సమావేశంలో కరీంనగర్ జిల్లా అధ్యక్షులు మాల కనకయ్య ముదిరాజ్, పెద్దపెల్లి జిల్లా అధ్యక్షులు పిల్లి చంద్రశేఖర్ ముదిరాజ్, జిల్లా మహిళా విభాగం కన్వీనర్ వేల్పుల సరోజన, మల్లన్న సాగర్ రిజర్వాయర్ ప్రతినిధులు దుద్దెడ గణేష్ ముదిరాజ్, మేడమైన కనకయ్య ముదిరాజ్, లోయర్ మానేరు డ్యాం రిజర్వాయర్ ప్రతినిధి అట్ల అనిల్ ముదిరాజ్, ఎల్లంపల్లి రిజర్వాయర్ ప్రతినిధి తోకల రాజేందర్ గంగపుత్ర, తదితరులు పాల్గొన్నారు.





## టీపీటీఎఫ్ రాష్ట్ర మహా సభలను విజయవంతం చేయాలి

**పోస్టర్ ఆవిష్కరించిన రాష్ట్ర టిపిటీఎఫ్ రాష్ట్ర మాజీ ప్రధాన కార్యదర్శి మైస శ్రీనివాస్, రాష్ట్ర బాధ్యులు జి.తిరుపతి రెడ్డి**

**కరీంనగర్ బ్యూరో, జనవరి 28 (జనంసాక్షి) :** ఫిబ్రవరి 11,12 తేదీలలో ఖమ్మంలో జరిగే టీపిటిఎఫ్ రాష్ట్ర మహ సభలను ఉపాధ్యాయులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాలుగొని విజయవంతం చేయాలని వారు పిలుపునిచ్చారు. అదివారం కరీంనగర్ జిల్లా పరిషత్ కార్యాలయంలో జరిగిన టీపిటిఎఫ్ కరీంనగర్ జిల్లా శాఖ తరుపున రాష్ట్ర మహ సభల పోస్టర్ల కరపత్రాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా కరీంనగర్ జిల్లా టీపిటీఎఫ్ అధ్యక్షుడు పోరెడ్డి దామోదర్ రెడ్డి, రాష్ట్ర కార్యదర్శి మాదుగుల రాములు, జి. తిరుపతి రెడ్డి , రాష్ట మాజీ ప్రధాన కార్యదర్శి మైస శ్రీనివాసులు, సిరిసిల్ల జిల్లా అధ్యక్షుడు డి.భూపాల్ రెడ్డి, పెద్దపల్లి మాట్లాడుతూ... ఉపాధ్యాయ సమస్యల పరిష్కారం కోసం, నిరంతరం కృషి చేస్తున ఏకైక సంఘం టీపిటిఎఫ్ అని వారు తెలిపారు. ఖమ్మం జిల్లాలో జరిగే రాష్ట్ర మహ సభలకు మేదావులు , ఉపాధ్యాయులు, విద్యార్థులు పెద్ద ఎత్తున తరలిరావలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో టీపిటిఎఫ్ కరీంనగర్ జిల్లా శాఖ బాధ్యులు మాదుగుల రాములు, పోరెడ్డి దామోదర్ రెడ్డి, రమణా చారి, పర్ష రాములు, సిహెచ్. పోచయ్య, అర్కాల శ్రీనివాస్ , శశిధర్, రాజయ్య, సంధ్యా రాణి, వి. బాలయ్య, వై.తిరుపతి, రామ్ నారాయణ, స్వామి తదితరులు పాల్గొన్నారు.

## బిఎస్ పి విస్తృతస్థాయి సమీక్ష

**- నియోజకవర్గ స్థాయిఅధ్యక్షుడు వాసాలరామస్వామి**

**జమ్మికుంట(జనంసాక్షి):** బి ఎస్ పి పార్టీ నియోజకవర్గ విస్తృత స్థాయి సమావేశం అధ్యక్షుడు వాసాల రామస్వామి అద్వర్యంలో రాబోయే పార్లమెంట్ ఎలక్షన్స్ లోఅనుసరించాల్సిన విధి విధానల గురించి పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తల సమావేశం నిర్వహించు కోవడం జరిగింది.ఈ సమావేశంకు ముఖ్యఅతిధులు గా అంకని బాను, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పార్లమెంట్ ఇంచార్జ్ దాసరి ఉష, రాష్ట్ర కార్యదర్శి దొడ్డే సమ్మయ్య, మహిళ రాష్ట కన్వీనర్ శిరీష. జోనల్ కన్వీనర్ జన్ను స్వరూప, జిల్లా కన్వీనర్ మిడిదొడ్డి స్వప్న, జిల్లా ఇంచార్జ్ మంద బాలన్న జిల్లా అధ్యక్షుడు మేకల రవీందర్ పాల్గొని మాట్లాడతు బి ఎస్ పి పార్టీని కరీంనగర్ నుండి పార్లమెంట్ కు పంపాలని కోరారు. ఇట్టి కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి లు మారపెల్లి మోగిలయ్య ,ఇంచార్జ్‌శ్రీనివాస్ ,హుజురాబాద్ అసెంబ్లీ మహిళనాయకురాలు గిన్నారపు శైలజ,అసెంబ్లీ కమిటీ నాయకులు 5 మండలాల అధ్యక్షులు మండల నాయకులు,సెక్టర్ బూత్ గ్రామ నాయకులు యువకులు, కార్యకర్తలు పెద్ద మొత్తంలో పాల్గొని ఎన్నికల యుద్ధం లో ముందుంటామని బహుజన సమాజ్ పార్టీ ని పార్లమెంట్ కు పంపే విధంగా శక్తి వంచన లేకుండా ఆర్ ఎస్ పి నాయకత్వంలో పనిచేస్తామని ప్రతిజ్ఞ చేయడం జరిగింది.

ఆట

## నా భార్య మాటలే ప్రేరణగా నిలిచాయి..: రోహన్ బోపన్న

కెరీర్‌లో తొలిసారి ఆస్ట్రేలియన్ ఓపెన్‌ను దక్కించుకున్న భారత టెన్నిస్ స్టార్ రోహన్ బోపన్న (ఖీనీప్త్రజీని ఃనీజూజీనినిజీ) తన సక్సెస్ రహస్యాన్ని వెల్లడించాడు. ఈ వయసులోనూ టెన్నిస్‌లో రాణించడానికి తన సతీమణి సుప్రియా అనన్య బోపన్న కారణమని తెలిపాడు. ఆమె చెప్పిన మాటల నుంచే స్ఫూర్తి పొందానని గుర్తు చేసుకున్నాడు.”ఒక రోజు నా భార్యతో మాట్లాడుతుంటే.. ఆమె చెప్పిన మాటలు నా జీవితాన్ని మార్చేశాయి. ‘నీ అవకాశాల పరిమితిని మార్చుకున్నప్పుడు.. ప్రతిదీ మారిపోతుంది. 25 ఏళ్లకు ఒకటి.. 30 ఏళ్లకు మరొకటి.. 40 ఏళ్లకు అనుకున్నది జరగాలని అనుకుంటూ ఉంటాం. నిలకడగా దాని గురించే చెబుతూ ఉంటే తప్పకుండా ఏదొక సమయంలో సాధిస్తాం. అది క్రీడలైనా.. జీవితానికైనా సరే వర్తిస్తుంది. వాటిని అవకాశాలుగా మార్చుకున్నప్పుడు పరిమితులు తొలిగిపోతాయి’ అన్న ఆమె మాటలు ప్రభావం చూపాయి. నా భార్య, కుమార్తె త్రిథ ఎంతో మద్దతుగా నిలిచారు. నేను ఆట నుంచి నిష్క్రమిస్తానని కొన్నేళ్ల కింద ఆమెకు ఓ వీడియో మెసేజ్ పెట్టా. ఎందుకంటే అప్పట్లో నేను మ్యాచ్‌లు గెలవలేకపోయా. అయిదు నెలల్లో ఒక్క మ్యాచూ నెగ్గలేదు. అందుకే నా ప్రయాణం ముగిసిందని అనుకున్నా. కానీ నా పట్టుదల, నాలో ఉన్నది ఇంకేదో నన్ను ఆటలో కొనసాగేలా చేశాయి” అని బోపన్న వెల్లడించాడు.”ఈ వారం ప్రారంభంలో రోహన్ డబుల్స్ ర్యాంకింగ్స్‌లో టాప్ ర్యాంక్‌కు వస్తే.. ఆస్ట్రేలియన్ ఓపెన్‌ను గెలుస్తాడని భావించాం. ఇప్పుడు ఆ ఘనత సాధించాడు. ఏం చెప్పాలో తెలియడం లేదు. ఇండియన్‌గా ఎంత గర్వపడుతున్నామో.. అంతకంటే ఎక్కువగా ఓ ఫ్రెండ్‌గా గర్వపడుతున్నా” అని తెలిపింది





# ఊరించి.. ఉసూరుమనిపించారు

### ఉప్పల్ టెస్టులో భారత్ ఓటమి.. 28 రన్స్‌తో ఇంగ్లాండ్ విజయం

### హార్ట్‌లే దెబ్బకు హడల్.. - ఓలీ పోప్ సూపర్ ఇన్నింగ్స్..

తొలి ఇన్నింగ్స్‌లో 190 పరుగుల ఆధిక్యం.. తీరా విజయం కోసం తీవ్రంగా చెమటోడ్చాల్సిన పరిస్థితి. ప్రత్యర్థి నిర్దేశించిన 231 పరుగుల లక్ష్యఛేదనలో 202 పరుగులకే ఆలౌట్..టాప్ ఆర్డర్ చేతులెత్తేసింది.. లోయర్ ఆర్డర్ బ్యాటర్ల పోరాటం సరిపోలేదు. ఇదంతా ఇంగ్లాండ్‌తో జరిగిన తొలి టెస్టులో టీమ్‌ఇండియా ఎదుర్కొన్న కఠిన సవాల్..ఉప్పల్ వేదికగా జరిగిన మొదటి టెస్టులో భారత్‌పై ఇంగ్లాండ్ 28 పరుగుల తేడాతో విజయం సాధించింది. టాప్ బ్యాటర్లు విఫలమైన ఈ మ్యాచ్‌లో.. అశ్విన్ (28) – శ్రీకర్ భరత్ (28) ఎనిమిదో వికెట్‌కు 57 పరుగులు జోడించారు. స్వల్ప వ్యవధిలో వీరిద్దరూ ఔట్ కావడంతో భారత్ ఆశలు ఆవిరయ్యాయి. అంతకుముందు రోహిత్ శర్మ (39) మాత్రమే ఫర్వాలేదనిపించాడు. కేఎల్ రాహుల్ (22), అక్షర్ పటేల్ (17), శ్రేయస్ అయ్యర్ (13), యశస్వి జైస్వాల్ (15) ఎక్కువ సేపు నిలవలేదు. రవీంద్ర జడేజా (2), శుభ్‌మన్ గిల్ (0) ఘోరంగా విఫలమయ్యారు. సిరాజ్ (12), బుమ్రా (6×) కూడా కాసేపు పోరాటంతో ఓటమి అంతరం మాత్రమే తగ్గింది. టామ్ హార్ట్‌లే ఏడు.. రూట్, జాక్ లీచ్ చెరో వికెట్ తీశారు. ఐదు టెస్టుల సిరీస్‌లో ఇంగ్లాండ్ 1–0 ఆధిక్యంలోకి దూసుకెళ్లింది. భారత టాప్ బ్యాటర్లు స్పిన్‌కు దాసోహం కావడం అభిమానులను నిరాశకు గురి చేసింది. ఇంగ్లాండ్ అరంగేట్ర స్పిన్నర్ టామ్ హార్ట్‌లేకు (7/62) వికెట్లు సమర్పించారు. ఫార్వర్డ్ షార్ట్ లెగ్ వద్ద ఓలీ పోప్ అద్భుతమైన క్యాచ్‌లు పట్టడంతో గిల్, యశస్వి పెవిలియన్‌కు చేరారు. రోహిత్‌ను వికెట్ల ముందు పట్టేశాడు. ఈ మూడు వికెట్లూ హార్ట్‌లే ఖాతాలోనే పడ్డాయి. రవీంద్ర జడేజా అనవసర పరుగుకు యత్నించి వికెట్‌ను ఇచ్చేశాడు. స్వల్ప వ్యవధిలోనే భారత బ్యాటర్లను పెవిలియన్‌కు చేర్చి మ్యాచ్‌పై ఇంగ్లాండ్ పట్టు సాధించేందుకు ప్రయత్నించింది. అయితే, అశ్విన్ – భరత్ జోడీ మళ్లీ పోటీలోకి తెచ్చింది. ఇవాళ ఆట మరో రెండు ఓవర్లలో ముగుస్తుందనగా.. శ్రీకర్ భరత్‌ను అద్భుతమైన బంతికి హార్ట్‌లే బౌల్డ్ చేశాడు. ఫలితం తేలే అవకాశం ఉండటంతో మ్యాచ్‌ను మరో అర గంటపాటు పొడిగించడం జరిగింది. కాసేపట్లోనే అశ్విన్ కూడా హార్ట్‌లే బౌలింగ్‌లో స్టంపౌటయ్యాడు. బుమ్రా, సిరాజ్ కాసేపు క్రీజ్‌లో ఉన్నప్పటికీ.. విజయతీరాలకు చేర్చలేకపోయారు. హార్ట్‌లే బౌలింగ్‌లో సిరాజ్ భారీ షాట్‌కు ముందుకు రావడంతో వికెట్ కీపర్ వికెట్లను గిరాటేశాడు. బ్యాటింగ్‌కు కష్టమైన పిచ్‌పై ఓలీ పోప్ (196) కీలక ఇన్నింగ్స్ ఆడాడు. ఓ వైపు వికెట్లు పడినా జట్టుకు భారీ స్కోరు అందించాడు. దీంతో 190 పరుగుల లోటుతో రెండో ఇన్నింగ్స్‌ను ఆడిన ఇంగ్లాండ్ భారత్ ఎదుట 231 పరుగులను లక్ష్యంగా నిర్దేశించగలిగింది. ఓవర్ నైట్ 316/6 స్కోరుతో నాలుగో రోజు ఆటను ప్రారంభించిన ఇంగ్లాండ్ త్వరగానే వికెట్‌ను చేజార్చుకుంది. రెహాన్ (28) రూపంలో 7వ వికెట్ పడింది. ఆ తర్వాత వచ్చిన టామ్ హార్ట్‌లే (34)తో కలిసి ఓలీ పోప్ 8వ వికెట్‌కు 80 పరుగులు జోడించాడు. ఆఖర్లో దూకుడుగా బ్యాటింగ్ చేసిన పోప్ పదో వికెట్‌గా పెవిలియన్‌కు చేరాడు.

స్కోరు వివరాలు:

ఇంగ్లాండ్: తొలి ఇన్నింగ్స్ 246/10. రెండో ఇన్నింగ్స్ 420/10

భారత్: తొలి ఇన్నింగ్స్ 436/10. రెండో ఇన్నింగ్స్ 202/10



# ఆస్ట్రేలియన్ ఓపెన్ విజేతగా సినర్

### తొలి రెండు సెట్లు ఓడినా.. గెలుపు

వరుసగా రెండు సెట్లలో ఓటమి.. సీనియర్ ప్లేయర్ దూకుడు.. ఇలాంటి సమయంలో ఎవరైనా సరే మ్యాచ్‌ను అప్పగించేసి వచ్చేస్తారు. కానీ, చరిత్రలో నిలిచిపోయేలా అద్భుత పోరాటంతో తొలిసారి గ్రాండ్‌స్లామ్‌ను సాధించాడు ఇటలీ టెన్నిస్ ప్లేయర్ జనిక్ సినర్ (ఏజీనినితిని వాతినినివతీ).

ఆస్ట్రేలియన్ ఓపెన్ పురుషుల సింగిల్స్ విజేతగా నిలిచాడీ 22 ఏళ్ల కుర్రాడు. అంతకుముందు సెమీస్‌లో ప్రపంచ నంబర్ టూ ర్యాంకర్ నొవాక్ జకోవిచ్‌కు చుక్కలు చూపించిన జనిక్ సినర్ ఫైనల్‌లోనూ అదే ఊపు ప్రదర్శించాడు. ఆరంభంలో ఒత్తిడికి గురై వెనుకబడినప్పటికీ.. పుంజుకుని టైటిల్‌ను తన ఖాతాలో వేసుకున్నాడు. దాదాపు 3 గంటల 45 నిమిషాల పాటు సాగిన ఫైనల్ పోరులో రష్యా స్టార్ డానిల్ మెద్వెదెవ్‌పై 3–6, 3–6, 6–4, 6–4, 6–3 తేడాతో జనిక్ విజయం సాధించాడు. ఆరంభంలో పెద్దగా పోరాడకుండానే తలొగ్గిన సినర్‌ను మెద్వెదెవ్ తక్కువగా అంచనా వేశాడు. వరుసగా చివరి మూడు సెట్లను నెగ్గిన జనిక్ తొలి గ్రాండ్‌స్లామ్‌ను సొంతం చేసుకున్నాడు.

## జట్టుగా విఫలమయ్యామన్న రోహిత్..

ఐదో స్థానానికి పడిన భారత్

ఉప్పల్ టెస్టులో ఇంగ్లాండ్ చేతిలో (ఎఔఆ లబ ఇఔఉ) ఓడిపోవడంపై టీమ్‌ఇండియా కెప్టెన్ రోహిత్ శర్మ స్పందించాడు. నాలుగు రోజులపాటు సాగిన ఈ మ్యాచ్‌లో ఎక్కడ పొరపాటు జరిగిందనేది ఇప్పుడే చెప్పలేమని..జట్టుగా విఫలమయ్యామని మాత్రమే చెప్పగలనని రోహిత్ వ్యాఖ్యానించాడు. ఓలీ పోప్ అద్భుత బ్యాటింగ్‌తో మ్యాచ్ దూరమైందని పేర్కొన్నాడు.”తొలి ఇన్నింగ్స్‌లో 190 పరుగుల ఆధిక్యం సాధించాం. మ్యాచ్‌లో ఆధిపత్యం ప్రదర్శించామని భావించాం. కానీ, భారత పిచ్ పరిస్థితుల్లో విదేశీ ప్లేయర్ అద్భుతమైన ఆటతీరును ప్రదర్శించడం చూశాం. ఓలీ పోప్ సూపర్ ఇన్నింగ్స్ ఆడాడు. ఈ మ్యాచ్‌లో ఇంగ్లాండ్ విజయం సాధించడానికి ప్రధాన కారణం అతడే. మా బౌలర్లు తమ ప్రణాళికలను సరిగ్గానే అమలు చేశారు. కానీ, వాటన్నింటినీ పోప్ పటాపంచలు చేస్తూ ఆడాడు. ఈ మ్యాచ్‌లో 230 పరుగుల లక్ష్యం ఛేదించగలమని భావించా.



# సీఎం రేవంత్ రెడ్డితో టాలీవుడ్ నిర్మాతల భేటి

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని టాలీవుడ్ ప్రముఖ నిర్మాతలు మర్యాద పూర్వకంగా కలిశారు. సీఎం నివాసంలో సమావేశమై కాసేపు ముచ్చటించారు. ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన సందర్భంగా ఆయనకు పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు. సీఎంను కలిసిన వారిలో తెలుగు ఫిల్మ్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షుడు దిల్ రాజు, తెలుగు ఫిల్మ్ ప్రొడ్యూసర్స్ కౌన్సిల్ అధ్యక్షుడు కె. ఎల్. దామోదర ప్రసాద్, కౌన్సిల్ సెక్రటరీ ప్రసన్న కుమార్, తెలంగాణ స్టేట్ ఫిల్మ్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షుడు సునీల్ నారంగ్, ప్రొడ్యూసర్స్ గిల్డ్ ప్రెసిడెంట్ పీవీ రవి కిశోర్, ట్రెజరర్ బాపినీడు, సుప్రియ తదితరులు ఉన్నారు. ప్రముఖ హీరో వెంకటేశ్ ఆయన సోదరుడు, ప్రముఖ నిర్మాత సురేశ్ బాబు సీఎంను శనివారం కలిశారు. సంబంధిత ఫొటోలు నెట్టింట అందరి దృష్టిని ఆకర్షించాయి..

జనంసాక్షి సినిమా



## వైజాగ్ బీచ్ క్లీనింగ్‌లో లావణ్య త్రిపాఠి

హైదరాబాద్: తన తదుపరి ప్రాజెక్ట్ ‘మిస్ పర్ఫెక్ట్’ ప్రమోషన్స్‌లో భాగంగా విశాఖపట్నంలో సందడి చేశారు నటి లావణ్య త్రిపాఠి జాతీయ పరిశుభ్రత దినోత్సవాన్ని పురస్కరించుకుని వైజాగ్ వాలంటీర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో చేపట్టిన బీచ్ క్లీనింగ్ కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. “మీ అందరితో కలిసి ఈ కార్యక్రమంలో పాల్గొనడం సంతోషంగా ఉంది. వైజాగ్ అంటే నాకెంతో ఇష్టం. ఎన్నో సూపర్‌హిట్ చిత్రాలను ఇక్కడే షూట్ చేశారు. ప్రతి ఒక్కరూ తమ ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి” అని పిలుపునిచ్చారు. డిస్నీ + హాట్‌స్టార్ వేదికగా ఫిబ్రవరి 2 నుంచి ప్రసారం కానున్న ‘మిస్ పర్ఫెక్ట్’ను వీక్షించాలని కోరారు.

# సూర్యకు జోడీగా జాన్వీకపూర్..?

బాలీవుడ్ దర్శకుడు రాకేశ్ ఓంప్రకాశ్ మిశ్రా ప్రతిష్ఠాత్మకంగా తెరకెక్కించనున్న ప్రాజెక్ట్ ‘కర్ణ’ మహాభారతంలోని కర్ణుడి పాత్రను ఆధారంగా చేసుకుని దీనిని తీర్చిదిద్దనున్నట్లు వార్తలు వస్తున్నాయి. సూర్య హీరోగా నటించనున్నారు. ప్రస్తుతం ప్రీ ప్రొడక్షన్ పనులు జరుగుతున్నాయి. తాజాగా ఈ ప్రాజెక్ట్‌కు సంబంధించి ఓ ఆసక్తికర విషయం నెట్టింట వైరల్‌గా మారింది. శ్రీదేవి కుమార్తె, నటి జాన్వీకపూర్ (ఏజీనిష్త్రలతి ఐజీజూనీనీతీ) ఇందులో కథానాయికగా కనిపించనున్నట్లు తెలుస్తోంది. ఈ మేరకు చిత్రబృందం ఇప్పటికే ఆమెను సంప్రదించారని బాలీవుడ్‌లో వార్తలు చక్కర్లు కొడుతున్నాయి. దీనిపై చిత్రబృందం నుంచి కానీ, నటి టీమ్ నుంచి కానీ ఎలాంటి అధికారిక ప్రకటన వెలువడలేదు. పాన్ ఇండియా స్థాయిలో ఈ సినిమా రూపుదిద్దుకోనుంది. రెండు భాగాల్లో విడుదల కానుంది. ఫర్హాన్ అక్తర్ నిర్మాతగా వ్యవహరిస్తున్నారు. బాలీవుడ్ నటుడు షాహిద్‌కపూర్‌తో ఈ ప్రాజెక్ట్ చేయాలని రాకేశ్ భావించారు. అనుకోని కారణాలతో వైదొలగారు.



# అఘోరాగా విశ్వక్‌సేన్..

## ‘గామి’ ఫస్ట్‌లుక్ పోస్టర్ రిలీజ్

హైదరాబాద్: విశ్వక్ సేన్ హీరోగా నటిస్తోన్న కొత్త చిత్రం ‘గామి’ విద్యాధర్ దర్శకుడిగా పరిచయమవుతున్నారు. తాజాగా ఈ సినిమా ఫస్ట్‌లుక్ పోస్టర్‌ను చిత్రబృందం విడుదల చేసింది.”అతని అతిపెద్ద భయం మానవ స్పర్శ. లోతైన కోరిక కూడా మానవ స్పర్శే. ఒక వ్యక్తి విభిన్నమైన కథ.. భయాన్ని జయించడానికి అతడి ప్రయాణం” అని క్యాప్షన్ జత చేసింది. విభిన్నమైన కథాంశంతో తెరకెక్కుతోన్న ఇందులో విశ్వక్ అఘోరాగా కనిపించను న్నారు. చాందినీ చౌదరి కథానాయిక. త్వరలోనే ఇది ప్రేక్షకుల ముందుకు రానుంది.’గామి’ని ఉద్దేశించి ఇటీవల ఓ ఇంటర్వ్యూలో విశ్వక్ స్పందించారు. దాదాపు నాలుగున్నర ఏళ్లగా దాని కోసం వర్క్ చేస్తున్నట్లు చెప్పారు. తన పాత్ర చాలా విభిన్నంగా ఉంటుందన్నారు. హిమాలయాలు, వారణాసి వంటి ప్రాంతాల్లో షూట్ చేశామన్నారు. కథ విషయంలో దర్శకుడు ఎంతో స్పష్టంగా ఉన్నారని తెలిపారు. సినిమా షూటింగ్ పూర్తైందని.. చిత్రం విడుదలకు ఆసక్తిగా ఎదురుచూస్తున్నానని చెప్పారు.





# నటిని పెళ్లాడిన ‘అల.. వైకుంఠపురములో..’ ఫేం గోవింద్ పద్మసూర్య

‘అల.. వైకుంఠపురములో’తో తెలుగువారికి చేరువైన మలయాళీ నటుడు గోవింద్ పద్మసూర్య విలన్ తనయుడిగా పైడితల్లి పాత్రలో గోవింద్ నటనకు మంచి మార్కులు పడ్డాయి. తాజాగా ఆయన వివాహబంధంలోకి అడుగుపెట్టారు. మలయాళీ సీరియల్ నటి గోపికా అనిల్‌ను ఆయన పెళ్లి చేసుకున్నారు. కేరళలోని ప్రముఖ దేవాలయంలో వీరి వివాహం వేడుకగా జరిగింది. ఇరు కుటుంబాల పెద్దలు హాజరై వధూవరులను ఆశీర్వదించారు. దీనికి సంబంధించిన ఫొటోలను గోవింద్ తాజాగా అభిమానులతో పంచుకున్నారు. నూతన జంటకు నెటిజన్లు శుభాకాంక్షలు చెబుతున్నారు.’డాడీ కూల్’, ‘ఐజీ’, ‘కాలేజ్ డేస్’ వంటి చిత్రాలతో మలయాళంలో గుర్తింపు తెచ్చుకున్నారు గోవింద్ పద్మసూర్య. అక్కడ వరుస సినిమాలు చేస్తోన్న ఆయన ‘అల.. వైకుంఠపురములో’తో తెలుగులోకి ఎంట్రీ ఇచ్చారు. ‘బంగార్రాజు’, ‘లైక్ షేర్ అండ్ సబ్‌స్క్రైబ్’ లోనూ యాక్ట్ చేశారు. ‘మీట్ క్యూట్’లో కీలక పాత్ర పోషించారు

# ఏడాది చివరికల్లా ఎల్కతుర్తి-సిద్దిపేట హైవే విస్తరణ పనులు పూర్తి

- శరవేగంగా కొనసాగుతున్న 4 లేన్ విస్తరణ పనులు
- బస్వాపూర్-ఆరేపల్లి వద్ద 4 లేన్ పనులు, బ్రిడ్జి పనులను పరిశీలించిన బండి సంజయ్



**కోహెడ, జనవరి 28 (జనంసాక్షి) :** ఈ ఏడాది చివరి నాటికి ఎల్కతుర్తి - సిద్దిపేట జాతీయ రహదారి 4 లేన్ విస్తరణ పనులను పూర్తి చేయనున్నట్లు బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ కుమార్ తెలిపారు. సాయంత్రం హుస్నాబాద్ నుండి ఎల్కతుర్తి వెళుతూ మార్గమధ్యలో బస్వాపూర్, ఆరేపల్లి వద్ద కొనసాగుతున్న బ్రిడ్జి పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా అక్కడి ఇంజనీర్లతో పనుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. పనులు శరవేగంగా కొనసాగుతున్నాయని, ఏడాదిలోపు పనులను పూర్తి చేసి ప్రజలకు పూర్తి స్థాయిలో అందుబాటులోకి తెస్తామని తెలిపారు. 1461 కోట్ల రూపాయల వ్యయంతో చేపట్టిన ఎల్కతుర్తి - సిద్దిపేట- మెదక్ జాతీయ రహదారి విస్తరణ పనుల నిర్మాణానికి ప్రధానమంత్రి నరేంద్రమోదీ 2022 నవంబర్ లో శంకుస్థాపన చేసిన విషయం తెలిసిందే. అందులో భాగంగా కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలో మొత్తం 578.85 కోట్లరూపాయల వ్యయంతో 63.641 కిలోమీటర్ల మేరకు పనులు ప్రస్తుతం జరుగుతున్నాయి. అందులో భాగంగా సిద్దిపేట జిల్లా రంగధామంపల్లి బ్రిడ్జి నుండి ఎల్కతుర్తి జంక్షన్ వరకు మిట్టపల్లి, ముంద్రాయి, పల్మాకుల, బద్దిపడగ, బస్వాపురం, సముద్రాల, పందిళ్ల, హుస్నాబాద్, పోతారం(ఎస్), జిల్లెలగడ్డ, ముల్కనూర్, కొత్తపల్లి, ఇందిరానగర్, ఎల్కతుర్తి గ్రామాల మీదుగా రహదారి విస్తరణ పనులు జరుగుతున్నయి. బస్వాపూర్, పందిళ్ల వద్ద మేజర్ బ్రిడ్జిల నిర్మాణంతోపాటు 26 మైనర్ బ్రిడ్జీల పునర్నిర్మాణం పనులు జరుగుతున్నాయి. ఈ రహదారి విస్తరణ పనుల్లో బాగంగా కల్వర్టు నిర్మాణం, జంక్షన్ ఇంప్రూవ్ మెంట్, రీ అలైన్మెంట్లు, స్ట్రక్చర్ పనుల పురోగతిలో ఉన్నాయని ఈ సందర్భంగా బండి సంజయ్ కు వివరించారు. ప్రజలకు ఇబ్బంది కాకుండా రోడ్డు నిర్మాణ పనులు చేపట్టేలా జాగ్రత్తలు తీసుకోవాలని బండి సంజయ్ అధికారులకు సూచించారు. ఈ రహదారిపై ప్రయాణించే ప్రజల కోసం ప్రత్యేకంగా విశ్రాంతి గ్రుహాలు, మరుగుదొడ్లను నిర్మించాలని సూచించారు.

# 'అపోలో' ఆదర్శప్రాయమైన సేవలకు గుర్తింపు



**హైదరాబాద్, జనవరి 28 (జనంసాక్షి) :** రాజీవ్ ఆరోగ్యశ్రీ, ఆయుష్మాన్ భారత్ ప్రధాన్ మంత్రి జన్ ఆరోగ్య యోజన (ఏబీ పీఎం-జేఏవై) కింద అపోలో ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ చేస్తున్న ఆదర్శప్రాయమైన సేవలకు గుర్తింపు లభించింది. అపోలో సేవలను గుర్తిస్తూ హైదరాబాద్ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అపోలో ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్, రీసెర్చ్ సీవోవో అపర్ణా రెడ్డికి ప్రశంసాపత్రాన్ని అందజేశారు. అపోలో ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ రెండు దశాబ్దాలుగా తెలంగాణ రాష్ట్రంలో రాజీవ్ ఆరోగ్యశ్రీ, ఆయుష్మాన్ భారత్ ప్రధాన మంత్రి జన్ ఆరోగ్య యోజన కింద అనేక మంది రోగులకు చికిత్స అందించింది. ఈ కార్యక్రమంలో ఆరోగ్యశ్రీ జాయింట్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ వెంకట దీపక్ చోడిపల్లి, జిల్లా రెవెన్యూ అధికారి వెంకటా చారి, ఆరోగ్యశ్రీ జిల్లా మేనేజర్ మహబూబ్ పాషా, జాయింట్ కలెక్టర్ మధుసూధన్, ఏఐఎంఎస్ఆర్ సీనియర్ మెడికల్ అడ్మినిస్ట్రేటర్ డాక్టర్ రాజేష్, అడ్మిన్ ఆఫీసర్ సునీల్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలంతా సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో జీవించాలి



**హైదరాబాద్, జనవరి 28 (జనంసాక్షి) :** సర్వ సౌభాగ్య దేవిత్రయ గీతా జ్ఞాన యజ్ఞం చివరి రోజు కార్యక్రమంలో టూరిజం పూర్వ చైర్మన్ ఐవీఎఫ్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు, ఐవీఎఫ్ నేషనల్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఉప్పల శ్రీనివాస్ గుప్త పాల్గొన్నారు. హైదరాబాద్, కర్మన్ ఘాట్ లోని శ్రీలక్ష్మి కన్వెన్షన్ హాల్ లో బ్రమ్మర్షి రాజేశ్వర శర్మ ఆధ్వర్యంలో యజ్ఞంలో శ్రీ సర్వ సౌభాగ్య దేవిత్రయ గీతా జ్ఞాన యజ్ఞం.. కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఉప్పల శ్రీనివాస్ గుప్త మాట్లాడుతూ.. లోక కల్యాణార్థం కోసం, ప్రపంచ శాంతి కోసం కాశీ విశ్వనాథ స్వామి వారి దివ్య సన్నిధి కాశీ క్షేత్రం నుండి తీయబడిన ప్రత్యేక వన మూలికల చేత ప్రత్యేక యజ్ఞము నిర్వహిస్తున్న..లక్ష్మీ కన్వెన్షన్ యాజమాన్యం శ్రీను, సురేష్, బాలరాజు,గార్ల ఆధ్వర్యంలో బ్రమ్మర్షి రాజేశ్వర శర్మ గారి-నేతృత్వంలో శ్రీలక్ష్మి కన్వెన్షన్ హాల్ లో మూడు రోజులుగా చేస్తున్న యజ్ఞంలో భాగస్వామ్యం అయినందుకు చాలా సంతోషంగా ఉందన్నారు.లోక కల్యాణార్థం, ప్రపంచ శాంతి కోసం చేస్తున్న ఈ యజ్ఞం వలన ప్రజలంతా బాగుండాలని, అందులో మనముండాలని, రాష్ట్ర ప్రజలంతా సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో జీవించాలని ఆ సాయి నాధుడిని, వెంకటేశ్వర స్వామిని కోరుకుంటున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో.. సూరిశెట్టి శ్రీనివాస్ గుప్త, సూరిశెట్టి సురేష్ గుప్త,సూరిశెట్టి బాలరాజు గుప్త, ఆర్యవైశ్య నాయకులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలి

- ప్రొఫెసర్ కూరపాటి వెంకటనారాయణ



**వరంగల్, జనవరి 28 (జనంసాక్షి) :** తెలంగాణ రాష్ట్రం అన్ని రంగాలలో అభివృద్ధి చెందాలని ప్రొఫెసర్ కూరపాటి వెంకట నారాయణనారాయణ ఆకాంక్షించారు. కాకతీయ యూనివర్సిటీ దూర విద్యా కేంద్రంలోని సెమినార్ హాల్లో ఆదివారం జర్నలిజం, మాస్ కమ్యూనికేషన్ డిపాట్మెంట్ అధిపతి రాష్ట్ర పూలే అశయ సాధన సమితి వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ సంగని మల్లేశ్వర్ ఆధ్వర్యంలో తెలంగాణ పునర్నిర్మాణం దశ -దిశ అనే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ప్రొఫెసర్ కూరపాటి వెంకటనారాయణ, ఎఫ్లూ ప్రొఫెసర్ రాజారాం, కె.యు ప్రొఫెసర్ తాదురి శాస్త్రి హాజరయ్యారు. ఈ సదస్సుకు అధ్యక్షత వహించిన పాస్ వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ సంగని మల్లేశ్వర్ మాట్లాడుతూ ప్రగతి భవన్ ను మహాత్మ జ్యోతిరావు పూలే భవన్‌గా నామకరణం చేసినందుకు ధన్యవాదాలు తెలిపారు.రాష్ట్రాన్ని పూర్తిస్థాయిలో పునర్జీవనం చేయాలని అన్నారు. యూనివర్సిటీలో ఖాళీలు వెంటనే భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. నామినేటెడ్ పదవుల్లో తెలంగాణ ఉద్యమకారులకు ప్రాధాన్యత ఇవ్వాలని, జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలని, విద్యారంగానికి 6.5 నుంచి 15 శాతం బడ్జెట్ కేటాయించాలని కోరారు. 317 ,142 జీవోలు పునః పరిశీలన చేయాలని సదస్సు తీర్మానం చేసింది. అనంతరం ప్రొఫెసర్ కూరపాటి వెంకటనారాయణ మాట్లాడుతూ గత ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రంలో రిపేర్ చేయవలసింది పోయి కూల్చివేసిందని అన్నారు.కానీ కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ పునర్నిర్మాణం చేయాలని అన్నారు. గతంలో మంత్రిమండలి భజన మండలి గా మారిపోయిందని విమర్శించారు.కేసీఆర్ ను ఇలవేల్పుగా ,కెసిఆర్ కుటుంబానికి దాసోహం అయ్యారని అన్నారు.పదవి విరమణ పొందిన వారి కులాల్లో ఉన్నవారికి పోస్టింగ్ ఇచ్చారని అన్నారు. డబ్బులు తీసుకువచ్చిన వారికి సచివాలయంలో అవకాశం కల్పించారు కానీ సమస్యల తో వచ్చిన వారికి సచివాలయం లోపలికి వెళ్లే వీలు కల్పించలేదని అన్నారు.వచ్చిన మార్పులకు అనుగుణంగా విద్యవస్థలో చాలా మార్పులు తీసుక రావాలని అన్నారు. గత ప్రభుత్వంలో కౌలు రైతులకు గుర్తింపు లభించలేదని అన్నారు. లోకసభ ఎన్నికల్లో గెలిపించి ప్రభుత్వాన్ని కాపాడవలసిన అవసరం ప్రతి ఒక్కరికి ఉందాలని పిలుపునిచ్చారు. 30 వేల పాఠశాలలో 6000 పాఠశాలలు గత ప్రభుత్వంలో మూసివేసారని అన్నారు. రాష్ట్రంలో వ్యవసాయ రంగం చాలా వెనుకబడిందన్నారు ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం పారిశ్రామిక రంగాన్ని అనేక రంగాలకు విస్తరింప చేయాలని అన్నారు. బయ్యారంలో ఉక్కు పరిశ్రమ ఏర్పాటు చేస్తే 50,000 మందికి ఉద్యోగాలు లభిస్తాయని అన్నారు. అనంతరం ఇఫ్లూ ప్రొఫెసర్ కే రాజారాం మాట్లాడుతూ గత ప్రభుత్వం ఆర్థిక విధ్వంసం చేసినందుకే ఇప్పుడు తెలంగాణ పునర్నిర్మాణం చేసుకోవాల్సిన అవసరం ఏర్పడిందని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో కంపెనీలకు భూములు ఇస్తున్న వారి పిల్లలకు ఉద్యోగాలు కల్పించడం లేదని అన్నారు. రేవంత్ ప్రభుత్వం విద్యా వ్యవస్థను బలోపేతం చేయాలన్నారు. సిరిసిల్ల,సిద్దిపేట, గజ్వేల్ లో జరిగిన అభివృద్ధి వరంగల్ లో ఎందుకు జరగలేదని విమర్శించారు. మొదట టీఎస్పీఎస్సీ లో ఉద్యోగాలు భర్తీ చేయాలని అన్నారు. టాంక్ బండ్ మీద గద్దర్ ,కొండ లక్ష్మణ్ బాపూజీ విగ్రహాలను ఏర్పాటు చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో పాస్ జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ నల్లాని జర్నలిజం ఫ్యాకల్టీ కంజర్ల నరసింహ రాములు,శ్రీకాంత్ యాదవ్, డాక్టర్ సుధాకర్, వెంకటేశ్వర్లు,పద్మ,మోటే చిరంజీవి,ఈర్ల సురేందర్,డాక్టర్ జీ శంకర్ తదితరులు పాల్గొన్నారు

# పెండింగ్ మెస్‌చార్జీలు, స్కాలర్‌షిప్స్, ఫీజు రీయింబర్స్‌మెంట్స్ ఇవ్వాలి

- నేడు జిల్లా కలెక్టరేట్ల ఎదుట ఎస్ఎఫ్ఐ ధర్నాలు

**హైదరాబాద్, జనవరి 28 (జనంసాక్షి) :** పెండింగ్ మెస్‌చార్జీలు, స్కాలర్‌షిప్స్, ఫీజు రీయింబర్స్‌మెంట్స్ ఇవ్వాలనే డిమాండ్‌తో ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కమిటీ నేడు జిల్లా కలెక్టరేట్ల ఎదుట ధర్నాకు పిలుపునిచ్చింది. ఎస్ఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు ఆర్ఎల్ మూర్తి, టి.నాగరాజు ఈ సందర్భంగా మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో గత సంవత్సరం కాలంగా వసతి గృహాలు, గురుకులాలు, కెజిబివిలు ,ఆశ్రమ పాఠశాలు సంబంధించిన మెస్ బిల్లులు సమారు 6,300 కోట్లు పెండింగులో ఉన్నాయని తెలిపారు. గత ప్రభుత్వం పెంచిన మెస్ ఛార్జీలు కూడా క్షేత్ర స్థాయిలో అమలు కావడం లేదని, వార్డెన్లు అప్పులు తీసుకుని వచ్చి హస్టల్స్ నడుపుతున్నారని తెలిపారు. గత ఆరు సంవత్సరాల నుండి రాష్ట్రంలో 7200కోట్ల స్కాలర్ షిప్స్ మరియు ఫీజు రీయంబర్స్ మెంట్స్ విడుదల కాలేదని, అనేక సార్లు ఉద్యమాలు చేసిన గత ప్రభుత్వం నిర్లక్ష్యం చేసిందని తెలిపారు. 14 లక్షల మంది విద్యార్థులు తమ ఫీజులు రాక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, తక్షణమే ఈ ప్రభుత్వం ఈ బకాయిలు విడుదల చేయాలని డిమాండ్ డిమాండ్ చేస్తూ నేడు ధర్నా చేస్తున్నట్టు తెలిపారు.

**బాసర, ఉమెన్ యూనివర్శిటీ, వ్యవసాయ యూనివర్శిటీలకు వి.సి.లను నియమించాలి**

ప్రభుత్వం రాష్ట్ర యూనివర్శిటీలకు నూతన వైస్ - ఛాన్సలర్స్ నియమించేందుకు నోటిఫికేషన్ ఇచ్చిందని, బాసర ఐఐఐటి ,ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేసిన మహిళా యూనివర్శిటీ, వ్యవసాయ విశ్వవిద్యాలయంనకు నోటిఫికేషన్లో నియమకాలపై స్పష్టత లేదని ఎస్ఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు ఆర్ఎల్ మూర్తి, టి.నాగరాజు తెలిపారు. బాసర విద్యార్థులు తమ విశ్వవిద్యాలయం అభివృద్ధి కోసం రెగ్యూలర్ వి.సి. కావాలని ఆందోళనలు చేశారని, ఉమెన్ యూనివర్శిటీ బోర్డు తప్ప అతీగతి లేదని, వ్యవసాయ యూనివర్శిటీకి ఐఎఎస్ ఆఫీసర్ ఇంచార్జ్ వి.సలహాగా ఉన్నారని, ఈ యూనివర్శిటీల అభివృద్ధికి ప్రభుత్వం తగ్గు చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ యూనివర్శిటీలకు వీసీల నియమానికి నోటిఫికేషన్ ఇవ్వాలని డిమాండ్ చేశారు.

# గ్రామ పంచాయతీల ఎన్నికలను నిర్వహించాలి

**హైదరాబాద్, జనవరి 28 (జనంసాక్షి) :** రాష్ట్రంలోని గ్రామపంచాయతీలు కాలపరిమితి 2024 జనవరి 31తో పూర్తవుతుందున తక్షణమే ఎన్నికలను నిర్వహించాలని సీపీఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం పాలక వర్గాలను రద్దు చేసి స్పెషల్ ఆఫీసర్లను నియమించాలని నిర్ణయించి, కలెక్టర్లకు ఆదేశాలిచ్చినట్లు తెలుస్తోంది. ప్రజలెన్నుకున్న పాలకవర్గాల స్థానంలో ప్రత్యేక అధికారుల పాలనను వ్యతిరేకిస్తున్నామని, 73వ రాజ్యాంగ సవరణ ప్రకారం గ్రామ పంచాయతీలకు విధిగా ప్రతి 5 సంవత్సరాలకు ఒకసారి ఎన్నికలు జరిపి, ప్రజల చేత ఎన్నుకోబడిన పాలకవర్గాలను కొనసాగించి, గ్రామస్వరాజ్యాలుగా తయారు చేయాలని, రాష్ట్రంలో ఏ రాజకీయ పార్టీ అధికారంలోకి వచ్చినా గ్రామ పంచాయతీలను జేబుసంస్థలుగా వాడుకుంటున్నదని తెలిపారు. బిఆర్ఎస్ ప్రభుత్వం రెండు సార్లు పంచాయితీ ఎన్నికలు జరిపినప్పటికీ, ప్రజాతంత్రయుతంగా నడపడంలో విఫలమైందని, పంచాయితీల సంఖ్యను 12,741కు పెంచినప్పటికీ బడ్జెట్ మాత్రం 2023-24 ఆర్థిక సంవత్సరానికి రు.14,369 కోట్లు మాత్రమే కేటాయించిందని తెలిపారు. ప్రభుత్వ ఆదేశాల ప్రకారం ప్రభుత్వం నిధులు కేటాయిస్తుందన్న నమ్మకంతో సర్పంచ్‌లు సొంత డబ్బుతో గ్రామ పంచాయితీల్లో రహదారులు, స్మశానవాటికలు, పల్లెవనాలు, గ్రామ పంచాయతీ భవన నిర్మాణాలు, పారిశుధ్య నిర్వహణకు ట్రాక్టర్ల కొనుగోలు, దాంతో పాటు కనీసం 5-8 మంది సిబ్బందిని నియమించి ఆ వ్యయం అంతా భరించారని, తెచ్చిన అప్పులకు వడ్డీలు, అసలు చెల్లించలేక 28 మంది సర్పంచ్‌లు ఆత్మహత్యలకు పాల్పడ్డారని గుర్తు చేశారు. 14, 15 ఫైనాన్స్ కమిషన్‌లు ఇచ్చిన నిధులు కూడా గ్రామ పంచాయితీలకు పంపిణీ చేయలేదు. ఆ నిధులను కూడా వక్రమార్గం పట్టించారు. ప్రజలచేత ఎన్నుకోబడ్డ పాలకవర్గాలను కొనసాగించాల్సిన ఆవశ్యకత రీత్యా వెంటనే ఎన్నికలు నిర్వహించాలి. బాకీలను విడుదల చేయాలి. ప్రభుత్వ ఆధీనంలో వున్న గ్రామాభివృద్ధి అంశాలను పంచాయితీలకు బదిలీ చేయాలి. కేంద్ర ప్రభుత్వ నిధులతో పాటు, రాష్ట్ర ప్రభుత్వ నిధులను కూడా నేరుగా పంచాయితీలకు విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

# అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉంది

- ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి



**ఇబ్రహీంపట్నం ,జనవరి 28 (జనం సాక్షి) :** యాచారం మండలంలోని గడ్డమల్లయ్యగూడ,మల్కిజ్ గూడ,తమ్మలోనిగూడ,మాల్ గ్రామాల్లో సిసి రోడ్లు, అండర్ డ్రైనేజీ, భవనాలను రూ. 1కోటి 69 లక్షలతో వివిధ అభివృద్ధి పనులను ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి ,ఎంపీపీ కొప్పు సుకన్య, జెడ్పిటిసి చిన్నోళ్ల జంగమ్మ ,సర్పంచులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ..ప్రజా పాలనలో అన్ని వర్గాల ప్రజలు ఆనందంగా ఉండాలనేదే కాంగ్రెస్ ప్రభుత్వం, సీఎం రేవంత్ రెడ్డి ఆలోచన అని ఎమ్మెల్యే రంగారెడ్డి అన్నారు. సోనియా గాంధీ ప్రకటించిన ఆరు గ్యారంటీ ల ద్వారా పేదలకు ఎంతో మేలు జరుగుతుందని ఇప్పటికే రెండు గ్యారంటీలను అమలు చేస్తున్నట్లు వచ్చే నెలలో మరో రెండు అమలు కాబోతున్నట్లు వివరించారు.ఇది దొరల పాలన కాదు ప్రజల పాలనలో ప్రతి ఒక్క అధికారులు సమన్యాయం తో సమిష్టిగా పనిచేయాలని పిలుపునిచ్చారు. ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన అన్ని హామీలను నెరవేర్చేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం సిద్ధంగా ఉందని అన్నారు. గ్రామాల్లో అధికారులు ప్రజాప్రతినిధులను సమన్వయం చేసుకొని ప్రజలకు అన్ని రంగాల్లో ఈ సమస్యలు తలెత్తకుండా క్షేత్రస్థాయిలో ప్రజలకు అందుబాటులో ఉండాలని ఆదేశించారు. వచ్చేది ఎండాకాలం కాబట్టి గ్రామాల్లో నీటి సమస్య ఎక్కడ రాకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. ఒక ప్రణాళిక ఏర్పాటు చేసుకోవాలని సూచించారు.కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు మౌలిక వసతులు కల్పించడంతో పాటు సంక్షేమ ఫలాలు అందించేందుకు చర్యలు తీసుకుంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు అచ్చన జంగయ్య, చీర యాదమ్మ,కాలే సంతోష, పదమకంటికవిత శేకర్ గౌడ్, వైస్ ఎంపీపీ శ్రీనివాస్ రెడ్డి, ఎమ్మార్వో శ్రీకాంత్ రెడ్డి ,ఎంపీడీవో విజయలక్ష్మి, ఇతర అధికారులు, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు వరికుప్పల సుధాకర్ యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు గౌరారం వెంకటరెడ్డి కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



# ప్రతి నిరుపేదకు కాంగ్రెస్ ప్రభుత్వ ఫలాలు అందాలి

- శేరిలింగంపల్లి కాంగ్రెస్ ఇంచార్జ్ వాలిదాసు జగదీశ్వర్ గౌడ్

**శేరిలింగంపల్లి, జనవరి 28 (జనం సాక్షి) :** తెలంగాణ రాష్ట్రంలో ప్రతి నిరుపేద బడుగు బలహీన వర్గాలకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వ ఫలాలు అందాలని... వారి అభ్యున్నతికి కృషి చేసేది కాంగ్రెస్ పార్టీ మాత్రమేనని శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వాలిదాసు జగదీశ్వర్ గౌడ్ స్పష్టం చేశారు. ఈ మేరకు శేరి నల్లగండ్లలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆదివారం ఏర్పాటు చేసిన ప్రత్యేక సమావేశంలో జగదీశ్వర్ గౌడ్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా శేరిలింగంపల్లి డివిజన్ ప్రాంతానికి చెందిన శ్రవణ్ చారి కుటుంబ సభ్యులకు 1.50 లక్షల రూపాయల ముఖ్యమంత్రి సహాయనిధి మంజూరు పత్రాలను ఆయన చేతుల మీదుగా అందజేశారు. ఇందులో భాగంగా ఆయన మాట్లాడుతూ శేరిలింగంపల్లి నియోజకవర్గ ప్రజల సంక్షేమం, అభ్యున్నతే ప్రధాన లక్ష్యంగా ముందుకు సాగుతానని ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటానని, నియోజకవర్గంలో పరిధి ప్రతి నిరుపేదకు అన్ని రకాలుగా సహకరిస్తూ వారి అభ్యున్నతికి పాటుపడతానని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వం లోని కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరమ్మ రాజ్య స్థాపనే ధ్యేయంగా ముందుకు సాగుతున్నారని... ముఖ్యమంత్రిని స్ఫూర్తిగా తీసుకొని తాను పుట్టిపెరిగిన శేరిలింగంపల్లి నియోజకవర్గ అభివృద్ధికి తన సర్వశక్తులు ఒడ్డి ముందుకు సాగుతానని వాలిదాసు ధీమాను వ్యక్తం చేశారు. ప్రజాపాలనకు నిదర్శనంగా, పేదల సంక్షేమమే ప్రధాన ధ్యేయంగా కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రంలో పరిపాలనను సాగిస్తుందని, శేరిలింగంపల్లి నియోజకవర్గం పరిధిలోని ప్రతి బస్తీలో పర్యటించి సమస్యలు అడిగి తెలుసుకొని వాటి పరిష్కారానికి చిత్తశుద్ధితో కృషి చేస్తానన్నారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు ప్రజలకు అన్ని విధాలుగా అందేలా చూస్తామని తెలిపారు. నియోజకవర్గం పరిధి ప్రతి బస్తీలో స్థానికంగా ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రాధాన్యత క్రమంలో గుర్తించి ఒక్కోటిగా పరిష్కారం చూపే విధంగా ముందుకు సాగుతానని జగదీశ్వర్ గౌడ్ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు, ఆయా డివిజన్ల కాంగ్రెస్ నేతలు, మహిళా నాయకురాళ్లు, కాంగ్రెస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

Printed, Published and Owned by M.M.RAHMAN Printed at M/s. Manair Enterprises, Sy.No. 210, Padmanagar, Chinthakunta, Karimnagar Dist, Telangana - 505462 Published at Janam Sakshi Office, Bawazeer Estate, Beside HUDA High School, Civil Hospital Road, Karimnagar - 505001, Telangana. Editor : M.M.RAHMAN RNINo. APTEL/2002/12105